ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

శనివారం 11 జులై 2026 | సంపుటి: 1 సంచిక: 24 పేజీలు 12 వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar Adilabad

న్యూజిలాండ్ పర్యటనలో ప్రధాని మోదీ..

వాణిజ్య, రక్షణ ఒప్పందాలు, ఎన్నారైలతో మాటామంతీ!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలో భాగంగా జులై 10న ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ నుంచి న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ నగరానికి చేరుకున్నారు.

- న్యూఢిల్లీ, జులై 10 (సింగిడి)



2



ఇరాన్ ఆటలు సాగవు..

హర్మూజ్ మా నియంత్రణలోనే: అమెరికా

2

రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యం

రాష్ట్రంలో 20 ఎంపీ సీట్లు గెలిపిస్తే ఆయనే ప్రధాని

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ దే గెలుపు...

కల్వకుంట్ల కుటుంబాన్ని రాజకీయంగా అంతం చేస్తాం... కేసీఆర్‌ను ఫామ్‌హౌస్‌కే పరిమితం చేశాం

మధిర రైతు ఆశీర్వాద సభలో సీఎం రేవంత్ రెడ్డి... రైతు భరోసా తుది సభలో సంచలన వ్యాఖ్యలు

ఖమ్మం జిల్లాలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభ రాజకీయ రంగు పులుముకుంది. రైతు భరోసా తుది విడత నిధులను విడుదల చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ లక్ష్యాలను, బీఆర్ఎస్, బీజేపీలపై విమర్శలను ప్రస్తావించారు. దేశంలో రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్న ఆయన, తెలంగాణ నుంచి 20 పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్‌కు గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

- ఖమ్మం, జులై 10 (సింగిడి)



రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 182కు, లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కు పెరిగే అవకాశం ఉందని, ఆ తర్వాతే శాసనసభ ఎన్నికలు జరిగే అవకాశ ముందని అన్నారు. 182 స్థానాల్లో 117కుపైగా గెలుస్తామని భద్రాచల రాముడిపై ఆనగా చెప్పారు. రెండున్నరేళ్లలో రైతుల కోసం రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని, వరి కొనుగోలుతో పాటు బోనస్ కూడా ఇస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదన్న బీఆర్ఎస్ ప్రచారం పూర్తిగా అబద్ధమని, "ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటెంట్ రైట్" అని వ్యాఖ్యానించారు. మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు చేసిన రేవంత్‌రెడ్డి, కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ రాజకీయాల నుంచి పూర్తిగా తప్పించే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించరని అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ 65 సీట్లు గెలుస్తుందని తాను చెప్పానని, చివరకు 64 సీట్లు వచ్చాయని, అనంతరం ఉప ఎన్నికల్లో మరో రెండు స్థానాలు గెలిచామని గుర్తు చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సున్నా సీట్లు వస్తాయని చెప్పినట్లే ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. కేసీఆర్‌ను ఫామ్‌హౌస్‌కే పరిమితం చేశామని, ఇక తెలంగాణలో కౌరవ వంశానికి చోటు ఉండదని వ్యాఖ్యానించారు. మోదీ, అమిత్‌షా ఇతర ప్రాంతీయ పార్టీలను బలహీనపరుస్తూ లోక్‌సభ స్థానాల పెంపు బిల్లును ఆమోదింపజేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రైతు భరోసా నిధులను అన్నదాతల ఖాతాల్లో జమ చేశామని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వం మీద దుష్ప్రచారం చేస్తున్నారని, అధికారం కోల్పోయిన అక్కసుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం కన్నెపల్లి పంపులను ప్రారంభిస్తే ...మిగతా 2లో



ఖమ్మం సభలో... ఖమ్మం స్థానమెంత?

స్థానిక అజెండానా..? జాతీయ రాజకీయాలా..?

రైతు ఆశీర్వాద సభలో జిల్లా అంశాలకు ఎంత ప్రాధాన్యం..?

జాతీయ రాజకీయాలే ప్రధాన అజెండాగా మారాయా..?

ప్రాంతీయ అవసరాలపై స్పష్టత దక్కిందా..?

ప్రజల అంచనాలకు సమాధానమేది..?

ఏ జిల్లాలోనైనా ముఖ్యమంత్రి పర్యటిస్తే... అక్కడి ప్రజలు తమ ప్రాంతానికి సంబంధించిన ప్రకటనలు, పెండింగ్ ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు, కొత్త హామీలపై ఆశలు పెట్టుకుంటారు. అలాంటి అంచనాల మధ్య జరిగిన రైతు ఆశీర్వాద సభ అనంతరం ఖమ్మంలో కూడా ఇదే చర్చ మొదలైంది. వేదికపై జాతీయ రాజకీయాలు, కాంగ్రెస్ భవిష్యత్ వ్యూహాలు, దేశ రాజకీయ పరిణామాలపై విస్తృతంగా ప్రస్తావన వచ్చినప్పటికీ... జిల్లా అవసరాలు, మౌలిక వసతులు, స్థానిక అభివృద్ధి, పెండింగ్ అంశాలపై ఎంత మేర దృష్టి సారించారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

స్పెషల్ కరస్పాండెంట్ - (సింగిడి)

2

భద్రాద్రి రాముడి సాక్షిగా ఇచ్చిన

సంపూర్ణ రుణమాఫీ హామీ ఏమైంది?

హైదరాబాద్: ఖమ్మం జిల్లాలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. మాట తప్పడం, పార్టీలు మారడం రేవంత్‌రెడ్డి సంస్కృతి అని.. తనది కాదని విమర్శించారు. తమ ఇద్దరి రాజకీయ చరిత్రే దీనికి నిదర్శనమన్నారు.

- హైదరాబాద్, జులై 10 (సింగిడి)



2

డ్వాక్రా మహిళలకు బంపర్ ఆఫర్

వడ్డీ లేని రుణాలపై డిప్యూటీ సీఎం భట్టి కీలక ప్రకటన



ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో మె మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి మెగా రైతు మేళాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాగునీరు, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ యాంత్రీకరణ, మార్కెఫెడ్ కార్యకలాపాల బలోపేతానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెంచి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. రైతు భరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9,000 కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.

- ఖమ్మం, జులై 10 (సింగిడి)

2



భారత తొలి హైడ్రోజన్ ట్రైన్‌కు

రైల్వే శాఖ ఆమోదం

74010/74009 రైలు నంబర్లతో ఈ సర్వీసు నడుస్తుందని రైల్వే వర్గాల వెల్లడి

2

హరీశ్ రావు కాంగ్రెస్‌లోకి వస్తానంటే

పీఏసీలో చర్చిస్తాం



తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

పదేళ్లు అధికారంలో ఉన్న హరీశ్ రావు కుంగిపోయే ప్రాజెక్టులు కట్టారన్న మహేశ్ గౌడ్

ఇప్పుడు ప్రభుత్వానికి గడువులు విధించడం హాస్యాస్పదమని వ్యాఖ్య

ఈటల బీఆర్ఎస్ పార్టీకి వత్తాసు పలుకుతున్నట్టుగా ఉందని ఎద్దేవా

2

పుంగనూరులో

ఈవీ క్లస్టర్

ప్రతి 30 కి.మీ.కు ఛార్జింగ్ స్టేషన్: మంత్రి లోకేశ్

ఏపీలో ఆటోమోటివ్, ఈవీ ఎకోసిస్టమ్ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

సియోల్‌లో కొరియా ఆటో పరిశ్రమ ప్రతినిధులతో మంత్రి లోకేశ్ భేటీ



2



చర్లపల్లి జైలు నుంచి

బండి భగీరథ్ విడుదల

కేంద్ర మంత్రి బండి సంజయ్ సహా కుటుంబ సభ్యులు స్వాగతం

సాక్షులు ప్రభావితం చేయొద్దని కోర్టు షరతు

విచారణకు సహకరించాలని ఆదేశం

వైసీపీ నేతల వికృత శైలి

వాళ్ల ట్రాప్‌లో పడొద్దు: కేబినెట్ సమావేశంలో చంద్రబాబు



చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశం

సోషల్ మీడియాలో అభ్యంతరకర వీడియోలు, పోస్టులపై మంత్రుల ఆగ్రహం

కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశం

2

ఒవైసీ కాలేజీ.. యూజ్ టీజే

హైకోర్టుకు ప్రభుత్వం నివేదిక... ఇదేం 'రాజీ'కీయం హైడ్రా!

రెవెన్యూ,ఇరిగేషన్ శాఖ సర్వే రిపోర్టును సమర్పించిన ఏపజీ.

సల్కం చెరువులో ఉందని మ్యాపుల్లో కనవడుతంది కదా?

జమానాల ఉన్న ఎఫ్‌టీఎల్ ఇప్పుడు ఎట్ల తగ్గుతది?

ఈ చెరువు ముచ్చట్లో హైడ్రా ఏం చేసింది? నచ్చినోళ్లని వదిలేస్తరా?

సీఎం కళ్లు కనిపిస్తలేవేమో: టీఆర్ఎస్ చీఫ్ కవిత

2





హైడ్రా ఉన్నదే చెరువులు, కుంటలను కాపాడనీకి.. అవతలోళ్లు ఎంత పెద్దోళ్లు అయినా చెరువులు ఆక్రమిస్తే హైడ్రా ఇడిశిపెట్టది. వాళ్లెనుక ఎవలున్నా వాళ్లు కట్టినయి కూలగొడుతది. బుల్డోజర్ తీసుకపోయి కూలకొట్టనిది హైడ్రాకు నిద్ర పట్టదు. హైదరాబాద్ ల ఒక్క ఆక్రమణ కూడా ఉండకుండా సూత్తం.. అని హైడ్రా చెప్పుకుంది. కట్ చేస్తే చాలా చోట్ల బుల్డోజర్లతో కూల్చివేతలు చేపట్టింది. కొంత మంది రాజకీయ నాయకుల ఇండ్లను, కంపౌండ్ గోడలను, ఫామ్ హౌజులు హైడ్రా బుల్డోజర్ల కింద నలిగాయి. కొంత వ్యతిరేఖత వచ్చినా.. హైడ్రా ఏదో బాగు చేస్తుందని కొంత మంది హైడ్రాను సపోర్ట్ చేశారు. ఇదే సమయంలో చాలా మంది హైడ్రాకు సల్కం చెరువును ఆనుకుని ఉన్న ఫాతిమా ఒవైసీ విద్యాసంస్థల గురించి విన్నవించారు. పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో కూడా ఈ భవనం గురించి చర్చ నడిచింది. దీన్ని హైడ్రా కూలగొడుతుందా అని అంతా చర్చించుకున్నారు. అప్పట్లో హైడ్రా బాస్ రంగనాథ్ ఒవైసీ అయినా ఎవరు అయినా చెరువును ఆక్రమిస్తే వదిలేది లేదని, అందులో చదువుతున్న విద్యార్థుల విద్యా సంవత్సరం పాడు కాకూడనే ఉద్దేశంతో ఇప్పుడు దాని మీద చర్యలు తీసుకోవట్లేదన్నారు. ఇక ఇప్పుడు ఆ ఫాతిమా ఒవైసీ కాలేజీ ఎఫ్‌టీఎల్ పరిధిలోనే లేదని హైడ్రా చెబుతోంది.

- హైదరాబాద్ బ్యూరో - (సింగిడి)



ఒకే వ్యక్తికి 2 చోట్ల ఓట్లు ఉంటే

ఏడాది జైలు శిక్ష

'సర్' పాడిగింపు మా పరిధిలో లేదు : సీఈవో సుదర్శన్ రెడ్డి

ఓటరు జాబితా ప్రక్షాళనలో భాగంగా ఎస్ఐఆర్

జూన్ 25 నుంచి జులై 24 వరకు ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ

2



కరూర్ బాధిత కుటుంబాలకు

ఉద్యోగాలు..

పత్రాలు ఇచ్చిన విజయ్

2

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

Singidi శనివారం 11 జులై 2026

ఖమ్మం సభలో... ఖమ్మం స్థానమెంత?

జిల్లా అవసరాలకు ప్రాధాన్యం దక్కిందా..?

సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయ రంగం, ఉపాధి అవకాశాలు, పారిశ్రామిక విస్తరణ, రహదారులు, పట్టణ మౌలిక వసతులపై స్పష్టమైన ప్రకటనలు వస్తాయని ప్రజలు ఎదురుచూశారు. అయితే ఆ దిశగా ఆశించిన స్థాయిలో వివరాలు వచ్చాయా లేదా అన్నదానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

జాతీయ రాజకీయాలే కేంద్రబిందువయ్యాయా..?

కాంగ్రెస్ జాతీయ లక్ష్యాలు, కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు, భవిష్యత్ రాజకీయ సమీకరణలు, రాహుల్ గాంధీ నాయకత్వం వంటి అంశాలకే ప్రసంగంలో ఎక్కువ సమయం కేటాయించారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. దీంతో సభ ఫోకస్ ప్రాంతీయ అంశాల కంటే జాతీయ దిశగా మళ్లిందా అనే చర్చ కొనసాగుతోంది.

రైతుల అంచనాలు... అభివృద్ధిపై ఎదురుచూపులు..!

రైతు ఆశీర్వాద సభ పేరుతో నిర్వహించిన కార్యక్రమం కావడంతో వ్యవసాయానికి సంబంధించిన కొత్త నిర్ణయాలు, ఖమ్మానికి ప్రత్యేక కేటాయింపులు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై స్పష్టత వస్తుందని పలువురు భావించారు. అయితే స్థానిక అవసరాలకు ఎంత ప్రాధాన్యం లభించిందన్న అంశంపై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి.

ప్రజల దృష్టి ఇప్పుడు దేనిపై..?

జాతీయ రాజకీయాలు ఏ సభలోనైనా ప్రస్తావనకు రావడం సహజమే. అయితే ఆతిథ్యం ఇస్తున్న ప్రాంతానికి సంబంధించిన సమస్యలు, అభివృద్ధి లక్ష్యాలు, ప్రజల ఆకాంక్షలకు ఎంత ప్రాధాన్యం లభించిందనే అంశమే ఇప్పుడు చర్చకు కేంద్రంగా మారింది. భవిష్యత్తులో ఖమ్మం జిల్లాకు సంబంధించిన ప్రత్యేక కార్యాచరణ, కొత్త ప్రకటనలు వెలువడతాయా లేదా అన్నదానిపై స్థానికంగా ఆసక్తి నెలకొంది.

రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

భద్రాచలం ఆలయంతో పాటు 44 గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని చెప్పారు.హరీశ్‌రావు బీజేపీ నేతలతో చర్చలు జరుపుతున్నారా లేదా అనే విషయాన్ని భద్రాచల రాముడిపై ఒట్టు వేసి చెప్పాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ భవిష్యత్తుపై కూడా అనుమానాలు వ్యక్తం చేస్తూ, ఆ పార్టీ బీజేపీలో విలీనం అవుతుందని కేటీఆర్ సోదరి కూడా చెబుతున్నారని వ్యాఖ్యానించారు.

చర్లపల్లి జైలు నుంచి బండి భగీరథ్ విడుదల

హైదరాబాద్, జులై 10 (సింగిడి)

పోక్సో కేసులో తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో బండి భగీరథ్ చర్లపల్లి కేంద్ర కారాగారం నుంచి శుక్రవారం మధ్యాహ్నం విడుదలయ్యారు. హైకోర్టు ఉత్తర్వుల కాపీలు జైలు అధికారులకు అందిన అనంతరం అన్ని న్యాయపరమైన ప్రక్రియలను పూర్తి చేసి ఆయన్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జైలు వద్దకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌తో పాటు కుటుంబ సభ్యులు, సన్నిహితులు చేరుకుని భగీరథ్‌కు స్వాగతం పలికారు. బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా తెలంగాణ హైకోర్టు పలు కీలక షరతులు విధించింది. దర్యాప్తు అధికారులకు పూర్తిగా సహకరించాలని, సాక్షులను లేదా ఫిర్యాదుదారులను ఎలాంటి ప్రభావానికి గురిచేయరాదని స్పష్టం చేసింది. అలాగే విచారణకు అవసరమైనప్పుడు దర్యాప్తు అధికారుల ఎదుట హాజరుకావాలని ఆదేశించింది.

హరీశ్ రావు కాంగ్రెస్‌లోకి వస్తానంటే పీఏసీలో చర్చిస్తాం

హైదరాబాద్ గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రతిపక్షాలపై విమర్శల జడివాన కురిపించారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావును లక్ష్యంగా చేసుకుని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పదేళ్ల అధికారంలో ఉండి కుంగిపోయే ప్రాజెక్టులు కట్టిన మీరు... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి గదువులు విధించడం హాస్యాస్పదమని మహేశ్ గౌడ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మార్క్ అభివృద్ధి చూసి ఆయనకు మిట్టమధ్యాహ్నమే చుక్కలు కనిపిస్తున్నాయన్నారు. హరీశ్ రావు ఒకవేళ కాంగ్రెస్‌లోకి వస్తానంటే... తమ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో (పీఏసీ) చర్చించి నిర్ణయం తీసుకుంటామని వ్యాఖ్యానించారు. ఒక ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్ఎస్ ఖాతాలో రూ.1,400 కోట్లు ఎలా జమ అయ్యాయో చెప్పాలని నిలదీశారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఉండి నీళ్ల దోపిడీని ప్రశ్నించని ప్రస్తుత బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్... ఇప్పుడు అదే బీఆర్ఎస్ పార్టీకి వత్తాసు పలుకుతున్నట్టుగా కనిపిస్తోందని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ హామీ ఏమైందని ప్రశ్నించారు. గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు కల్పించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌లో క్రమశిక్షణ అందరికీ ఒకటేనని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. కడియం శ్రీహరి, కొండా సురేఖ వివాదాలపై సచిన్ సావంత్, జగ్గారెడ్డిలతో కూడిన కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ప్రతినిధులతో చర్చించి ఈ నెల 15న కొలిక్కి తెస్తామని కీలక అప్‌డేట్ ఇచ్చారు.

డ్వాక్రా మహిళలకు బంపర్ ఆఫర్..

ధాన్యం, మొక్కజొన్న, జొన్నల కొనుగోలు ద్వారా రైతులను అన్ని విధాలా ఆదుకున్నామని తెలిపారు. మాటలతో కాదు.. చేతలతో రైతు సంక్షేమాన్ని నిరూపిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులు నేటికీ రైతులకు నీరందిస్తున్నాయని, రైతుల సంక్షేమానికి శాశ్వత పరిష్కారాలే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతే దేశానికి వెన్నెముక అని, ఆ వెన్నెముకను మరింత బలోపేతం చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు.

సుప్రీంకోర్టులో అనూహ్య ఘటన!

పేపర్లు గాల్లోకి విసిరిన పిటిషనర్..

న్యూఢిల్లీ, జులై 10 (సింగిడి)

సుప్రీం కోర్టులో శుక్రవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఓ కేసు విచారణ జరుగుతుండగా.. పిటిషనర్ ఆగ్రహంతో తన కేసుకు సంబంధించిన పేపర్లు గాల్లోకి విసిరి దురుసుగా ప్రవర్తించడంతో అంతా షాక్‌కు గురయ్యారు. ఈ క్రమంలో కోర్టులో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ కె.వి.విశ్వనాథన్, జస్టిస్ ఆలోక్ అరాధేలతో కూడిన ధర్మాసనం విచారణ చేపడుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. విచారణ సమయంలో తన కేసును స్వయంగా వాదించుకున్న పిటిషనర్ 'లఖ్‌నవూ ఏసీపీపై ఎఫ్ఐఆర్ నమోదుకు చర్యలు తీసుకోవాల్సిందిగా మిమ్మల్ని ఆదేశిస్తున్నాను' అని తొలుత వాదనలు ప్రారంభించాడు. దీంతో మీరు మాకు ఆదేశాలు ఇస్తున్నారా? అని న్యాయమూర్తి జస్టిస్ విశ్వనాథన్ ఆయన్ను ప్రశ్నించారు. అందుకు పిటిషనర్ బదులిస్తూ.. 'నావైపు నుంచి చెప్పాల్సింది ఇంతే. అన్నీ రికార్డులో ఉన్నాయి' అని అన్నాడు. అనంతరం అతడు ఆగ్రహంతో తన కేసు పత్రాలను గాల్లోకి విసిరేయడంతో న్యాయమూర్తులు సహా కోర్టు రూమ్‌లో ఉన్నవారంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. భద్రతా సిబ్బంది వెంటనే ఆ పిటిషనర్‌ను బయటకు పంపేశారు. ఈ ఘటనపై న్యాయస్థానం ఎటువంటి ప్రకటన చేయలేదు.

ఒకే వ్యక్తికి 2 చోట్ల ఓట్లు ఉంటే ఏడాది జైలు శిక్ష

'సర్' పాడిగింపు మా పరిధిలో లేదు: సీఈవో సుదర్శన్ రెడ్డి

ఓటరు జాబితా ప్రక్షాళనలో భాగంగా ఎస్ఐఆర్

జూన్ 25 నుంచి జులై 24 వరకు ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ

ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ పత్రాల అందజేత



హైదరాబాద్, జులై 10 (సింగిడి)

ఓటరు జాబితా ప్రక్షాళనలో భాగంగా ఎస్ఐఆర్ చేపడుతున్నామని సీఈవో సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ పత్రాలు అందిస్తున్నామని వెల్లడించారు. ఈసీ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లోనూ సేవలు : ప్రతి వ్యక్తికి రెండు ఎన్యూమరేషన్ పత్రాలు ఇస్తామని సీఈవో సుదర్శన్‌రెడ్డి తెలిపారు. రెండు ఎన్యూమరేషన్ పత్రాలు నింపి, ఒకటి బీఎల్‌వోకు ఇవ్వాలన్నారు. రెండో ఎన్యూమరేషన్ పత్రాన్ని ప్రజల దగ్గరే ఉంచుకోవాలని చెప్పారు. ఎన్యూమరేషన్ పత్రాన్ని నింపి ఇస్తేనే డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఉంటుందని వెల్లడించారు. ఒకవేళ ఎన్యూమరేషన్ పత్రం ఇవ్వలేకపోతే ఫామ్-6 ఇవ్వాలని సూచించారు. డ్రాఫ్ట్ జాబితాలో పేరు లేకపోతే ఫామ్-6 ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈసీ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లోనూ ఎన్యూమరేషన్ పత్రాలు నింపవచ్చని చెప్పుకొచ్చారు.

"ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసమే కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం చేపట్టింది. రాష్ట్రంలో జూన్ 10వ తేదీ నాటికి 3 కోట్ల 38లక్షలకు పైగా ఓటర్లున్నారు. అందులో మృతి చెందిన, వలస వెళ్లిన వాళ్ల ఓట్లను తొలగించడానికే పూర్తి వివరాలు సేకరిస్తున్నాం. ఒక ఓటరుకు ఒకే ఓటు ఉండాలి. రెండుచోట్ల ఉంటే చట్టప్రకారం శిక్షార్హులవుతారు. ఈ నేరానికి ఏడాది జైలు శిక్ష ఉంటుంది. హైదరాబాద్, మేడ్చల్‌లో ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ కాస్త ఆలస్యమవుతోంది" - సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి

ఓటరుకు సమాచారం ఇచ్చిన తర్వాతే ఓటు తీసెయ్యాలి : ఓటును కావాలనే తొలగించరని, అలా తొలగించాలంటే ఆషామాషీ విషయం కాదని సీఈవో వెల్లడించారు. ఓటు తొలగించే ముందు సంబంధిత ఓటరుకు సమాచారం ఇచ్చే తీసెయ్యాలని స్పష్టం చేశారు.

"ఓటర్ల జాబితా, పోలింగ్ బూత్‌ల ప్రకారం పంపిణీ చేయడంలో కొన్ని ఇబ్బందుల్ల వల్ల పత్రాల పంపిణీలో ఆలస్యం అవుతోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం ముగిసింది. ప్రస్తుతం తెలంగాణతో కలిపి 17 రాష్ట్రాల్లో కొనసాగుతోంది. రోహింగ్యాలకు ఓటు హక్కు ఉన్నట్లు తేలితే ఈఆర్ఓలు క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం ఓట్లను తొలగిస్తారు. 'సర్' గడువు పొడిగింపు మా పరిధిలో లేని అంశం." - సుదర్శన్ రెడ్డి, ముఖ్య ఎన్నికల అధికారి

ఒవైసీ కాలేజీ.. యాజ్ టీజే

నగరంలోని సల్కం చెరువు ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్) పరిధిలోనే ఫాతిమా ఒవైసీ విద్యాసంస్థ భవనం ఉందని చాలా మంది ఆరోపిస్తూ వచ్చారు. కానీ అలాంటిదేం లేదని హైకోర్టుకు ప్రభుత్వం తెలియజేసింది. రెవెన్యూ, నీటిపారుదల శాఖ సంయుక్తంగా నిర్వహించిన సర్వే నివేదికను అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ తాజాగా హైకోర్టుకు సమర్పించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ కింద సల్కం చెరువు కట్టను అభివృద్ధి చేశారని.. అయితే ఎఫ్‌టీఎల్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు లేవని ఆయన కోర్టుకు చెప్పారు. ఒవైసీ విద్యాసంస్థను సల్కం చెరువు ఎఫ్‌టీఎల్ ఆక్రమించి కట్టారని పేర్కొంటూ విజయ్‌గోపాల్ అనే న్యాయవాది హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం గురువారం విచారణ చేశారు. విచారణ సందర్భంగా రెవెన్యూ, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా రూపొందించిన నివేదికను అదనపు అడ్వకేట్ జనరల్ ఖాన్ హైకోర్టుకు సమర్పించారు.

ప్రశ్నల వర్షం..

ఈ రిపోర్టును, సంబంధించిన మ్యాపులను పరిశీలించిన ధర్మాసనం ఖాన్‌కు పలు ప్రశ్నలు సంధించింది. 'చెరువులోకి అక్రమ నిర్మాణాలు చొచ్చుకొని వచ్చినట్లు మ్యాపుల్లో స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ ఎఫ్‌టీఎల్ ఆక్రమణకు గురి కాలేదని మీరెలా చెబుతున్నారు? గత కాప్ర పహాణీల్లో చెరువు విస్తీర్ణం 39 ఎకరాలుగా రికార్డయి ఉందని 2016లో సల్కం చెరువు ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేశారు. అప్పుడు ఉన్న ఎఫ్‌టీఎల్ ఇప్పుడు తగ్గుతుందా? పదేళ్లుగా ఈ చెరువు ఎఫ్‌టీఎల్‌పై తుది నోటిఫికేషన్ ఎందుకు ఇవ్వలేదు?' అంటూ నిలదీసింది. ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలు నచ్చిన వారి పట్ల ఒక విధంగా, ఇతరుల పట్ల మరో విధంగా వ్యవహరిస్తున్నట్లుగా కనిపిస్తోందని ఆక్షేపించింది. చెరువుల ఆక్రమణలు తొలగిస్తున్నామని చెబుతున్న హైడ్రా.. ఈ చెరువు విషయంలో ఏం చేసిందని ప్రశ్నించింది.

సీఎంకు కవిత సూటి ప్రశ్నలు....

ఈ వ్యవహారంపై టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత స్పందించారు. ఆమె మాట్లాడుతూ... 'ఒవైసీ విద్యాసంస్థలను కాపాడేందుకు సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టులను కూడా తప్పుదోవ పట్టిస్తోంది. రేవంత్ సర్కార్ హైడ్రాను ఉపయోగించుకుని నగరంలోని పేదలను బుల్డోజర్ల కింద నలిపేస్తోంది. ఒవైసీ కాలేజీ చెరువును కబ్జా చేసి కట్టారని విశ్వమంతా కనిపిస్తున్నా సీఎంకు మాత్రమే కనిపిస్తలేదేమో. సీఎం వెంటనే కంటి పరీక్ష చేయించుకోవాలి' అని ట్వీట్ చేశారు.

పుంగనూరులో ఈవీ క్లస్టర్

సియోల్, జులై 10 (సింగిడి)

ఆంధ్రప్రదేశ్‌ను ఆటోమోటివ్, ఎలక్ట్రిక్ వాహన (ఈవీ) రంగంలో దేశానికే హబ్‌గా మార్చేందుకు పటిష్టమైన ప్రణాళికలతో ముందుకెళుతున్నామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన "సుస్థిర ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ 4.0" కింద రాష్ట్రంలో విస్తృతమైన ఈవీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నామని, ఈ ప్రయాణంలో భాగస్వాములు కావాలని కొరియన్ సంస్థలను ఆయన ఆహ్వానించారు. దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న మంత్రి లోకేశ్, సియోల్‌లో కొరియా ఆటో ఇండస్ట్రీస్ కోఆపరేషన్ ఏజెన్సీ (కేఏఐసీఏ) ఛైర్మన్ టేక్-సుంగ్ లీ నేతృత్వంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఈవీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈవీ ఎకోసిస్టమ్‌లో భాగంగా పూర్తిస్థాయిలో ఏపీఎస్ఆర్టీసీ బస్సులను విద్యుదీకరించడం, గ్రీన్ కారిడార్లలో ప్రతి 30 కిలోమీటర్లకు ఒక ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం, పుంగనూరులో ప్రత్యేక ఈవీ క్లస్టర్‌ను నెలకొల్పడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ-మొబిలిటీ నగరాల అభివృద్ధికి, ఈవీ పరిశోధనలకు ప్రత్యేక గ్రాంట్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా, ఈవీ బ్యాటరీలు, మాగ్నెట్‌ల తయారీకి అవసరమైన ముడిసరుకుల కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏపీలో ఒక 'రేర్ ఎర్త్ కారిడార్' ఏర్పాటు చేయబోతున్నట్లు కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే బలమైన ఆటోమోటివ్ పరిశ్రమ ఉందని, చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలో సుమారు 100 కిలోమీటర్ల మేర ఆటోమోటివ్ విడిభాగాల ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నామని లోకేశ్ పేర్కొన్నారు. కియా మోటార్స్‌తో పాటు అశోక్ లేలాండ్, ఇసుజు, హీరో మోటోకార్ప్, అమర్ రాజా, అపోలో టైర్స్, భారత్ ఫోర్జ్ వంటి దిగ్గజ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు సాగిస్తున్నాయని గుర్తుచేశారు. అశోక్ లేలాండ్ సంస్థ సుమారు రూ. 2,500 కోట్ల పెట్టుబడితో లిథియం అయాన్ ఈ-బస్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. "అనంతపురంలో కియా మోటార్స్ సాధించిన అద్భుత విజయమే మా ప్రభుత్వ నిబద్ధతకు, సామర్థ్యానికి నిదర్శనం" అని లోకేశ్ అన్నారు. కొరియా కంపెనీల కోసం ప్రత్యేకంగా రెండు ఆటో కాంపోనెంట్స్ పార్కులను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. కియా క్లస్టర్ సమీపంలో ఒకటి, శ్రీసిటీ-చిత్తూరు-తిరుపతి కారిడార్‌లో మరొకటి ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పార్కులలో ప్లగ్-అండ్-ప్లే షెడ్లు, ఉమ్మడి టెస్టింగ్ సౌకర్యాలు, పూర్తిస్థాయి సపోర్ట్ కోసం ఒక 'కొరియా డెస్క్' కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించేందుకు ఏపీఎస్ఎస్‌డీసీ, కౌశలం ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈవీ పవర్‌ట్రెయిన్‌ల తయారీలో శిక్షణ ఇచ్చేందుకు ఒక అకాడమీని ఏర్పాటు చేయాలని, ఇందుకు రాష్ట్రంలోని 250కి పైగా ఇంజనీరింగ్ కళాశాలల సహకారం తీసుకోవాలని కొరియన్ సంస్థలను కోరారు. ఇరు ప్రాంతాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఏపీఈడీబీ)లో ప్రత్యేక కొరియా డెస్క్, ఒక ఉమ్మడి వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు లోకేశ్ ప్రకటించారు.

న్యూజిలాండ్ పర్యటనలో ప్రధాని మోదీ..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలో భాగంగా ఈరోజు జులై 10న ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ నుంచి న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ నగరానికి చేరుకున్నారు. గత నాలుగు దశాబ్దాల్లో ఒక భారత ప్రధానమంత్రి న్యూజిలాండ్‌లో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ చరిత్రాత్మక పర్యటన భారత్-న్యూజిలాండ్ ద్వైపాక్షిక సంబంధాల్లో, ముఖ్యంగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో, కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని రెండు దేశాల ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. న్యూజిలాండ్‌కి భారత హై కమిషనర్‌గా ఉన్న మువాన్‌పుయీ సైయావి మాట్లాడుతూ, ఈ పర్యటన రెండు దేశాల మధ్య వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలకు కొత్త ఊపునిస్తుందని అన్నారు. ఆక్లాండ్ చేరుకున్న ప్రధాని మోదీకి న్యూజిలాండ్ ప్రభుత్వం, అక్కడి ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యంగా స్థానిక ప్రజలు తమ సాంప్రదాయ 'మావోరీ' పద్ధతిలో "క్యా ఓరా మోదీ" అంటూ సాదరంగా ఆహ్వానం పలికారు. జులై 10, 11 తేదీల్లో జరిగే ఈ పర్యటనలో భాగంగా న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌తో మోదీ ఉన్నత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. 2025 మార్చిలో క్రిస్టోఫర్ లక్సన్ భారతదేశంలో పర్యటించిన తర్వాత ఏర్పడిన సానుకూల వాతావరణాన్ని ఈ చర్చలు మరింత ముందుకు తీసుకువెళతాయని విదేశాంగ శాఖ స్టేట్‌మెంట్ తెలిపింది.

చర్లపల్లి జైలు నుంచి బండి భగీరథ్ విడుదల

హైదరాబాద్, జులై 10 (సింగిడి)

పోక్సో కేసులో తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో బండి భగీరథ్ చర్లపల్లి కేంద్ర కారాగారం నుంచి శుక్రవారం మధ్యాహ్నం విడుదలయ్యారు. హైకోర్టు ఉత్తర్వుల కాపీలు జైలు అధికారులకు అందిన అనంతరం అన్ని న్యాయపరమైన ప్రక్రియలను పూర్తి చేసి ఆయన్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జైలు వద్దకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌తో పాటు కుటుంబ సభ్యులు, సన్నిహితులు చేరుకుని భగీరథ్‌కు స్వాగతం పలికారు. బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా తెలంగాణ హైకోర్టు పలు కీలక షరతులు విధించింది. దర్యాప్తు అధికారులకు పూర్తిగా సహకరించాలని, సాక్షులను లేదా ఫిర్యాదుదారులను ఎలాంటి ప్రభావానికి గురిచేయరాదని స్పష్టం చేసింది. అలాగే విచారణకు అవసరమైనప్పుడు దర్యాప్తు అధికారుల ఎదుట హాజరుకావాలని ఆదేశించింది.



వైసీపీ నేతల వికృత శైలి

ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి సమావేశంలో సోషల్ మీడియా వేదికగా సాగుతున్న అసత్య ప్రచారాలపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. డిజిటల్ వేదికల్లో ప్రభుత్వంపై, కూటమి నేతలపై వస్తున్న అభ్యంతరకర వీడియోలు, పోస్టులపై సమావేశంలో మంత్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భావ ప్రకటన స్వేచ్ఛను గౌరవిస్తూనే.. హద్దులు మీరి అసత్యాలు వ్యాప్తి కరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను మంత్రిమండలి ఆదేశించింది. సోషల్ మీడియా సైబర్ నేరాల నియంత్రణకు వెంటనే ఒక ప్రత్యేక 'టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేయాలని, అవసరమైతే నిపుణులను బయటి నుంచి తీసుకోవాలని సూచించింది. అంతేకాకుండా, ఈ కేసులలో ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కొత్తగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించుకోవాలని స్పష్టం చేసింది. ఈ కార్యాచరణపై ఇప్పటికే ఉన్న కేబినెట్ సబ్ కమిటీలోనూ చర్చించనున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైసీపీ నేతలు ఈ సరికొత్త వికృత ప్రచార శైలిని ఎంచుకున్నారని ఈ సందర్భంగా చంద్రబాబు మంత్రులకు వివరించారు. "వారు కావాలనే ఎమ్మెల్యేలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వారి ట్రాప్‌లో పడొద్దు. సంయమనం పాటించండి" అని సూచించారు. అనంతపురం సహా పలు జిల్లాల్లో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలను ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. ప్రతికూల ప్రచారాలను తిప్పికొడుతూ... ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనదేనన్నారు. జిల్లాల పర్యటనలకు వెళ్లే ఇన్‌ఛార్జ్ మంత్రులు స్థానిక ఎమ్మెల్యేలతో పూర్తిస్థాయిలో సమన్వయం చేసుకోవాలని, రేవెన్యూతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆదేశించారు

భారత తొలి హైడ్రోజన్ ట్రైన్‌కు రైల్వే శాఖ ఆమోదం

74010/74009 రైలు నంబర్లతో

ఈ సర్వీసు నడుస్తుందని రైల్వే వర్గాల వెల్లడి

న్యూఢిల్లీ, జులై 10 (సింగిడి)

భారతదేశపు తొలి హైడ్రోజన్ రైలు త్వరలోనే పట్టాలు ఎక్కనుంది. జింద్- సోనిపత్ మధ్య డైలీ హైడ్రోజన్ రైలు సర్వీసును ప్రవేశపెట్టడానికి రైల్వే మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు సంబంధిత వర్గాలు తెలిపాయి. 74010/74009 రైలు నంబర్లతో ఈ సర్వీసు నడుస్తుందని చెప్పాయి. జింద్ సిటీ, పాండు పిండారా, లలిత్ ఖేడా, భంబేవా, ఇషాపుర్ ఖేరి, బుటానా, ఖండ్రాయ్, గోహనా, రఖ్రా, లాత్, మోహనా, హరియాణా, బర్వాస్ని స్టేషన్లలో వాణిజ్యపరమైన స్టాపులు ఉంటాయని వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే జూన్‌లో దిల్లీ- జింద్ మధ్య హైడ్రోజన్ రైలు ట్రయల్ రన్ పూర్తి చేశారు.ఇందులో అత్యవసర బ్రేకింగ్ దూరం, రైలు డోలనం వంటి కీలక అంశాలపై దృష్టి సారించారు.

భద్రాద్రి రాముడి సాక్షిగా ఇచ్చిన సంపూర్ణ రుణమాఫీ హామీ ఏమైంది?

''రేవంత్‌రెడ్డిలా ఒట్టు వేసి ఓ మాట.. వేయకుండా ఓ మాట చెప్పను. భద్రాద్రి రాముడి సాక్షిగా సంపూర్ణ రుణమాఫీ చేస్తానన్న హామీ ఏమైంది? రాష్ట్రం సంగతి పక్కన పెట్టండి.. కనీసం ఖమ్మం జిల్లాలోనైనా రుణమాఫీ చేశారా? ఎందుకంత ఆవేశం, అసహనంతో రగిలిపోతున్నారు రేవంత్‌రెడ్డి?కన్నెపల్లి నుంచి నీళ్లు లిఫ్ట్ చేయలేని చేతగానితనాన్ని అబద్ధాలతో కవర్ చేస్తున్నారు. బీఆర్ఎస్‌పై రాజక

ప్రభాతనవ
సింగిడి
SINGIDI తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం
11-7-2026





ప్రభుత్వం వెంటనే జెహెచ్ఎస్ పథకం
అమలుచేయాలి

టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్

కుత్బుల్లాపూర్, జూలై 10 (సింగిడి): రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు సైతం ఆరోగ్య భద్రత కల్పించాలని, ఇందుకుగాను ఇప్పటికే ప్రారంభించి అమలు చేస్తున్న ఈ హెచ్ ఎస్ తో పాటు జి హెచ్ ఎస్ పథకాన్ని కూడా పునఃప్రారంభించాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ డిమాండ్ చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) హెచ్--143 కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సూరారంలోని విఐపీ ఫంక్షన్ హాల్లో మల్లారెడ్డి ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆస్కాని మారుతి సాగర్ శిబిరాన్ని ప్రారంభించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7 లక్షల కుటుంబాలకు పైగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డు ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 20 వేలకు పైగా ఉండే జర్నలిస్టులను విస్మరించడం అన్యాయమన్నారు. వెంటనే జర్నలిస్ట్ హెల్త్ స్కీం పునరుద్ధరించాలని ఆయన కోరారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని కూడా అదే స్థాయిలో సంరక్షించుకోవాలని అన్నారు. వృత్తి ఒత్తిళ్లు, నిరంతర విధి నిర్వహణ మధ్య ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజానికి మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని ఆయన సూచించారు.సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి జర్నలిస్టులకు యూనియన్ సభ్యత్వాలను తన చేతుల మీదుగా అందజేశారు. శిబిరంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు వైద్యుల నుంచి ఆరోగ్య పరిరక్షణపై సూచనలు, సలహాలు పొందారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కూడా విశేష స్పందన లభించిందని మారుతి సాగర్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు రంగు వెంకటేష్ గౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలేపాక వెంకట్, సీనియర్ జర్నలిస్టులు సురేందర్, కళ్యాణ్, శివ, టీయూడబ్ల్యూజే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కన్వీనర్ ఎర్రోళ్ల కృష్ణ, ఉపాధ్యక్షులు బాన్సువాడ వెంకటేష్, శ్రీనివాస్, సాయిలు, కార్యనిర్వాహక కార్యదర్శులు ఎర్రం పెంటయ్య, యాకూబ్, సందీప్, సూర్యచందర్, కార్యవర్గ సభ్యులు సతీష్, పల్నాటి శివకుమార్, రాజు, భిక్షపతి, బాబు, శివ, అనంతరావుతో పాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఆస్కాని మారుతిసాగర్
సూరారంలో జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు
సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన

ఆయిల్ పాం సాగుపై రైతులకు విజ్ఞానయాత్ర

ఉద్యాన అధికారి మౌనికా రెడ్డి



సంగారెడ్డి బ్యూరో, జులై 10 (సింగిడి): సంగారెడ్డి జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులకు విజ్ఞాన యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 22 మంది రైతులను ఖమ్మం జిల్లా, కొనిజర్ల మండలంలోని ఆయిల్ పామ్ తోటల సందర్శనకు గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ సహకారంతో తీసుకువెళ్లారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జాతీయ ఆయిల్ పామ్ మిషన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు ఆయిల్ పామ్ సాగుపై క్షేత్రస్థాయి అవగాహన కల్పించడం, శాస్త్రీయ సాగు పద్ధతులను పరిచయం చేయడం మరియు ఇతర ప్రాంతాల్లో విజయవంతంగా సాగు చేస్తున్న రైతుల అనుభవాలను తెలుసుకునే అవకాశాన్ని కల్పించడం ఈ విజ్ఞాన యాత్ర ముఖ్య ఉద్దేశ్యం. ఈ సందర్భంగా రైతులు ఆయిల్ పామ్ తోటలను ప్రత్యక్షంగా సందర్శించి మొక్కల పెంపకం, తోటల నిర్వహణ, ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ, పంట సంరక్షణ, దిగుబడులు, తాజా పండ్ల గుత్తుల కోత, రవాణా, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన పొందారు. అదేవిధంగా, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులతో ముఖాముఖిగా సమావేశమై, వారు అనుసరిస్తున్న సాగు పద్ధతులు, నిర్వహణ విధానాలు, పంట ద్వారా పొందుతున్న ఆదాయం, ఎదురైన సమస్యలు మరియు వాటి పరిష్కారాల గురించి తెలుసుకున్నారు. ఈ పరస్పర చర్చలు రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై మరింత నమ్మకాన్ని పెంపొందించాయి.విజ్ఞాన యాత్రను ఉద్యాన అధికారి శ్రీమతి కె. మౌనికా రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆయిల్ పామ్ దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే వాణిజ్య పంట అని, ప్రభుత్వం NMEO-OP పథకం ద్వారా అందిస్తున్న ప్రోత్సాహకాలు మరియు సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆయిల్ పామ్ సాగును విస్తరించాలని సూచించారు. అలాగే శాస్త్రీయ పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించి మంచి ఆదాయాన్ని పొందవచ్చని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి కె. మౌనికా రెడ్డి, గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ ఏజీఎం శ్రీ ఈశ్వర్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత


ఎమ్మెల్యే నారాయణరెడ్డి




ఆమనగల్లు, జూలై 10(సింగిడి): నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు సాధ్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు శుక్రవారం తలకొండపల్లి మండలం మెదక్ పల్లి గ్రామంలో విత్తన కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు అనంతరం గ్రామంలోని సర్ ప్రక్రియ కేంద్రాన్ని పరిశీలించారు అంతకుముందు కడ్తాల్ మండలం కర్మల్ పహాడ్ గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు గ్రామాలలో కేంద్రాలను ప్రారంభిస్తున్నామని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. సర్ ప్రక్రియను అధికారులు సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. రైతులు నాణ్యమైన విత్తనాలను వినియోగించుకోవాలన్నారు.

ఓటు హక్కును నిర్లక్ష్యం చేయొద్దు

ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొనాలి
బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్





కుత్బుల్లాపూర్, జూలై 10 (సింగిడి): కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ (సర్) కార్యక్రమ అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గాజులరామారం డివిజన్ ద్వారకా నగర్ ఫేస్ 2, మహదేవపూర్ డివిజన్ బాలయ్య నగర్, మంజూర్ నగర్ బస్తి లలో నిర్వహించిన "ఎస్ఐఆర్" అవగాహన కార్యక్రమానికి" బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, అధికారులు, బిఎల్ఓ, బిఎల్ఏ, స్థానిక పౌరులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటు హక్కును నిర్లక్ష్యం చేయవద్దని సర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని ఓటరు జాబితాలో పేరు ఉండేలా చూసుకోవాలన్నారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్) అనే కార్యక్రమం ప్రతి 20 ఏళ్లకు ఒకసారి జరిగే కార్యక్రమమని, కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో దేశంలోని అన్ని రాష్ట్రాలలో విడుదలవారీగా చేపడుతున్న ఈ కార్యక్రమం ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి స్థిరపడ్డవారు అనేకమంది ఉన్నారు. కనుక అధికారుల సూచనల మేరకు తమ వివరాలను నమోదు చేయించుకుని ఓటు హక్కును పొందాలన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అవగాహన తెచ్చుకోవాలని, ముఖ్యంగా బిఎల్ఓ, బిఎల్ఏ లు సమగ్ర అవగాహన పెంపొందించుకొని ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు జరగకుండా ప్రతి ఒక్క ఓటరుకు అవగాహన కల్పిస్తూ ఈ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.ఎస్ఐఆర్ కార్యక్రమంలో 2002 సంవత్సర జాబితాను ప్రామాణికంగా తీసుకుంటున్నారు కనుక 2002 సంవత్సరంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, మీ ఓటు హక్కు ఎక్కడ ఉంది అనేది పూర్తి వివరాలు బిఎల్ఓ, బిఎల్ఏ లకు తెలియజేయడం ద్వారా సమగ్ర ఓటర్ జాబితా రూపకల్పనలో అధికారులతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ (సర్) కార్యక్రమం ఆన్లైన్ తో పాటు ఆన్లైన్లో కూడా ఉండడం ఎంతో ఉపయోగకరమని, ఆన్లైన్లో కూడా ఉండడం వల్ల ప్రజలు స్వచ్ఛందంగా ఎస్ఐఆర్ ను ఆన్లైన్ ప్రక్రియలో కూడా పూర్తి చేయవచ్చని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డీసీ వెంకట రాములు, డీఈ అనురాగ్ మహదేవ్, సూపరిండెంట్ బాలకృష్ణ, బిఎల్ఏ, బిఎల్ఓలు, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, తెలంగాణ సాయి, బోయిని మహేష్, ప్రసాద్, శివ నాయక్, రాములు గౌడ్, సంగమేష్, మేకల వెంకటేష్, ద్వారక నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ చౌదరి, రాంచంద్రు ముదిరాజ్, ఉమా మహేష్, శ్రీధర్, ఆనంద్ రెడ్డి, బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ నగేష్, సభ్యులు గంగయ్య, డిఎస్ సాయిలు, గోకుల్ ప్రసాద్, పార్వతి, శ్యాంసుందర్, సునీల్ కుమార్ వర్మ, వెంకటేష్, మంజూరు బస్తి సభ్యులు లక్ష్మి, హనుమంతు, తిమ్మన్న, జగన్, మల్లారెడ్డి, పఠాన్, మనోహర్, తౌఫిక్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వనమహోత్సవ వేడుకలు



అల్వాల్, జూలై 10 (సింగిడి): బొల్లారం నారాయణ పాఠశాలలో ఘనంగా వనమహోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థులు ఉస్తహంగా మొక్కలు నాటారు,పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించే నినాదాలు చదివి వినిపించారు,అనంతరం ప్రకృతి నడక నిర్వహించి ప్రకృతి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో ఏ జీ ఏం పురుషోత్తం రెడ్డి , ప్రిన్సిపాల్ డా జాస్మిన్ మాథ్యూస్ , కో ఆర్డినేటర్ దీప్తి, వైస్ ప్రిన్సిపాల్ శ్రావణి మరియు ఏవో శ్రీనివాస్ పి.ఈ.టి సంపత్,మధు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల నాలుగో వార్డ్‌లో డ్రైడే ఫ్రైడే



చేర్యాల జూన్ 10(సింగిడి): స్థానిక చేర్యాల మండలంలో భరత్ నగర్ కాలనీలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా తమ ఇంటిని పరిశుభ్రంగఉంచుకోవలని మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాల్సిందిగా కోరినారు. వర్షాకాలం , సీజన్లో వచ్చే జబ్బులతో అప్రమత్తంగా ఉండాలని వర్షం నీటిని మన ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాల్సిందిగా కోరినారు. అందరూ చెత్తను బయట వేయకుండా చెత్త బండిలో వేయగలరని మన బాధ్యతగా తీసుకొని మనం వార్డ్ ని మన ఊరిని పరిశుభ్రంగా ఉంచుకుందాము ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని కోరినారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి నాల్గవ వార్డ్ కౌన్సిలర్ నిమ్మ సుప్రజ మున్సిపల్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ ధర్నా

- జూలై 13న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా
- జూలై 15న సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద బహిరంగ నిరసన
- టీడబ్ల్యూజేఎఫ్ పిలుపు







మల్కాజిగిరి, జూలై 10 (సింగిడి): జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా ఈ నెల 13 వ తేదీన మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నా ను విజయవంతం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మరింత చొరవ చూపాలని టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు పబ్బు మల్లేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి బనావత్ రవి నాయక్ లు అన్నారు. ఈనెల 13 వ తేదీన జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాలు అందజేసి నిరసనలు తెలియజేయడం, 15 వ తేదీన రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. జర్నలిస్టుల హెల్త్‌కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు అన్నారు . హెల్త్ కార్డులు నిమ్స్ ఆస్పత్రి మినహా ఏ ఇతర కార్పొరేట్ ఆస్పత్రుల్లో పని చేయడం లేదని వ్యాఖ్యనించారు. వెంటనే జర్నలిస్టులందరికీ నూతన హెల్త్‌కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఇండ్ల స్థలాలపై నిర్ణయం తీసుకోకపోవడంతో కార్యాచరణ ముందుకు సాగడం లేదన్నారు. ఇండ్ల స్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఆశలు కల్పించి ఆ తర్వాత వారి ఆశలపై నీళ్లు చల్లుతోందని విమర్శించారు. అక్రిడిడేషన్ కార్డుల పంపిణీ ఆలస్యమవుతున్నదని, అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడిడేషన్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కార్డులు ఆలస్యం కావడంతో బస్‌పాసులు రాక జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని వారు గుర్తేశారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా నిస్వార్థంగా పనిచేస్తున్నారు, అట్టి జర్నలిస్టులకు ప్రభుత్వం ప్రతి నెలా పెన్షన్ 10వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు. దీనిపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

నూతన జాతీయ విద్యా విధానం
రద్దు కోసం పోరాడండి

ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ



ఎల్బీనగర్, జూన్ 10 (సింగిడి): సమాజంలోని అట్టడుగు వర్గాల పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడానికి జాతీయ నూతన విద్యా విధానం 20-20ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని అందులో భాగంగానే విదేశీ ప్రైవేట్ యూనివర్సిటీలకు విచ్చలవిడిగా అనుమతిస్తున్నారని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ విమర్శించారు. శుక్రవారం దిల్ షుఖ్ నగర్‌లో పీడీఎస్‌యు జాతీయ ఉపాధ్యక్షులు ఎస్. కిరణ్ కుమార్ అధ్యక్షతన జాతీయ సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కె.లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జాతీయ నూతన విద్యా విధానం అమల్లో భాగంగా నాలుగేళ్ల డిగ్రీ విధానం సంపూర్ణ వర్గాల విద్యార్థులు విదేశాల్లో తమ చదువులు కొనసాగించడానికి తప్ప దానివల్ల దేశ విద్యార్థులకు ఉపయోగం లేదని అన్నారు. విద్యారంగంలో సామ్రాజ్యవాదుల పెట్టుబడి దేశీయ విద్యా వ్యవస్థను దేశ భవిష్యత్తును విధ్వంసం చేయబోతున్నదని దీనికి వ్యతిరేకంగా విద్యార్థులంతా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నీటి పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై దేశ రాజధాని ఢిల్లీలో నిరాహార దీక్షలు కొనసాగిస్తున్న విద్యార్థుల పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం కనీసం పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. అదేవిధంగా పీడీఎస్ యు జాతీయ ప్రధాన కార్యదర్శి ఇ .విజయ్ కన్నా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ గిరిజన ఆదివాసి ప్రాంతాల్లో ఉన్నటువంటి 23 వేల పాఠశాలలను రద్దు చేసే ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని పెండింగ్లో ఉన్నటువంటి ఫీజులు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్నటువంటి ప్రొఫెసర్ల పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని కోరారు. యూనివర్సిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క యూనివర్సిటీకి 500 కోట్ల చొప్పున గ్రాంట్స్ ప్రకటించాలని డిమాండ్ చేశారు . జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై ప్రగతిశీల శక్తులు సంఘటిత పోరాటాలను ఐక్యంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ పీడీఎస్ యు నాయకులు పగడాల రమణ, పీడీఎస్ యు జాతీయ నాయకులు ఎస్ఎండి రఫీ, కే గణేష్, పి. సతీష్ జాతీయ ప్రతినిధులు పాల్గొన్నారు.

"మీ ఓటు.. మీ హక్కు.. మీదే బాధ్యత

ఎస్ఐఆర్ కార్యక్రమంపై అవగాహన కల్పించిన సొంటి రెడ్డి పున్నారెడ్డి



కుత్బుల్లాపూర్, జూలై 10 (సింగిడి): ఓటు హక్కు కలిగిన ప్రతి వ్యక్తి తమ ఓటు నమోదు చేసుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై మాజీ టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. బి ఎల్ ఓ లు బి ఎల్ ఏ లు అందజేస్తున్న "సర్" పత్రాలను సరియైన అవగాహన కల్పించుకొని అవసరమైన వివరాలను పొందుపరిచి అధికారులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి ప్రత్యేక కార్యక్రమంగా చేపడుతుందని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు.ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతగా తీసుకొని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని సూచించారు. ఓటు హక్కు అర్హత కలిగిన ప్రతి ఓటరు తన వివరాలను సరిచూసుకుని, అవసరమైన ప్రక్రియను పూర్తి చేసి, ఓటు హక్కును కాపాడుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ ఎన్నికల అధికారులకు సహకరించి, తమ ఓటరు వివరాలను సకాలంలో ధృవీకరించుకోవాలని ఈ సందర్భంగా సుంటిరెడ్డి పున్నారెడ్డి ప్రజలకు వివరించారు.

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం 11-7-2026


ఎడిటోరియల్

Editorial

ఎత్తిపోతల పంచాయితీ

కాళేశ్వరంపై దాగుడు మూతలు కొనసాగుతున్నాయి. ఎవరిది నిజం అన్నది తేలడం లేదు. అధికార కాంగ్రెస్ కాళేశ్వరం పనికిరాదని, నీరు ఎత్తిపోయడానికి లేదని చెబుతోంది. చెరువులు కుంటలు నింపాలంటే ఎత్తిపోయాల్సిందే అని విపక్ష బిఆర్ఎస్ వాదిస్తోంది. సందట్లో సడేమియ్యాలా బిజెపి గోడవాటం వాదనలు చేస్తోంది. ఇందులో ఎవరు నిజం..ఎవరు అబద్దం అన్నది తేలాల్సి ఉంది. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి పోయడంలో ఉన్న ఇబ్బందులు, కష్టనష్టాలను నిపుణుల కమిటీ తేల్చాల్సి ఉంది. ఎందుకంటే ఎల్‌నినో ప్రభావంతో వర్షాల జాడ లేకుండా పోయింది. జలాశయాలు వట్టిపోయాయి. ఎస్సారెస్పీ సహా గోదావరి బేసిన్‌లోని ప్రతి జలాశయం ఇప్పటికే డెడ్‌స్టోరేజీకి చేరుకున్నాయి. వానలు కురిసే అవకాశమూ తక్కువగానే ఉన్నది. ఎగువ నుంచి వరద వచ్చే ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఈ క్రమంలో కన్నెపల్లిలో పంప్‌లను ఆన్ చేసి నీటిని లిఫ్ట్ చేస్తే తద్వారా ఎల్లంపల్లి సహా మధ్యమానేరు, దిగువ మానేరు, అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మసాగర్, మల్లపేట తదితర రిజర్వాయర్లను నింపుకోవచ్చని బిఆర్ఎస్ వాదిస్తోంది. అదే విధంగా దేవాదుల నుంచి కూడా నీటిని ఎత్తిపోసుకొనే అవకాశమున్నా రేవంత్ సర్కార్ నీటిని లిఫ్ట్ చేయడం లేదని కూడా హరీస్ రావు అన్నారు. కేవలం ఎన్జీవిఎస్‌ఏ నివేదికలను సాకుగా చూపుతూ ప్రాణహిత జలాలను ఒడిసిపట్టకుండా దిగువకు వదిలిపెడుతున్నట్లు ఆరోపిస్తున్నారు.. కేవలం ఏపీలోని కృష్ణా డెల్టా కోసమే రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రాజెక్టులను పడావు పెడుతున్నారని ఆరోపించారు కూడా. అయితే ఇందులో నిజమెంత అన్నది తేలాల్సి ఉంది. దీనిని ఎవరు తేల్చాలన్నది ప్రజలకు తెలియదు. ప్రస్తుతం సర్కార్ వ్యవహరిస్తున్న తీరు సైతం అందుకు బలాన్ని చేకూర్చుతున్నది. ఎల్ నినో సంక్షోభం నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే కన్నెపల్లి, అన్నారం, సుందిళ్ల పంపింగ్ స్టేషన్ల నుంచి నీటిని ఎత్తిపోసే చర్యలు చేపట్టి, తద్వారా పంటలు.. రైతుల ప్రయోజనాలను కాపాడాలని తెలంగాణ విశ్రాంత ఇంజినీర్ల సంఘం డిమాండ్ చేసింది. బరాజ్‌ల్లో మినిమమ్ డ్రా డౌన్ లెవల్ మేరకు జలాలను నిల్వ చేయవచ్చని, తద్వారా ఎలాంటి నష్టం వాటిల్లే అవకాశం లేదని స్పష్టంచేసింది. అదిగాక ఎస్సారెస్పీ ఎగువన, దిగువన ఎల్లంపల్లి, సుందిళ్ల, అన్నారం వరకు వరదనే లేకుండా పోయింది. కానీ మేడిగడ్డ బరాజ్ వద్ద ప్రాణహిత నుంచి ప్రవాహం కొనసాగుతున్నది. మరోవైపు కన్నెపల్లి పంప్‌హౌస్‌లోని మోటర్ల ద్వారా రోజుకు 2 టీఎంసీలను ఎత్తిపోసుకొనే సామర్థ్యమున్నది. మరోవైపు ఏపీ ప్రభుత్వం ఎల్ నినో నేపథ్యంలో అప్పుడే ఎత్తిపోతలను ప్రారంభించింది. గోదావరిలో వస్తున్న వరదను ఉపయోగించుకుని కృష్ణా డెల్టాకు మళ్లిస్తున్నది. పోలవరం డ్యామ్ పూర్తయ్యే వరకు కుడికాలువ ద్వారా గోదావరి జలాలను తరలించేందుకుని ఏలూరు జిల్లాలో పట్టిసీమ లిఫ్ట్ స్కీమ్‌ను ఏపీ గతంలోనే చేపట్టింది. రోజుకు 8,500 క్యూసెక్కుల జలాలను గోదావరి నుంచి లిఫ్ట్ చేసి కుడికాలువ ద్వారా కృష్ణా డెల్టా ఆయకట్టుకు 80 టీఎంసీల మేరకు సాగునీటిని అందించడం ప్రధాన లక్ష్యం. అదేవిధంగా పోలవరం కుడికాలువకు సమాంతరంగా తాడిపూడి కెనాల్‌ను సైతం ఎపి నిర్మించింది. తాడిపూడి లిఫ్ట్ ద్వారా ఇక్కడా 1,400 క్యూసెక్కులను తరలించే ఏర్పాట్లు చేసింది. ఈ రెండు కాలువల ద్వారా గోదావరి జలాలను మళ్లిస్తున్నది. ప్రస్తుతం సూపర్ ఎల్ నినో నేపథ్యంలో పొరుగున ఏపీ ప్రభుత్వం పట్టిసీమ, తాడిపూడి లిఫ్ట్‌లను ప్రారంభించింది. సామర్థ్యం మేరకు గోదావరి జలాలను ఎత్తి పోసేందుకు సిద్ధమైంది. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షాలు పడటం లేదని,మరోవైపు కేంద్ర జలసంఘం తాజా నివేదిక ప్రకారం రాష్ట్రంలోని పెద్ద ప్రాజెక్టులు, జలాశయాల్లో నీటి నిల్వలు సాధారణ స్థాయి కంటే సుమారు 16-46 శాతం తకువగా ఉన్నాయని వివరించారు. అదే సమయంలో రాష్ట్రంలో ప్రాణహిత నది మాత్రమే ఎల్లప్పుడూ ప్రవహించే నది. రాష్ట్రంలో నీరు లేని పరిస్థితిలోనూ ప్రాణహిత-గోదావరిలో వినియోగయోగ్య మైన వరద ప్రవాహాలు ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయని పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో, మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల ఈ మూడు లిఫ్టుల వ్యవస్థను సురక్షితంగా తిరిగి వినియోగించు కోవడం అత్యంత సమంజసమని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రాణహితలో వరద నీటిమట్టం మేడిగడ్డ ఎండీడీఎల్ కంటే ఎత్తుగా కొనసాగుతున్నంతకాలం, మేడిగడ్డ నుంచి కన్నెపల్లి పంప్‌స్టేషన్ నీటిని లిఫ్ట్ చేసి, అన్నారం, సుందిల్ల బరాజ్‌లను ఎండీడీఎల్ స్థాయిల వద్దే కొనసాగిస్తూ, నీటిని ఎల్లంపల్లి వరకు తరలించ వచ్చని, అది హైడ్రాలిక్‌పరంగా స్థిరమైన, నమ్మకమైన విధానమని విశ్రాంత ఇంజనీర్లు స్పష్టంచేశారు.
గత వరద అనుభవాల ప్రకారం, సాంకేతిక నియమాలకు లోబడి, జాగ్రత్తతో, సురక్షిత పద్ధతుల్లో లిఫ్టులను నడిపితే గ్రామాల ముంపు, ఆస్తి నష్టం, ప్రాణనష్టం వంటి ప్రమాదాలు లేకుండానే నీటి పంపింగ్ వ్యవస్థను సఫలీకృతంగా వినియోగించుకోవచ్చని విశ్రాంత ఇంజినీర్లు చెబుతున్నారు. అంతిమంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఎల్ నినో సంక్షోభం నేపథ్యంలో పంటలు, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా గోదావరిలో వచ్చే వరదనీటిని కాపాడుకోవాలి. అది ఎలా చేస్తారన్నది ఆలోచన చేయాలి. ప్రస్తుత దుర్భర పరిస్థితుల్లో సాగు,తాగునీటి అవసరాల కోసం అత్యవసర కార్యాచరణ సిద్ధం చేయాలి. అదికూడా యుద్ధప్రాతిపదిక సాగాలి. అప్పుడే మనకు నీటి కష్టాలు తీరుతాయి. పదేపదే విమర్శలతో కాలయాపన చేయడం కూడా మంచిది కాదు. ప్రజల, రైతుల ప్రయోజనం దృష్ట్యా కార్యరంగం లోకి దిగాల్సి ఉంది.

కాలవర్షాల అనిశ్చితి సంక్షోభంలో
దేశీయ వ్యవసాయ రంగం



భారతదేశంలో ఒక విచిత్రమైన, అత్యంత ఆందోళనకరమైన సామాజిక, భౌగోళిక వైరుధ్యం కనిపిస్తోంది. ఒకవైపు దేశంలోని ప్రధాన నగరాలు భారీ వర్షాలు, వరదలతో మునిగిపోతుంటే, మరోవైపు దేశానికి అన్నం పెట్టే గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ పొలాలు మాత్రం సమయానికి తగినంత వర్షపాతం లేక వెలవెలబోతున్నాయి. జూన్ నెలలో తొలకరి వర్షాలు ఆశించిన స్థాయిలో పుంజుకోకపోవడంతో దేశవ్యాప్తంగా వర్షాకాలపు పంటల సాగు కాలం తీవ్ర అగమ్యగోచరంగా ప్రారంభమైంది. ఇప్పుడు అందరి దృష్టి జూలై నెల కురిపించే వర్షాలపైనే నిలిచింది. ఈ జూలై వర్షాలు దేశ వ్యవసాయ రంగాన్ని గట్టెక్కిస్తాయా, లేదా అన్నది పెద్ద చిక్కుముడిగా మారింది. ఆలస్యంగా, అస్థిరంగా కురుస్తున్న పవనాల వల్ల వరి నాట్లు గణనీయంగా నెమ్మదించడమే కాకుండా, ప్రధాన ఆహార పంటల సాగు విస్తీర్ణం భారీగా తగ్గిపోయింది. ఇది అంతిమంగా దేశంలో ఆహార పదార్థాల వెలల పెరుగుదలను హెచ్చించి, సామాన్యుడిపై మోయలేని భారాన్ని మోపుతుందనే భయాలను మళ్లీ సజీవం చేస్తోంది.

సాగు విస్తీర్ణంపై అస్థిర వర్షాల దుష్పరిణామం

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాలు దేశ వ్యవసాయ స్థితికి అద్దం పడుతున్నాయి. జూలై ఐదో తేదీ నాటికి నమోదైన వర్షాకాలపు పంటల సాగు విస్తీర్ణం, గత ఏడాదితో పోల్చి చూస్తే ఏకంగా తొంభై ఒక్కలక్షల తొంభై ఐదు వేల హెక్టార్లు తక్కువగా ఉంది. దేశంలో ప్రధాన ఆహారమైన వరి సాగు విస్తీర్ణం తొమ్మిది శాతానికి పైగా మేర పడిపోయింది. అయితే ఈ ప్రతికూల మార్పు కేవలం వరి పంటకే పరిమితం కాలేదు, ఇతర వాణిజ్య, పప్పుధాన్యాల పంటలపైనా దీని తాకిడి తీవ్రంగా ఉంది. ?పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం పది లక్షల హెక్టార్లకు పైగా తగ్గగా, తృణధాన్యాలు పదకొండు లక్షల హెక్టార్ల మేర తగ్గాయి. అత్యంత ఘోరంగా నూనెగింజల సాగు విస్తీర్ణం ఏకంగా నలభై రెండు లక్షల హెక్టార్లకు పైగా పడిపోవడం గమనార్హం. అటు పత్తి సాగు కూడా పద్దెనిమిది లక్షల హెక్టార్ల పైగా తగ్గింది. ఈ గణాంకాలను పరిశీలిస్తే, అస్థిరమైన వర్షాలు దేశంలోని మొత్తం పంట చక్రాన్నే తలకిందులు చేశాయని స్పష్టమవుతోంది.

పంటల కాలపట్టిక -- రైతాంగ సవాళ్లు

వ్యవసాయంలో ఇబ్బంది కేవలం వర్షం ఎంత పడింది అనే కొలతపైనే ఆధారపడి ఉండదు. ముఖ్యంగా వరి సాగు విధానం ఇతర పంటల కంటే భిన్నమైన కాలపట్టికను అనుసరిస్తుంది. వరి సాగు చేయాలంటే మొదట నారుమడులను పెంచాలి, ఆ తర్వాతే తగినంత తేమ, నీటి వసతి ఉన్న ప్రధాన పొలాల్లో నాట్లు వేయాలి. కొన్ని వారాల పాటు క్రమపద్ధతిలో కురిసే తేలికపాటి జల్లులు వ్యవసాయానికి ఎంతో మేలు చేస్తాయి. కానీ ప్రస్తుత వాతావరణంలో అటువంటి క్రమబద్ధత లోపించింది. ఒక్కసారిగా కురిసే భారీ వర్షాలు లేదా అకస్మాత్తుగా ముంచెత్తే వరదలు నిరంతరాయంగా కురిసే జల్లులకు ఈడు కావు. రైతులకు కావలసింది ఆకాశం విరిగిపడే భారీ వర్షాలు కాదు, కాలం అంతటా సమానంగా విస్తరించే హేతుబద్ధమైన వర్షపాతం. సాధారణంగా వర్షాకాలపు విత్తనాలు నాటే ప్రక్రియ జూలై ఆఖరి నాటికి చాలా వరకు పూర్తవుతుంది కాబట్టి, రైతులు ఈ నష్టాన్ని భర్తీ చేసుకుని కోలుకోవడానికి సమయం చాలా తక్కువగా ఉంది.

ప్రభుత్వ ముందస్తు చర్యలు -- క్షేత్రస్థాయి వాస్తవాలు

ఈ వాతావరణ సంక్షోభాన్ని ముందే ఊహించిన కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ నెలలోనే అత్యవసర ప్రణాళికలను సిద్ధం చేయడం కొంత ఊరటనిచ్చే అంశం.
దాదాపు ఒక లక్షా ఇరవై నాలుగు వేల 'పొలాన్ని రక్షించుకునే' అవగాహన కార్యక్రమాల ద్వారా దేశవ్యాప్తంగా ఎనభై లక్షల మంది రైతులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల కోసం ఒక లక్షా డెబ్భై ఐదు వేల క్వింటాళ్ల విత్తన నిల్వలను అందుబాటులో ఉంచడం, రైతు రుణ నిధి అనుమతులను వేగవంతం చేయడం మరియు వాతావరణం అనుకూలించని చోట తక్కువ కాలపరిమితి కలిగిన ప్రత్యామ్నాయ పంటలైన మొక్కజొన్న, సజ్జలు, పెసర్లు వంటి వాటిని ప్రోత్సహించడం వంటి ముందస్తు చర్యలు చేపట్టారు.

అధికారిక లెక్కల ప్రకారం, జూన్ నెలలో నలభై శాతంగా ఉన్న వర్షపాత లోటు జూలై నాటికి పదిహేను శాతానికి తగ్గింది. అలాగే వర్షపాత లోటుతో కొట్టుమిట్టాడుతున్న జిల్లాల సంఖ్య కూడా రెండు వందల అరవై రెండు నుండి ఒక వంద డెబ్భై ఎనిమిదికి పడిపోయింది. ఇవన్నీ కాగితంపై ఆశాజనకంగా కనిపిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రధాన జలాశయాల నీటి మట్టాలు ఇంకా సాధారణ నిల్వ సామర్థ్యం కంటే తక్కువగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది.

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం కానీ, రైతాంగం కానీ ఏమాత్రం అజాగ్రత్తగా ఉండటానికి వీల్లేదు. అంతర్జాతీయంగా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల మార్పుల దుష్ప్రభావం రుతుపవనాలను మరింత బలహీనపరిచే అవకాశం ఉంది, ఇది ఆహార పదార్థాల వెలల పెరుగుదలకు దారితీస్తుంది. ఒకవేళ జూలై మధ్య నాటికి కూడా విత్తనాలు నాటడం మరియు నాట్ల ప్రక్రియ పూర్తికాకపోతే, దీని దుష్ప్రభావం రాబోయే శీతాకాలపు పంటల కాలంపై కూడా పడే ప్రమాదం ఉంది. మన దేశంలో ఉన్న రికార్డు స్థాయి వరి నిల్వలు తక్షణ అన్నపానాల కొరతను నివారించవచ్చు కానీ, అవి పప్పుధాన్యాలు, వంట నూనెల అంగడీ వెలలను అదుపు చేయలేవు. అటు రైతుల ఆదాయ నష్టాన్ని కూడా అవి భర్తీ చేయలేవు. కాబట్టి, ఈనాటి ఈ వ్యవసాయ ఎదురుటబ్బు రేపు దేశ ఆర్థిక వ్యవస్థకు పెద్ద సవాలుగా మారకముందే, కోల్పోయిన సమయాన్ని మరియు పంట సామర్థ్యాన్ని తిరిగి పుంజుకోవడానికి జూలై నెల మాత్రమే భారతదేశానికి ఉన్న ఏకైక మరియు చివరి అవకాశం. ప్రభుత్వం మరింత పకడ్బందీగా చిన్న, సన్నకారు రైతులకు అండగా నిలవాల్సిన సమయం ఇది.

వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ, 9848559863



"హార్ముజ్ జలసంధి మీద
నిలిచిన ప్రపంచం

ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం ఎటు వెళ్తుంది?"
చర్చలు విఫలం, బ్లాకేడ్ ప్రకటన, చమురు ధరల మంట... మూడో ప్రపంచ యుద్ధపు నీడలు.!

ఫిబ్రవరి 28న మొదలైన ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం ఇప్పుడు 2 నెలలు దాటింది. మధ్యప్రాచ్యం మాత్రమే కాదు, ప్రపంచ ఆర్థికత కూడా ఊపిరి బిగబట్టి చూస్తోంది.

యుద్ధం ఇప్పుడు ఏ స్థాయిలో ఉంది?

ఏప్రిల్ 6న ఇజ్రాయెల్ టెహ్రాన్ సమీపంలోని నివాస ప్రాంతం, షరీఫ్ యూనివర్సిటీ పై దాడి చేయడంతో కనీసం 25 మంది మరణించారు. అదే రోజు ఇరాన్ క్షిపణి దాడిలో హైఫాలో 2 మంది చనిపోయారు.

ఇరాన్ కువైట్ లోని ఆయిల్ కాంప్లెక్స్, విద్యుత్ కేంద్రాల పై డ్రోన్ దాడులు చేసింది. బుషేర్ అణు విద్యుత్ కేంద్రం దగ్గర అమెరికా-ఇజ్రాయెల్ దాడుల తర్వాత ఇరాన్ విదేశాంగ మంత్రి "రేడియేషన్ ప్రభావం గల్ఫ్ దేశాలపై పడుతుంది" అని హెచ్చరించారు.

అమెరికా ఎంట్రీ - హార్ముజ్ బ్లాకేడ్

ఇక్కడే అసలు ట్విస్ట్. ఏప్రిల్ 13న ట్రంప్ ఇరాన్ ఓడరేవుల బ్లాకేడ్ ప్రకటించారు. "హార్ముజ్ జలసంధి తెరవకపోతే తీవ్ర పరిణామాలు" అని హెచ్చరించారు. ఇరాన్ కూడా వెనక్కి తగ్గలేదు. "హార్ముజ్ పై మాకు పూర్తి నియంత్రణ ఉంది" అని రెవల్యూషనరీ గార్డ్ ప్రకటించింది. ఏప్రిల్ 23న తొలిసారిగా హార్ముజ్ టోల్ వసూళ్లు మొదలుపెట్టామని ఇరాన్ పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ చెప్పారు. ప్రపంచ సముద్ర వాణిజ్య చమురులో 20% ఇదే జలసంధి గుండా వెళ్తుంది. అందుకే ఆూజూూచీ దేశాలు "చర్చలు కొనసాగించండి, హార్ముజ్ తెరవండి" అని విజ్ఞప్తి చేస్తున్నాయి.

చర్చలు - ఒక అడుగు ముందు, రెండు అడుగులు వెనక్కి

ఏప్రిల్ 11న ఇస్లామాబాద్ లో ఇరాన్-అమెరికా-పాకిస్తాన్ త్రైపాక్షిక చర్చలు మొదలయ్యాయి. 15 గంటల పాటు చర్చలు జరిగినా విభేదాలు కొనసాగాయి. ఏప్రిల్ 20న ఇరాన్ "ప్రస్తుతం అమెరికాతో కొత్త చర్చల ప్రణాళిక లేదు" అని తేల్చి చెప్పింది. ట్రంప్ మాత్రం "ఇరాన్ కుప్పకూలిన స్థితిలో ఉంది" అని సోషల్ మీడియాలో రాశారు. దీన్ని ఇరాన్ "అసత్యం" అని కొట్టిపారేసింది.

ప్రాంతీయ విస్తరణ భయం

లెబనాన్: నెతన్యాహు హెజ్బొల్లా పై దాడులు చేయాలని ఆదేశించారు.



సిరియా-లెబనాన్ సరిహద్దులో దాడులు చేయబోతున్నామని ఇజ్రాయెల్ హెచ్చరించింది. యెమెన్: ఇజ్రాయెల్ పై యెమెన్ నుండి క్షిపణి ప్రయోగం జరిగింది. ఖూజు: డ్రోన్ శకలాలతో బంగ్లాదేశీ వ్యక్తి చనిపోయాడు. ఖూజు అమెరికా నుండి "యుద్ధకాల ఆర్థిక సహాయం" అడిగింది.

ఆర్థిక సంక్షోభం

ఇరాన్ ఉక్కు ఎగుమతులను నిషేధించింది. చమురు ధరలు పెరిగాయి. ఫిలిప్పీన్స్, మలేషియా ప్రభుత్వ ఉద్యోగులకు 4 రోజుల వర్క్ వీక్ పెట్టాయి.

శాంతా? యుద్ధమా?


ఇప్పుడు బంతి ఇరాన్ కోర్టులో ఉంది. చర్చలకు రాకపోతే అమెరికా బ్లాకేడ్ తీవ్రతరం అవుతుంది. చర్చలకు వస్తే "అణు కార్యక్రమం వదులుకోవాలి" అనే అమెరికా షరతు ఒప్పుకోవాలి. ఇజ్రాయెల్ "లెబనాన్ లో భూభాగ ఆశ లేదు, పౌరుల రక్షణే లక్ష్యం" అంటోంది. కానీ గ్రౌండ్ లో దాడులు ఆగడం లేదు. ప్రపంచం రెండు దారుల మధ్య నిలబడింది. ఒకటి ఇస్లామాబాద్ చర్చల బల్ల. రెండోది హార్ముజ్ జలసంధిలోని యుద్ధనౌకలు. ఏది గెలుస్తుందో తెలియదు. కానీ ఒక్కటి మాత్రం నిజం - ఈ యుద్ధం ఇక మధ్యప్రాచ్యానికే పరిమితం కాదు.

ఉక్కల్దర్ రాజేందర్ నాథ్
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్..
9440287170.



పాత తరం మహా నటుడు సిఎస్ఆర్

సి. ఎస్. ఆర్ గా సుపరిచితులై, సి. ఎస్. ఆర్ అంజనేయులు అని పిలువబడే చిలకాలపుడి సీతా రామ అంజనేయులు ఒక ప్రసిద్ధ పాత తరం తెలుగు థియేటర్ రంగస్థల, సినిమాల నటుడు. రంగస్థల నాటక రచనలు మరియు పౌరాణిక పాత్రలను పోషించడం ద్వారా ఆయన బాగా పేరు పొందిన ఆ నాటి ప్రసిద్ధ కళాకారులలో ఒకడు. అనేక రంగస్థల నాటకాల్లో నటించాడు. 175 కి పైగా సినిమాల్లో ప్రధాన పాత్రలు మరియు పౌరాణిక పాత్రలను పోషించాడు. ఆయన ఆనాటి ప్రధాన నటులలో ఒకరు. ఎన్. టి. ఆర్ మరియు ఎ. ఎన్. ఆర్ వంటి నటుల ప్రవేశానికి ముందు, 1930 ల చివరలో అంజనేయులు ఒక ప్రధాన నటుడు. సి. ఎస్. ఆర్ గా ప్రసిద్ధి చెందిన చిలకాలపుడి సీతారామ అంజనేయులు (11 జూలై 1907 – 8 అక్టోబర్ 1963) 1907 జూలై 11 న ఆంధ్రప్రదేశ్‌లోని మచిలిపట్నం సమీపంలోని చిలకాలపుడి వద్ద తెలుగు ఆయన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. తండ్రి లక్ష్మీ నరసింహ మూర్తి రెవెన్యూ విభాగంలో పని చేసేవాడు. గుంటూరు జిల్లా పొన్నూరులో పాఠశాల చివరి అధ్యయనాల తరువాత, ఆయన కొంతకాలం సహకార పర్యవేక్షకుడిగా పనిచేశాడు. తదుపరి చదువులకు బదులుగా, నాటక రంగంలోకి ప్రవేశించడానికి ఎంచు కున్నాడు. బాల్యం నుండే నాటకం పట్ల ఆయనకు ఆసక్తి మెండుగా ఉండేది. చాలా తక్కువ వ్యవధిలో, నటన మరియు నాటక రంగంలో అగణిత ఖ్యాతిని పొందాడు. పాడటం ఆయనకు దేవుడిచ్చిన వరం. కవితలు చాలా బాగా రాసే వాడు. తక్కువ సమయంలో, ఆయన స్థానం నరసింహారావు, డివి సుబ్బారావు, పారుపల్లి, తదితరులతో పోల్చదగిన స్థితికి చేరుకున్నాడు. ఆయన పనిచేసిన చాలా సినిమాలు తెలుగులో ఉన్నాయి. "భక్త కుచేల" వంటి కొన్ని సినిమాలు మలయాళం లేదా ఇతర భాషలలో ఉన్నాయి. ఆయన 1932 లో "రామ పాదుకా పట్టాభిషేకం" చిత్రంతో సినీ పరిశ్రమలోకి ప్రవేశించాడు. ఆయన శ్రీ కృష్ణ తులాభారం లో కృష్ణునిగా, రామదాసులో భక్త రామదాసుగా, తుకారంలో భక్త తుకారంగా గుర్తింపు పొందాడు. ఆయన సహజ గాయకుడు, ముఖ్యంగా కవితలలో దిట్ట. అంటరాని తనంపై పతిత పావనా అనే నాటకానికి ఆయన దర్శకత్వం వహించాడు. తన తుకారాం నాటకాన్ని ఆడటం ద్వారా విరాళాల ద్వారా సేకరించిన 10,000 రూపాయల డబ్బును సుభాస్ చంద్రబోస్ సంబంధిత భారత జాతీయ సైన్యానికి అంద జేశాడు. ఆయనకు ఇద్దరు చెల్లెళ్ళు మరియు ఇద్దరు తమ్ముళ్ళు ఉండగా, ఒక సోదరుడు, నాగేశ్వర రావు సహా సినిమాలకు అసిస్టెంట్ దర్శకుడు (సువర్ణ సుందరి, గుణ సుందరి, మాయా బజార్) మరో సోదరుడు సి. వెంకట రత్నం (సివి రత్నం అని పిలుస్తారు) భరణి పిక్చర్స్ మరియు స్టూడియోస్‌తో ఉన్నారు. నటి భానుమతి రామకృష్ణ నిర్మించిన అన్ని చిత్రాలకు ప్రొడక్షన్ మేనేజర్‌గా ఉన్నారు.



1932 రామ పాదుకా పట్టాభిషేకం, 1936 ద్రౌపది వస్త్రపారాణం, 1938 తుక్కారాం, 1939 జయప్రద, 1941 తల్లి ప్రేమ, కృష్ణ మాయ, 1942 సుమతి, 1945 మాయా లోకం, 1947 రత్నమాల , 1949 జీవితం, 1950 పరమా నందయ్య శిష్యుల కథ, 1951 పాతాళ భైరవి, 1952 పెళ్ళి చేసి చూడు, 1953 చండీ రాణి, దేవదాసు, 1954 కన్యాదానం, చక్రపాణి, 1955 కన్యాసుల్కం రామప్ప పంతులు , రోజులు మారాయి, జమీందార్, 1956 భలే రాముడు, చిరం జీవులు, 1957 భాగ్య రేఖ, మాయా బజార్, సువర్ణ సుందరి, 1958 అప్పు చేసి పప్పు కూడు, రామదాసు, 1959 ఇల్లరికం, 1960 అన్నపూర్ణ, మహాకవి కాళిదాసు, 1961 జగదేక వీరుని కథ, భక్త కుచేల, కుచేలన్ మలయాళ సినిమా, 1962 చిట్టి తమ్ముడు, అనార్కలి, 1964 బొబ్బిలి యుద్ధం, చిత్రాలలో ప్రద ర్శిత విభిన్న పాత్రల పోషణలో లీనమై, చేసిన కృషికి ప్రశంసా పాత్రుడు అయినాడు. ఆయన పరిశ్రమలో మూడు దశాబ్దాలు పని చేశాడు. శ్రీకృష్ణ , రామదాసు , సారంగాధర, భవని శంకర, తుకారాం , సత్య వంత వంటి పౌరాణిక మరియు చారిత్రక పాత్రలను పోషించి, నటనా కౌశలాన్ని ప్రదర్శించాడు. 1937 లో సూపర్ హిట్ అయిన భక్త రామదాసులో ఆయన నటన ప్రశంసలు అందుకుంది. ఆయన చిత్రం "చిట్టి తమ్ముడు" 1962 లో అతని కళ్ళ ముందు విడుదలైన చివరి చిత్రం, కానీ "బొబ్బిలి యుద్ధం" అతని చివరి చిత్రం, ఆయన మరణం తరువాత 1964 లో విడుదలైంది. సిఎస్ఆర్ అక్టోబర్ 8, 1963 న 56 సంవత్సరాల వయస్సులో మరణించాడు, పరిశ్రమపై తన ముద్రలను శాశ్వతంగా వదిలి వెళ్ళాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్
ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

Singidi శనివారం 11-7-2026

ఇల్లందకుంట పోలీసుస్టేషన్ పరిధిలో

నార్కోటిక్ డాగ్‌తో విస్తృత నిఖీలు

నిషేధిత మత్తు పదార్థాలు అమ్మితే కఠినచర్యలు తప్పవు

ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్



జమ్మికుంట, జూలై 10 (సింగిడి): ఎవరైనా నిషేధిత మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కాంత్రికుమార్ అన్నారు. శుక్రవారం ఇల్లందకుంట పోలీసు స్టేషన్ పరిధిలోని ఇల్లందకుంట, సిరిసేడు గ్రామంలో కిరాణా షాపులు, హోటల్స్, పాన్ షాపుల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ కాంత్రి కుమార్ మాట్లాడుతూ.. ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడమే లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రస్తుత సమాజంలో గాంజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించేవారు ఉన్నా, సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు. వారి వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

అధికారుల నిర్లక్ష్యమే టెండర్ల జాప్యం..!

కాంట్రాక్టర్లపై బ్లాక్‌లిస్ట్ పెట్టాలి

సింగరేణి నర్సరీ వద్ద మహిళా కార్మికుల నిరసన ధర్నా

జాప్యంతో ఉపాధి కోల్పోయిన నర్సరీ మహిళా కార్మికులు

అధికారుల జాప్యంపై కార్మిక సంఘాల ఆగ్రహం



గోదావరిఖని, జూలై 10(సింగిడి): నర్సరీ టెండర్ల జాప్యానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని సింగరేణి ఆర్జీ-1 డివిజన్ మహిళా కార్మికులు, కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు ఆరోపించారు. నర్సరీ టెండర్లను వెంటనే పిలిచి మహిళా కార్మికులకు పూర్తి స్థాయిలో ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సింగరేణి నర్సరీ వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు శనిగల శ్రీనివాస్, మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ఏప్రిల్ నెల నుంచి నర్సరీ మహిళా కార్మికులకు పనులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అధికారులు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి, అవసరమైతే కొనసాగింపు టెండర్ లేదా ప్రత్యేక టెండర్ ద్వారా పనులు కల్పించాలని కోరారు. టెండర్ల ప్రక్రియను అడ్డుకుంటున్న కాంట్రాక్టర్లపై బ్లాక్‌లిస్ట్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల జీఎం కార్యాలయాల ముందు పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసనలో నరహరి పద్మ, చెర్ల రాజేశ్వరి, మాదాసి వనమాల, మాదాసి లక్ష్మి, పోగుల లక్ష్మి, అనపురం శారద, ఈశ్వరి, మినుము సుజాత, గాధం లక్ష్మి, కన్నూరు రాజేశ్వరి, ఆడెపు లక్ష్మి, రాజమణి, ఓదమ్మ, భాగ్య తదితర మహిళా కార్మికులు పాల్గొన్నారు.



భూముల సర్వే వేగవంతం చేయాలి

సాదా బైనామా దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

70 గ్రామాల్లో సర్వేకు ప్రత్యేక బృందాలు..

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సమీక్ష

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

జిల్లాలో భూముల సర్వే, పునఃసర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు సాదా బైనామా భూభారతి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ప్రతి అంశంలో అధికారులు పక్కా ప్రణాళికతో పనిచేస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు.

కరీంనగర్, జూలై 10(సింగిడి): జిల్లాలో భూముల సర్వే, పునఃసర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు సాదా బైనామా భూభారతి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ప్రతి అంశంలో అధికారులు పక్కా ప్రణాళికతో పనిచేస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. శుక్రవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భూముల సర్వే, పునఃసర్వే, భూభారతి--సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిని కలెక్టర్ సమీక్షించారు.తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో పునఃసర్వే పనులను వేగవంతం చేయాలని సూచించిన కలెక్టర్, జిల్లాలో మొత్తం 70 గ్రామాల్లో సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఏడు గ్రామాల్లో పనులు ప్రారంభమైనట్లు పేర్కొంటూ, మిగిలిన గ్రామాల్లో ప్రత్యేక బృందాలతో యుద్ధ ప్రాతిపదికన సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో సుమారు 94,637 ఎకరాల్లో సర్వే నిర్వహించనున్నందున అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రతి అర్హుడైన ఓటరికి నమోదు దరఖాస్తులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పది మంది బూత్ స్థాయి అధికారులకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి పకడ్బందీగా కార్యక్రమాన్ని అమలు చేయాలని, రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

అనంతరం గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇళ్లు, ద్విగృహ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో కరీంనగర్, హుజూరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు శ్రీమతి, జలకుమారి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మొబిన్, కాలీచరణ్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాల సాధనకు క్రమశిక్షణ, నైపుణ్యాలే పునాది

ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థినుల ప్రవేశ అవగాహన కార్యక్రమం

కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి



కరీంనగర్, జూలై 10(సింగిడి): స్థానిక ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థినుల కోసం ప్రవేశ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, రచయిత, విశ్రాంత ప్రిన్సిపాల్, పూర్వ ఎన్‌సీసీ కంపెనీ కమాండర్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, డిగ్రీ విద్యను కేవలం ధ్రువపత్రం పొందేందుకు కాకుండా, భవిష్యత్ విజయాలకు బలమైన పునాదిగా భావించాలని విద్యార్థినులకు సూచించారు. క్రమశిక్షణ, నైపుణ్యాలు, విలువలు, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఉన్నత విద్య, సమాచార సాంకేతిక రంగం, బ్యాంకింగ్, ప్రభుత్వ ఉద్యోగాలు, పోటీ పరీక్షలు తదితర రంగాల్లో విశేష అవకాశాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రతి విద్యార్థిని స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, జీవితంలో వ్యక్తిగత, కుటుంబ, వృత్తిపరమైన, సామాజిక బాధ్యతలను సమతుల్యంగా నిర్వహించిన వారే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా చదువుకు సమయం కేటాయించడం, సమయపాలన పాటించడం, సామాజిక మాధ్యమాల వినియోగాన్ని పరిమితం చేయడం, సాంకేతిక నైపుణ్యాలు, సంభాషణా నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టాలని సూచించారు. మంచి అలవాట్లు, వినయం, క్రమశిక్షణతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని విద్యార్థినులకు సూచించారు. అనంతరం కళాశాల విద్యా విధానం, క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణ, ఉద్యోగ నియామక అవకాశాలు, ఉన్నత విద్యా మార్గాలు, పోటీ పరీక్షల శిక్షణ తదితర అంశాలను దృశ్య ప్రదర్శన ద్వారా వివరించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉప ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం, 200 మందికి పైగా ప్రథమ సంవత్సరం విద్యార్థినులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

మహిళ కడుపులో నుండి నాలుగు కిలోల కణితి తొలగింపు



జమ్మికుంట జులై 10 (నినాదం): హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం అరుదైన శాస్త్ర చికిత్సను డాక్టర్లు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రేణిగుంట్ల కొమురమ్మ అనే మహిళ గత కొద్ది రోజులుగా కడుపునొప్పితో బాధపడుతుంది. కాగా చికిత్స కోసం గత రెండు రోజుల క్రితం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం రాగా ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమె కడుపులో కనితి ఉందని శస్త్ర చికిత్స అవసరమని డాక్టర్లు ఆ మహిళకు సూచించారు. దీంతో ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి చికిత్స చేసి సుమారు నాలుగు కిలోల బరువు గల కణితి ని తొలగించి ఆపరేషన్ విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, గంటసేపు ఆపరేషన్ చేయడం జరిగిందని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆసుపత్రిలో ఉన్న వనరులతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఆపరేషన్ తర్వాత మహిళ ఆరోగ్యంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనస్థేషియా డాక్టర్ తిరుపతి స్టాఫ్ నర్స్ జ్యోతిరాణి ఎంఎన్ఓ రవి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రికి ఘన స్వాగతం

సన్మానించిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు



కరీంనగర్, జూలై10(సింగిడి): కరీంనగర్‌కు వ్యక్తిగత పర్యటనకు వచ్చిన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి, సీనియర్ బీజేపీ నాయకుడు స్వతంత్ర దేవ్ సింగ్కు నగరంలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మర్యాద పూర్వకంగా మంత్రిని కలిశారు. అనంతరం యాదగిరి సునీల్ రావు శాలువాతో స్వతంత్ర దేవ్ సింగ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ కార్పొరేటర్ కె. అప్పి చంద్ర, 1వ డివిజన్ కార్పొరేటర్ బారీ అపర్ణ జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే జరిమానాలు విధిస్తాం





మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి సర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్

జమ్మికుంట, జూలై 10 (సింగిడి) : స్వచ్ఛ జమ్మికుంట కోసం ప్రతి ఒక్కరు తమ సహాయ సహకారాలు అందించాలని మున్సిపల్ సిబ్బందికి సహకరిస్తూ చెత్తను చెత్త బండ్లకు అందించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి తెలిపారు. శుక్రవారం సానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్ తో కలిసి ప్రధాన రహదారిపై చెత్తను పరిశీలించి పలువురికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకొని రోడ్లపై చెత్తను వేయకూడదని ఇప్పటికే పలుమార్లు మున్సిపల్ సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ప్రజల్లో మార్పు రావడంలేదని ఆయన అన్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం మున్సిపల్ చెత్త వ్యాన్లు ప్రధాన రహదారి గుండా తిరుగుతున్నాయని చెత్త బండ్లకు చెత్తను అందించి సహకరించాలని ఆయన కోరారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధిస్తామని ముఖ్యంగా సింగిల్ యూస్ కవర్లను వాడొద్దని పలువురు షాప్ యజమానులకు సూచించారు. పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి పట్టణాన్ని రాష్ట్రంలోనే మళ్లీ మొదటి స్థానంలో నిలపాలని ఆయన కోరారు.

సర్ దరఖాస్తులను పరిశీలించిన కమిషనర్..

పట్టణంలో బిఎల్వోలు నిర్వహిస్తున్న సర్ దరఖాస్తుల ను మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి పరిశీలించారు. ప్రతి ఒక్కరూ జులై 24వ తేదీ లోపు సర్ ఫారంలను పూర్తిస్థాయిలో నింపి స్థానిక బిఎల్ఓ లకు అందించాలని తెలిపారు. మీకేమైనా సందేహాలు ఉంటే బి ఎల్ ఓ ల దృష్టికి తీసుకెళ్తే సమస్యను పరిష్కరిస్తారని అంతేకాకుండా మున్సిపల్ కౌన్సిలర్లు సైతం హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్ల కు సర్ పై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఓటు హక్కు విలువైనదని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా దరఖాస్తు ఫారం నింపి తిరిగి బిఎల్ఓ లకు అందించాలని సూచించారు.

తయారీ రంగంలో తెలంగాణకు

ప్రపంచ గుర్తింపు


జర్మనీ ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ



మంథని, జూలై 10(సింగిడి): తయారీ రంగంలో తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోంది. పెట్టుబడులకు అనుకూలమైన పారిశ్రామిక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులతో రాష్ట్రం గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఎదుగుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. జర్మనీ బవేరియా రాష్ట్ర వైస్ మంత్రి టోబియాస్ గోత్‌హార్ట్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన తెలంగాణలోని పెట్టుబడి అవకాశాలను వివరించారు.లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్, డిఫెన్స్, సెమీకండక్టర్లు, అడ్వాన్స్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లీన్ ఎనర్జీ, డిజిటల్ హెల్త్ తదితర రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. పెట్టుబడులతో పాటు సాంకేతికత, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కూడా తెలంగాణ--జర్మనీ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి వెల్లడించారు. సమావేశంలో జర్మనీ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్, హైదరాబాద్ గౌరవ కాన్సుల్ అమితా దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

గంగాధరలో బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం

పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయిలో కార్యాచరణపై నాయకులకు దిశానిర్దేశం



కరీంనగర్ , జూలై 10(సింగిడి): చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని గంగాధర మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి బండారి శాంతకుమార్ హాజరై పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, చొప్పదండి మాజీ శాసనసభ్యురాలు బొడిగ శోభ, కార్పొరేటర్లు, సర్పంచులు, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జమ్మికుంటలో మినీ ప్రైవేట్ థియేటర్ ప్రారంభం

- చిన్న చిన్న వేడుకలకు అరుదైన ప్రదేశం
- నిర్వాహకులను అభినందించిన మున్సిపల్ చైర్మన్



జమ్మికుంట, జూలై 10 (సింగిడి): జమ్మికుంట పట్టణంలో వాసవి మినీ ప్రైవేట్ థియేటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పుట్టినరోజు వేడుకలు పెళ్లిరోజు వేడుకలకు ఈ మినీ థియేటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఇలాంటి వినూత్న ఆలోచనతో జమ్మికుంటలో ఏర్పాటు చేయడం శుభ సూచకమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కొండూరు కాంప్లెక్స్‌లో వాసవి మినీ థియేటర్ ను మున్సిపల్ చైర్మన్ ప్రారంభించార థియేటర్‌ను ప్రారంభించి నిర్వాహకులు యాద శ్రీధర్, అనంతుల సురేష్,తంగళ్ళపల్లి శ్యామ్ కిషోర్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

పుట్టినరోజు వివాహ వేడుకలు

కుటుంబ వేడుకలు, స్నేహితుల ప్రత్యేక సమావేశాలు వంటి కార్యక్రమాలను ప్రైవేట్ వాతావరణంలో నిర్వహించుకునేందుకు ఈ థియేటర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చందా రాజు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లెంకలపల్లి శరత్ కుమార్, ప్రముఖ వ్యాపారి బచ్చు భాస్కర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

Singidi శనివారం 11-7-2026



తగ్గేదేలే...

కొండెక్కిన కోడి మాంసం ధర

గుడ్డు రేటు పైపైకే.. చికెన్ కిలో రూ.350

ఖంగుతుంటున్న చికెన్ ప్రియులు

భగ్గుమంటున్న కూరగాయలు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (సింగిడి): ఏం కొనేటట్టు లేదు..ఏం తినేటట్టు లేదు నాగులో నాగన్న అన్నట్లుగా ఇటు కూరగాయాలు అటు చికెన్ ధరలు భగ్గుమంటున్నాయి. ఇటీవలి కాలంలో చికెన్‌తో పాటు గుడ్డు ధరలు పుష్ప సినిమా తరహాలో తగ్గెదేలే అంటున్నాయి. ప్రస్తుతం వర్షాకాలం పంటల సాగుకాలం కావడంతో ఎక్కువగా రైతులు కోడి, మేకలతో మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో కోడితో పాటు చికెన్ ధరలు ఆకాశన్నంటడంతో ఇటురైతులు, ఆటు సామాన్యులు ధరలు చూసి ఖంగు తింటున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా భగ్గుమంటున్న ధరలు...

రాష్ట్రంలో చికెన్ ధరలు భగ్గుమంటున్నాయి. హైదరాబాద్ లాంటి నగరాల్లో కిలో స్కిన్ లెస్ చికెన్ రూ 350 నుంచి 360 వరకు, బోన్ లెస్ చికెన్ రూ" 640 వరకు అమ్ముతున్నారు. ఎండాకాలంలో రూ 300 వరకు పలికిన చికెన్ ధరలు వర్షాలు పడ్డాక తగ్గుతాయని భావించినప్పటికి పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా మారింది.

వానాకాలంలో తగ్గుముఖం పట్టాల్సి ఉండగా...

సాధారణంగా వాన కాలంలో చికెన్ ధరలు తగ్గుతుంటాయి. కానీ ఈసారి మాత్రం అందుకు బిన్నంగా రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సైతం రూ.300ల వరకు చికెన్ ధర పలుకుతుంది. నిత్యం చికెన్ తినడం అలవాటుగా ఉన్న కుటుంబాలు ధరలు చూసి జంకుతున్నారు. రోజురోజుకు పెరుగుతున్న చికెన్ ధరలు చికెన్ ప్రియులకు నిరాశే మిగుల్చుతున్నాయి.

పైపైకి పోతున్న గుడ్డు ధర...

నెల రోజుల క్రితం వరకు రూ.5.50నుంచి రూ.6లు ఉన్న కోడి గుడ్డు దర ప్రస్తుతం రూ.8లకు చేరింది. రాబోయే రోజుల్లో మరింత పెరిగి పది రూపాయలు అయ్యే అవకాశాలు ఉన్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. చికెన్ దరలు పెరిగిపోవడంతో కనీసం గుడ్డుతోనైన ఒడ్డెక్కించుకుందామనుకుంటే వాటి ధర సైతం పెరిగిపోవడంతో గుడ్డు వైపు చూసేందుకు భయపడుతున్నారు. దీంతో ప్రతిరోజూ గుడ్డు వినియోగించే కుటుంబాలు ఖర్చు ను తగ్గించుకునే పరిస్థితి ఎదుర్కొంటున్నాయి.వేసవి కాలం తర్వాత కోళ్ల ఉత్పత్తి తగ్గడం, పౌల్ట్రీ ఫీడ్ ధరలు పెరగడం, మార్కెట్ లో సరఫరా తగ్గిపో వడం ధరల పెరుగు దలకు ప్రధాన కార ణాలుగా వ్యాపారులు చెబుతున్నారు.

ధరలు మరింత పెరిగే అవకాశం..

హోటళ్లు, రెస్టారెంట్లు, శుభకార్యాల సీజన్ కారణంగా డిమాండ్ పెరగడంతో కూడా ధరలు మరింత ఎగబాకుతున్నాయని అంటున్నారు. మార్కెట్‌లో కొంత మంది వ్యాపారుల ఆధిపత్యం కూడా ధరలపై ప్రభావం చూపుతోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో చికెన్, గుడ్ల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో ముక్కలేనిదే ముద్ద దిగదనే చికెన్ ప్రియులకు మాత్రం నిరాశ తప్పేలా లేదు.

అధికారుల నిర్లక్ష్యం.. స్కూల్ మూత

విద్యార్థులు లేరా.. అవగాహన కల్పించలేదా?

మూతపడుతున్న పాఠశాల

ప్రభుత్వ విద్యను కాపాడేది ఎవరు? గడ్డంపల్లి స్కూల్ దుస్థితి

స్కూల్‌ను కాపాడాలని గ్రామస్తుల విజ్ఞప్తి



గోదావరిఖని, జూలై 10(సింగిడి): రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, ఆంగ్ల మాధ్యమం వంటి అనేక సంస్కరణలు అమలు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొన్ని ప్రభుత్వ పాఠశాలలు మూతపడే పరిస్థితి నెలకొంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిల్ల గ్రామపంచాయతీ పరిధిలోని గడ్డంపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో పాఠశాల మూసివేత దిశగా సాగుతోంది. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, విద్యార్థుల నమోదును పెంచాల్సిన ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఒక్కరిద్దరు విద్యార్థులను కూడా సమీప గ్రామ ప్రభుత్వ పాఠశాలకు తరలిస్తున్నారని, దీంతో గడ్డంపల్లి పాఠశాల పూర్తిగా మూతపడే పరిస్థితి ఏర్పడిందని వారు చెబుతున్నారు. కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలలు వినియోగంలో లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొంటున్నారు. గ్రామాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి, ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రుల్లో విశ్వాసం పెంపొందించి, గడ్డంపల్లి ప్రభుత్వ పాఠశాలను కొనసాగించేలా విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పిల్లలు లేకనే స్కూల్ మూసేశాం..

గడ్డంపల్లి లోని పిల్లలంతా ప్రైవేట్ స్కూల్ కి వెళ్తున్నారు.
ప్రభుత్వ విద్యపై మా సిబ్బంది వెళ్లి తల్లిదండ్రులకు పిల్లలు అవగాహన చేసిన కూడా పంపియడం లేదు ఏమి చేసేది లేక పాఠశాల మూసేశాం.
కొమురయ్య ,మండల విద్యాధికారి రామగిరి..

నగరంలో జీఎస్ఆర్ వస్త్ర దుకాణం ప్రారంభం

ప్రారంభోత్సవం సందర్భంగా వినియోగదారులకు ప్రత్యేక వెండి నాణేల ఆఫర్లు

వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి,

కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ కోలగాని శ్రీనివాస్




కరీంనగర్, జూలై10(సింగిడి): జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన జీఎస్ఆర్ వస్త్ర దుకాణాన్ని శుక్రవారం మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ, పవన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ, జీఎస్ఆర్ వస్త్ర దుకాణం వినియోగదారుల ఆదరణతో విజయవంతంగా కొనసాగి, భవిష్యత్తులో మరిన్ని శాఖలను విస్తరించాలని ఆకాంక్షించారు. దుకాణ యజమాని మాట్లాడుతూ, ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. రూ.10 వేల విలువైన కొనుగోళ్లపై 5 గ్రాముల వెండి నాణెం, రూ.5 వేల కొనుగోళ్లపై 2 గ్రాముల వెండి నాణెట్లన్ని ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ఈ ఆఫర్ పరిమిత కాలం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జీఎస్ఆర్ షాపు డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా

డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించండి

● జిల్లా కలెక్టర్
ఆదర్శ్ సురభి పిలుపు

వనపర్తి ప్రతినిధి, జూలై 10 (సింగిడి): వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమాన్ని ప్రజలందరి భాగస్వామ్యంతో పక్కాగా నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ వనపర్తి పట్టణంలోని 26వ వార్డు (టీచర్స్ కాలనీ)లో నిర్వహించిన డ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలకు పరిశుభ్రత, దోమల నివారణ, నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జ్వరాల నివారణపై అవగాహన కల్పిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. వర్షాకాలంలో ఫీవర్ సర్వేలను వేగవంతంగా నిర్వహించి జ్వరం లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలు, కాలనీల్లో పారిశుధ్య నిర్వహణ, చెత్త తొలగింపు, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. దోమలు వ్యాప్తి చెందకుండా యాంటీ లార్వా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలకు అన్ని రకాలుగా పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం అక్కడే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై బూత్ లెవల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా అర్హులైన ప్రతి ఓటరును నమోదు చేయడంతో పాటు, మరణించిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించి సంబంధిత రికార్డులను సకాలంలో సేకరించి సమర్పించాలని బూత్ లెవల్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఓటరు జాబితా పూర్తిస్థాయిలో ఖచ్చితత్వంతో ఉండేలా ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు. ఓటర్ల వద్దకు వెళ్లి ఫారం పూరించడం రాని వారికి స్వయంగా నింపడంపై అవగాహన కల్పించాలన్నారు. పూరించిన ఫారంలను వేగంగా సేకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర వైద్యశాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ఆరోగ్య సిబ్బంది, బూత్ లెవల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



నేరాల నియంత్రణ, ప్రజల భద్రతను

మరింత బలోపేతం చేయాలి





చెంగోముల్ పోలిస్టేషన్‌ను తనిఖి చేసిన చార్మినార్ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్

వికారాబాద్, జూలై 10(సింగిడి): జిల్లా పరిధిలోని చెంగోముల్ పోలీస్ స్టేషన్, పరిగి సర్కిల్ కార్యాలయాన్ని శుక్రవారం చార్మినార్ జోన్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్ తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించారు. జిల్లాలోని చెంగోముల్ పోలీస్ స్టేషన్‌తో పాటు పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ స్నేహ మెహ్రో, ఐపీఎస్ డీఐజీకి ఘన స్వాగతం పలికారు. తనిఖీల సందర్భంగా పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, మాల్ఖానా, ఆయుధాగారం, వివిధ శాఖల పనితీరు, సిబ్బంది టర్న్‌అవుట్, క్రమశిక్షణ, యూనిఫాం నిర్వహణను కూలంకషంగా పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి విధి నిర్వహణ, సంక్షేమం, పనితీరుపై వివరాలు తెలుసుకున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెంగోముల్ పోలీస్ స్టేషన్, పరిగి సర్కిల్ కార్యాలయ ఆవరణల్లో మొక్కలు డీఐజీ మొక్కలు నాటారు. వికారాబాద్ రక్షణ నేత్రం కార్యక్రమంలో భాగంగా పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో 110 కెమెరాలు మరియు చెంగో ముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 61 కెమెరాలు మొత్తం 171 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లలోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ల పనితీరును పరిశీలించి, సీసీటీవీ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించి నేరాల నియంత్రణ, ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన, జవాబుదారీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించడం ప్రతి పోలీస్ అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసింగ్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని, ముఖ్యంగాసీ సీ టీ ఎన్ 2.0, ఈ డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ దర్యాప్తు, సోషల్ మీడియా మానిటరింగ్ వంటి అంశాల్లో ప్రతి పోలీస్ అధికారి నైపుణ్యం పెంపొందించుకోవాలని ఆదేశించారు.

పెండింగ్ కేసులను సకాలంలో పూర్తి చేయడంతో పాటు నేరస్తుల కంటే ఒక అడుగు ముందుండే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు.అదేవిధంగా డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని, మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను వేగంగా పరిష్కరించే విధంగా సేవలందించాలని సూచించారు. ఇటీవల కాలంలో ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు, రివార్డులు అందుకున్న పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా డీ ఐ జీ అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరింత సమర్థవంతంగా పనిచేసి జిల్లా పోలీస్ శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు. అనంతరం వికారాబాద్ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వార్షిక తనిఖీల ముగింపు పరేడ్లో డీఐజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసుల క్రమశిక్షణ, సమన్వయం, పరేడ్ నిర్వహణను పరిశీలించిన ఆయన, వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రో, ఐపీఎస్ నాయకత్వంలో జిల్లా పోలీస్ శాఖ అత్యంత క్రమశిక్షణతో, సమర్థవంతంగా పనిచేస్తోందని ప్రశంసించారు. పరేడ్‌లో పాల్గొన్న అన్ని ప్లాటూన్లు అత్యుత్తమ టర్న్‌అవుట్, క్రమశిక్షణను ప్రదర్శించాయని, ముఖ్యంగా పరేడ్ కమాండర్ నాగరాజు సమర్థవంతంగా పరేడ్‌ను నిర్వహించారని అభినందించారు. అలాగే అన్ని ప్లాటూన్లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచాయని, ముఖ్యంగా మహిళా పోలీస్ అధికారుల ప్లాటూన్ అత్యంత క్రమశిక్షణతో, అద్భుతంగా పరేడ్ నిర్వహించి ప్రత్యేక ప్రశంసలు అందుకుందని డీఐజీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ స్నేహ మెహ్రో, ఐపీఎస్ కృతజ్ఞతా ప్రసంగం చేస్తూ, వార్షిక తనిఖీల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖకు విలువైన మార్గదర్శకాలు, సూచనలు అందించిన చార్మినార్ జోన్ గౌరవ డీఐజీ శ్రీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్ కృతజ్ఞతలు తెలిపారు. డీఐజీ సూచించిన ప్రతి అంశాన్ని జిల్లా పోలీస్ శాఖలో సమర్థవంతంగా అమలు చేస్తామని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రజలకు మరింత పారదర్శకమైన, సమర్థవంతమైన పోలీస్ సేవలను అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ రాజేశ్ మీనా ఐ పి ఎస్ గారు , జిల్లా డిసిఆర్‌బి డిఎస్‌పి జానయ్య, డిటిసి డిఎస్‌పి శ్రీనివాస్, వికారాబాద్ డిఎస్‌పి అంజయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ గారు, డీ ఏ ఆర్ డిఎస్‌పి వీరేశ్ అధికారులు ,ఇన్స్పెక్టర్ లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు,ఆర్ఎస్ఐ లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లోగా 50 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

ఏఈఆర్‌వోలు పోలింగ్ స్టేషన్ వారీగా ప్రతిరోజూ సమీక్ష నిర్వహించాలి

ఎస్ఐఆర్ అమలులో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

ఓటర్లు పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే బీఎల్ఓలకు అందించాలి

బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి బీఎల్ఓలకు సహకరించాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి బ్యూరో, జూలై 10 (సింగిడి): ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను పూరించి వీలైనంత త్వరగా సంబంధిత బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓలు) అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఫారాల వివరాలను నిర్దేశిత గడువులోగా డిజిటలైజ్ చేయాల్సి ఉన్నందున ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శుక్రవారం కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో ఎస్ఐఆర్ అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాల వారీగా ఇప్పటివరకు సాధించిన పురోగతిని తెలుసుకొని, గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, వాటి వివరాల డిజిటలైజేషన్‌లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న ఏఈఆర్‌వోలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పురోగతి చూపని అధికారులపై ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యంగా తీసుకోరాదని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలని స్పష్టం చేశారు. గడువు సమీపిస్తున్న నేపథ్యంలో శని, ఆదివారాలు కూడా ప్రత్యేకంగా పనిచేసి, వచ్చే సోమవారం నాటికి 50 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి బీఎల్ఓకు రోజువారీ లక్ష్యాన్ని నిర్దేశించాలని, ఏఈఆర్‌వోలు, ఈఆర్‌వోలు పోలింగ్ స్టేషన్ వారీగా ప్రతిరోజూ సమీక్ష నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి బీఎల్ఓ లను మానిటరింగ్ చేయాలని సూచించారు. ఓటర్ల నుంచి అందిన ఎన్యూమరేషన్ ఫారాలను ఆలస్యం చేయకుండా వెంటనే డిజిటలైజ్ చేసి రోజువారీ ప్రగతి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. బీఎల్ఓలకు సహకారం అందించేలా వీఓఏలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, అవసరమైన ఇతర సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలను సరైన విధంగా పూరించడంలో ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని తెలిపారు. అదేవిధంగా, బూత్ లెవల్ ఏజెంట్లు కూడా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ బీఎల్ఓలకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఓటర్లు పూరించిన ఫారాలను సకాలంలో బీఎల్ఓలకు అందేలా సమన్వయం చేయాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సంగీత, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ఆలేరు పిఎసిఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

● రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలి
● ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆలేరు, జూలై 10(సింగిడి): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పాక్స్) నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాజరై నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జనగాం ఉపేందర్ రెడ్డితో పాటు నూతన పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ రైతాంగానికి సహకార సంఘాలు వెన్నెముకగా నిలుస్తున్నాయని, రైతులకు అందే సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని సూచించారు. వ్యవసాయ రుణాలు, ఎరువులు, విత్తనాల పంపిణీ, ధాన్యం కొనుగోలు, రైతు సేవా కార్యక్రమాలను ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిర్వహించాలని అన్నారు. రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి సభ్యుడు నిబద్ధతతో పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి రైతుకు చేరేలా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. రైతుల ఆర్థికాభివృద్ధికి సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో సహకార సంఘాల సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. నూతన పాలకవర్గం రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వేగంగా పరిష్కరించే దిశగా పనిచేయాలని, రైతులకు నాణ్యమైన సేవలు అందించడమే తమ ప్రధాన బాధ్యతగా భావించాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సహకార శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, గ్రూజూ సభ్యులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమం అనంతరం నూతన పాలకవర్గ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జ్ఞాపక చిత్రాలు దిగారు.



అతివ Athiva

Singidi శనివారం 11-7-2026

ఓట్స్ వర్సెస్ మ్యూస్లీ

బ్రేక్‌ఫాస్ట్‌లో ఏది తింటే బరువు త్వరగా తగ్గుతారు?

ఓట్స్ అనేవి నేరుగా ధాన్యం నుండి సేకరించినవి. వీటిని రోల్డ్ ఓట్స్, స్టీల్-కట్ ఓట్స్ లేదా ఇన్‌స్టంట్ ఓట్స్ అని పిలుస్తారు. వీటిలో గ్లూటెన్ ఉండదు. పీచు పదార్థం పుష్కలంగా ఉంటుంది. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. శరీరంలోని చెడు కొవ్వును తగ్గిస్తాయి. షుగర్ ఉన్నవారికి ఇది ఒక అద్భుతమైన ఆహారం. వీటిని పాలు లేదా నీటిలో ఉడికించి, పండ్లు లేదా కూరగాయలు కలిపి ఉప్మా లాగా కూడా చేసుకోవచ్చు.





ఓట్స్: ఓట్స్ అనేవి ప్రాసెస్ చేయబడిన తృణధాన్యాలు, వీటిని సాధారణంగా పాలు లేదా నీటితో ఉడికించి తింటారు. ఇవి ఫైబర్ (ముఖ్యంగా బీటా-గ్లూకాన్) కు మంచి వనరు. మరోవైపు, మ్యూస్లీ అనేది ఓట్స్, ఇతర ధాన్యాలు, ఎండిన పండ్లు (ణతీఏ టతీబఱ్ం), విత్తనాలు, గింజల మిశ్రమం. దీనిని ఉడికించాల్సిన అవసరం లేదు, నేరుగా పాలు లేదా పెరుగుతో కలిపి తీసుకోవచ్చు.

మ్యూస్లీ: మ్యూస్లీ అనేది సిద్ధంగా ఉన్న అల్పాహారం (=మ్ఘుఎఒ-శీ-మ్ఘ్). ఇందులో ఓట్స్‌తో పాటు మొక్కజొన్న రేకులు (జశీతీఅ టఙ్ర్ఘుఎఒం), బాదం, కిస్మిస్, సన్ ఫ్లవర్ సీడ్స్ వంటివి కలిసి ఉంటాయి. ఇందులో



ఓట్స్, మ్యూస్లీ రెండూ ఆరోగ్యకరమైన అల్పాహార ఎంపికలే. ఏది ఎంచుకున్నా అందులో పంచదారకు బదులుగా తేనె లేదా ఖర్జూరాలు వాడటం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపు అవుతాయి. కానీ, వాటిలో ఒకటి ఎంచుకోవాల్సి వస్తే, ఓట్స్‌నే ఎంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మ్యూస్లీలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. మ్యూస్లీతో పోలిస్తే ఓట్స్‌లో చక్కెర లేకపోవడం వల్ల కూడా కేలరీల సంఖ్య అదుపులో ఉంటుంది. బరువు తగ్గించుకోవడానికి ఎంచుకుంటే, ఓట్స్ ఒక మంచి ఎంపిక అవుతుంది.

రకరకాల గింజలు ఉండటం వల్ల మినరల్స్, విటమిన్లు ఎక్కువగా అందుతాయి. దీనిని ఉడికించాల్సిన పనిలేదు కాబట్టి సమయం ఆదా అవుతుంది. మార్కెట్లో లభించే ఫ్లేవర్డ్ మ్యూస్లీలో చక్కెర, ప్రిజర్వేటివ్‌లు ఎక్కువగా ఉంటాయి. కొనే ముందు ప్యాకెట్ వెనుక ఉన్న వివరాలను గమనించాలి.

ఏది బెస్ట్?: మీరు బరువు తగ్గాలని చూస్తుంటే, అదనపు చక్కెర లేని ప్లెయిన్ ఓట్స్ ఉత్తమ ఎంపిక. ఎందుకంటే ఇందులో క్యాలరీలు తక్కువగా ఉండి, ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తాయి. ఒకవేళ మీరు వ్యాయామం చేసేవారైతే, తక్షణ శక్తి (×అర్ఘ్ఱ్ ఙుఅవతీస్రఅ) కావాలనుకుంటే, పోషకాలు నిండిన మ్యూస్లీని ఎంచుకోవచ్చు.

కోడి లివర్ మసాలా కర్రీ

ఇలా వండితే తినరా మైమరిచి..!



కావాల్సిన పదార్థాలు : పావు కిలో కోడి లివర్, 4 ఉల్లిపాయలు, మూడు టమాటాలు, నాలుగు పచ్చిమిర్చి, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, ఒకటిన్నర స్పూన్ కారం, అర టీ స్పూన్ పసుపు, ఒక టేబుల్ ధనియాల పౌడర్, అర టీ స్పూన్ గరం మసాలా పౌడర్, రుచికి సరిపడా ఉప్పు, కరివేపాకు ఆకులు, అర కట్ట కొత్తిమీర, అర కప్పు నూనెను తీసుకోవాలి.

ముందుగా కోడి లివర్‌ను తీసుకుని బాగా శుభ్రం చేసుకుని చిన్న ముక్కలుగా చేసుకుని ప్లేట్ లో పక్కన పెట్టుకోవాలి. పాన్‌లో ఆయిల్ వేసి కరివేపాకు ఆకులు , కట్ చేసిన పచ్చిమిర్చిని వేసి బాగా వేయించాలి.
ఆ తర్వాత ఉల్లిపాయలు ముక్కలు వేసి వేసి గోల్డ్ రంగులోకి మారే వరకు బాగా వేయించాలి. ఇప్పుడు ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి, టమాటా ముక్కలు వేసి మెత్తగా అయ్యే వరకు వాటిని బాగా ఉడికించాలి.

ఆ తర్వాత దానిలో కారం, అర టీ స్పూన్ పసుపు, ఒక టేబుల్ స్పూన్ ధనియాల పొడి, రుచికి సరిపడా ఉప్పు వేసి వాటిని బాగా కలపాలి. మీరు మసాలా పొడులు వేసేటప్పుడు కొంచం తగ్గించి వేసుకోవాలి.

ముందుగా రెడీ చేసి పెట్టుకున్న కోడి లివర్ ముక్కలు వేసి కలిపి పది నిమిషాల పాటు బాగా ఉడికించాలి. చివర్లో గరం మసాలా పొడి , అర కట్ట కొత్తిమీర వేసి స్టవ్ ఆఫ్ చేసి దించేయడమే. ఈ టేస్టీ కర్రీని వేడి వేడి అన్నం లేదా రోటీలతో తింటే రుచి అద్భుతంగా ఉంటుంది.

చికెన్, మటన్‌ను మైమరిపించే

పచ్చి బొప్పాయి కూర.. .. ఇలా చేస్తే ఇంటిల్లిపాదీ ఫిదా

కావాల్సిన పదార్థాలు :
అర కిలో పచ్చి బొప్పాయి ముక్కలు, రెండు పెద్ద ఉల్లిపాయ, నాలుగు పచ్చిమిర్చి, రెండు పెద్ద టమాటోలు, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్టు, రెండు టేబుల్ స్పూన్లు నెయ్యి, రెండు టేబుల్ స్పూన్లు కారం, ఒక టేబుల్ స్పూన్ ధనియాల పొడి, అర టీ స్పూన్ జీలకర్ర, రుచికి సరిపడా ఉప్పు, అర కట్ట కొత్తిమీర.

ముందుగా పచ్చి బొప్పాయి ముక్కలను సిద్ధం చేసుకోవాలి: పచ్చి బొప్పాయి నీటితో రెండు సార్లు బాగా కడిగి వాటిని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి ఒక ప్లేట్ లోకి తీసుకోవాలి.



ముక్కలు పెద్దగా అస్సలు కట్ చేయకండి. ఉడకడానికి చాలా సమయం పడుతుంది. ఇప్పుడు గ్యాస్ వెలిగించి ఒక పాన్‌లో నూనె వేసి, అది వేడయ్యాక దానిలో జీలకర్ర వేసి బాగా వేయించుకోవాలి. కొద్ది సేపటి తర్వాత ఉల్లిపాయ ముక్కలు, కట్ చేసిన పచ్చిమిర్చి, ఒక టేబుల్ అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి మీడియం మంటపై బాగా వేయించుకోవాలి. ఉల్లిపాయలు రంగు మారే వరకు పొయ్యి మీదే ఉంచండి.

ఉల్లిపాయలు బాగా మగ్గిన తర్వాత టమాటో ముక్కలు, ఒక టేబుల్ స్పూన్ ధనియాల పొడి, రెండు టేబుల్ స్పూన్స్ కారం , రుచికి సరిపడా ఉప్పు వేసి మిక్స్ అయ్యేలా కలుపుకోవాలి. టమాటోలు ఉడికే వరకు పొయ్యి మీదే ఉంచాలి.



చివర్లో ముందుగా రెడీ చేసి పెట్టుకున్న పచ్చి బొప్పాయి ముక్కలు వేసి బాగా ఉడికే వరికి స్టవ్ మీదే ఉంచాలి. ఇవి మరి మెత్తగా అయ్యే వరకు ఉంచకూడదు. దించే ముందు కొద్దిగా కొత్తిమీర వేసి అన్నంలో తినడమే.

సమ్మర్‌లో పెరుగు పుల్లగా అవుతోందా?

ఈ సూపర్ ఐడియాస్‌తో వాటికి చెక్ పెట్టేయండి

భారతీయ భోజనంలో పెరుగు లేనిదే ముద్ద దిగదు. ముఖ్యంగా ఎండాకాలంలో చల్లటి పెరుగు లేదా మజ్జిగ శరీరానికి ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయి. అయితే, వేసవిలో గృహిణులకు ఎదురయ్యే ప్రధాన సమస్య.. తోడు పెట్టిన పెరుగు అతి త్వరగా పులిసిపోవడం. రాత్రి పూట తోడు పెట్టిన పెరుగు ఉదయానికల్లా విపరీతమైన పులుపుతో, గట్టి వాసనతో ఉండటం మనం చూస్తుంటాం. దీనికి కారణం పెరిగిన ఉష్ణోగ్రతల వల్ల బాక్టీరియా వేగంగా వృద్ధి చెందడమే. మరి వేసవిలో కూడా పెరుగును తాజాగా, తియ్యగా ఉంచుకోవడానికి కొన్ని చిట్కాలు ఇప్పుడు తెలుసుకుందాం.



చాలామంది అన్ని కాలాల్లోనూ ఒకే పరిమాణంలో తోడు వేస్తుంటారు. కానీ వేసవిలో అర లీటర్ పాలకు అర టీస్పూన్ తోడు వేస్తే సరిపోతుంది. ఎక్కువ తోడు వేయడం వల్ల బాక్టీరియా వేగంగా విస్తరించి పెరుగును వెంటనే పులిసేలా చేస్తుంది.

పెరుగు తోడుకున్న వెంటనే దానిని గది ఉష్ణోగ్రత వద్ద ఉంచకూడదు. పెరుగు గడ్డ కట్టినట్లు అనిపించగానే వెంటనే ఫ్రిజ్‌లో పెట్టాలి. పెరుగు సెట్ అయ్యాక కూడా బయటే ఉంచితే, పులుపు ఎక్కడం ఆగిపోదు. ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఆ ప్రక్రియ మందగిస్తుంది.



కిచెన్‌లో స్టౌ దగ్గర లేదా ఎండ తగిలే చోట పెరుగును తోడు పెట్టకూడదు. సాధ్యమైనంత వరకు చల్లగా ఉండే మూలలో లేదా నీడ ఉన్న ప్రదేశంలో ఉంచాలి. అవసరమైతే ఇన్సులేటెడ్ క్యాస్రోల్ వాడటం వల్ల ఉష్ణోగ్రత సమతుల్యంగా ఉంటుంది.

పెరుగు తోడు పెట్టడానికి స్టీల్ పాత్రల కంటే మట్టి పాత్రలు అత్యంత ఉత్తమం. మట్టి పాత్రలు సహజంగానే అదనపు తేమను పీల్చుకుంటాయి. దీనివల్ల పెరుగు గడ్డలాగా ఉండటమే కాకుండా, ఎక్కువ సేపు చల్లగా, తియ్యగా ఉంటుంది.

పెరుగును తీయడానికి ఎప్పుడూ తడి లేని, శుభ్రమైన స్పూన్‌ను మాత్రమే వాడాలి. వాడిన తర్వాత పాత్రపై మూత సరిగ్గా ఉంచాలి. పెరుగును వాడుకున్న వెంటనే మళ్ళీ ఫ్రిజ్‌లో పెట్టడం మర్చిపోకూడదు.

పెరుగు పులవకుండా ఉండాలంటే కేవలం ఉష్ణోగ్రతను నియంత్రిస్తే చాలు. మైన పేర్కొన్న చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే, ఈ మండు వేసవిలో కూడా మీరు ప్రతిరోజూ తాజాగా, తియ్యగా ఉండే గడ్డ పెరుగును ఆస్వాదించవచ్చు.

ఇక బాదుడే.. బాదుడు..

ఫుడ్ ప్రియులకు భారీ షాక్

ఇవ్వబోతున్న జోమాటో..!

మీరు కూడా ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ అయిన జొమాటో నుండి ఫుడ్ ఆర్డర్ చేస్తే మీకు కూడా ఒక పెద్ద షాక్ తగలబోతోంది. ఆ కంపెనీ ప్లాట్‌ఫామ్ ఫీజును పెంచాలని నిర్ణయించింది. అలాగే ఈ నిర్ణయం మీ జేబుపై భారం మోపుతుంది. జొమాటోలో అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం..

వినియోగదారుల నుండి వసూలు చేసే ప్లాట్‌ఫామ్ ఫీజును ఇప్పుడు రూ. 2.40 పెంచారు. ఈ పెంపు ప్రతి ఆర్డర్‌పై వర్తిస్తుంది. అంటే మీరు రోజుకు ఒకసారి ఫుడ్ ఆర్డర్ చేసినా లేదా 10 సార్లు చేసినా ప్రతిసారీ ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది. జీఎస్టీ అమలుకు ముందు ప్రతి ఆర్డర్‌పై రూ. 12.50 వసూలు చేసేవారు. కానీ ఇప్పుడు ఈ ఛార్జీని రూ. 14.90కి పెంచారు.



గత పెంపు సెప్టెంబర్ 2025లో జరిగింది. పన్నును జోడించిన తర్వాత జొమాటో పోటీదారు అయిన స్విగ్గీ, ప్రస్తుతం ప్రతి ఆర్డర్‌పై రూ. 14.99 ప్లాట్‌ఫామ్ ఫీజును వసూలు చేస్తోంది. ఈ రెండు కంపెనీలు ఒకే విధమైన ధరల విధానాలను అనుసరిస్తున్నాయి.

రాపిడో ఫుడ్ డెలివరీ వ్యాపారంలోకి..

ఫుడ్ డెలివరీ రంగంలో పోటీ కొత్త పరిణామాలకు దారితీస్తున్న తరుణంలో ఈ కొత్త పెంపు చోటుచేసుకుంది. అర్బన్ మొబిలిటీ స్టార్టప్ అయిన రాపిడో ఇటీవల బెంగళూరులో 'ఓన్లీ' అనే తన ఫుడ్ డెలివరీ సర్వీస్‌ను ప్రారంభించింది. డెలివరీ ఫీజుకు మించి కస్టమర్ల నుండి గానీ, రెస్టారెంట్ల నుండి గానీ ఎలాంటి అదనపు రుసుములను వసూలు చేయబోమని ఆ కంపెనీ స్పష్టం చేసింది. ఫుడ్ డెలివరీ ఆర్డర్లకు జోడిస్తున్న అనేక ఛార్జీల గురించి కస్టమర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో రాపిడో తీసుకున్న ఈ చర్య ఇప్పటికే ఉన్న సంస్థలపై కొంత ఒత్తిడిని పెంచవచ్చు.

వినియోగదారులపై ప్రభావం: పెరుగుతున్న ముడి చమురు ధరల నేపథ్యంలో ప్లాట్‌ఫారమ్ ఫీజులు పెరిగాయి. అధిక ఇంధన ధరలు డెలివరీ కార్యకలాపాలపై ప్రభావం చూపి, ప్లాట్‌ఫారమ్‌లోని రెస్టారెంట్లు, డెలివరీ భాగస్వాములను ప్రభావితం చేయవచ్చు. ఫుడ్ డెలివరీ రంగంలో పోటీ పెరుగుతున్నప్పటికీ, వినియోగదారులకు ఈ మార్పు వల్ల ప్రతి ఆర్డర్‌కు ఎక్కువ చెల్లించాల్సి వస్తుంది.





ఆరంభ లాభాలు

ఆవిరి..

ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి విలువ

హెచ్ఆర్ఏ మినహాయింపు పరిమితి పెంపు

హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న వారికి కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. ఇంటి అద్దెభత్యం మినహాయింపు పరిమితిని 50 శాతానికి పెంచింది. ఈ మేరకు ఆదాయపు పన్ను నిబంధనలు, 2026ను కేంద్రం శుక్రవారం నోటిఫై చేసింది. ఆరు దశాబ్దాల పాత ఆదాయపు పన్ను చట్టం-1961 స్థానంలో.. కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని ప్రభుత్వం అమల్లోకి తెస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఏప్రిల్ 1 నుంచి రాబోయే కొత్త నిబంధనలను నోటిఫై చేస్తూ గెజిట్ జారీ చేసింది.

గతంలో ముంబయి, కోల్‌కతా, దిల్లీ, చెన్నైలను మాత్రమే మెట్రో నగరాలుగా పరిగణించేవారు. ఆయా నగరాల్లో హెచ్ఆర్ఏ మినహాయింపు పరిమితి 50 శాతంగా ఉండేది. తాజాగా ఈ జాబితాలోకి హైదరాబాద్, బెంగళూరు, పుణె, అహ్మదాబాద్‌ను కూడా చేర్చారు. అంటే 8 నగరాల్లో నివసిస్తున్న ఉద్యోగులు తమ జీతంలో 50 శాతం వరకు హెచ్ఆర్ఏ కింద పన్ను





మినహాయింపు పొందొచ్చు. మిగిలిన వారికి యథాతథంగా 40 శాతం కొనసాగుతుంది. కొత్త ఆర్థిక సంవత్సరంలో అంటే 2027 జులైలో ఫ్లైల్ చేయబోయే రిటర్నుల సమయంలో ఇది వర్తిస్తుంది.

పాత పన్ను విధానంలో పన్నును తగ్గించుకోవడానికి ఈ మార్పు ఉపయోగపడుతుంది. కొత్త పన్ను విధానం ఎంచుకున్న వారు ఈ మినహాయింపు పొందలేరు. అలాగే, హెచ్ఆర్ఏ మినహాయింపు పొందాలంటే ఇకపై పన్ను చెల్లింపుదారులు తాము నివసిస్తున్న ఇంటి యజమానితో (ల్యాండ్‌లార్డ్) తమకు ఉన్న సంబంధాన్ని తప్పనిసరిగా వెల్లడించాల్సి ఉంటుంది. ఫారం 124లో ఆ వివరాలు నమోదు చేయాలి.

పార్లమెంట్ ఆగస్టు 12న కొత్త ఆదాయపు పన్ను బిల్లుకు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. సంక్లిష్టంగా ఉన్న ఆదాయపు చట్టాన్ని సులభతరం చేయడం దీని ఉద్దేశం. పాత ఆదాయపు పన్ను చట్టంలో 819 సెక్షన్లు ఉండగా.. కొత్త దాంట్లో 536కు కుదించారు. అలాగే చాప్టర్లను సైతం 47 నుంచి 23కు తగ్గించారు. పాత ఆదాయపు పన్ను చట్టంలో 5.12 లక్షల పదాలు ఉండగా దాన్ని.. దాదాపు సగానికి అంటే 2.6 లక్షలకే పరిమితం చేశారు. అదనంగా 39 కొత్త టేబుళ్లు 40 ఫార్మూలాలను జోడించారు.



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. నిన్నటి భారీ నష్టాల నుంచి కోలుకుని ఉదయం భారీ లాభాల్లో ట్రేడ్ అయిన సూచీలు.. ఆఖర్లో మళ్లీ అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. దీంతో స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి. అదే సమయంలో రూపాయి విలువ మరింత క్షీణించింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86 పైసలు క్షీణించి 93.75 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరింది.
సెన్సెక్స్ ఉదయం 74,559.38 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,207.24) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో దాదాపు వెయ్యి పాయింట్ల మేర లాభపడి 75,286.39 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మధ్యాహ్నం తర్వాత అమ్మకాల ఒత్తిడి ఎదురుకావడంతో సెన్సెక్స్ 325.72 పాయింట్ల లాభంతో 74,532.96 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 112.35 పాయింట్ల లాభంతో 23,114.50 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ట్రెంట్, రిలయన్స్ స్టాక్స్ లాభపడ్డాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బీఈఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండిగో స్టాక్స్ నష్టాలు చవిచూశాయి.
అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 110 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4665 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం 11-7-2026

బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తరించాలి

కొత్తపల్లిలో రెండు రోజుల శిక్షణ శిబిరంలో రాష్ట్ర నేతల పిలుపు

కరీంనగర్, (సింగిడి):బీజేపీ సిద్ధాంతాలు, భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని రాష్ట్ర శిక్షణ కమిటీ సభ్యుడు రంజిత్ మోహన్, రాష్ట్ర అధికార ప్రతినిధి పో రెడ్డి శ్రీధర్,నేత రాణి రుద్రమ పిలుపునిచ్చారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహా అభియాన్‌లో భాగంగా కొత్తపల్లి వెస్ట్, కొత్తపల్లి జోన్ , కొత్తపల్లి రూరల్ ప్రాంతాల పార్టీ శ్రేణుల కోసం2 రోజుల శిక్షణ శిబిరం స్థానిక తేజస్ డిఫెన్స్ జూనియర్ కళాశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నేతలు



మాట్లాడుతూ, బలమైన సిద్ధాంతాల ఆధారంగానే పార్టీ దేశవ్యాప్తంగా శక్తివంతమైన స్థాయికి చేరుకుందని పేర్కొన్నారు. బూత్ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాడాలని సూచించారు.శిబిరం ముగిసిన అనంతరం ఆదివారం పార్టీ కార్యకర్తలు ప్రధానమంత్రి మోదీ నిర్వహించిన 132వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు భాస సత్యనారాయణ రావు, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, గుజ్జ శ్రీనివాస్, కార్పొరేటర్ వాసాల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కర చారి, కొత్తపల్లి జోన్ అధ్యక్షుడు ముత్తునూరి హరీష్ రావు, వెస్ట్ జోన్ అధ్యక్షుడు జాడి బాల్ రెడ్డి, కొత్తపల్లి రూరల్ మండలాధ్యక్షుడు కుంట తిరుపతి తదితరులు పాల్గొన్నారు. అలాగే కార్పొరేటర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరయ్యారు.

జాతీయ ఉగాది పురస్కార అవార్డు అందుకున్న చిటికెన వేణు

జమ్మికుంట, (సింగిడి): తెలుగు వెలుగు జాతీయ ఉగాది సాహితి సాంస్కృతిక ఉత్సవాలలో భాగంగా జాతీయ ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం కరీంనగర్ లోని ఫిలిం భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళా రత్న తెలుగు వెలుగు ఉగాది సాహితి సాంస్కృతిక కార్యక్రమం చైర్మన్ యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు అందించారు.తెలుగు వెలుగు సాహితీ వేదిక ఉగాది పురస్కారాల్లోలి భాగంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, స్కూల్ అసిస్టెంట్ కి ఈ ప్రతిష్టాత్మక తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార అవార్డు ను అందించినట్లు వేణు ఒక ప్రకటనలో తెలిపారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట ఇల్లంతకుంట మండలాల్లో విద్యా రంగానికి, చేసిన సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక తెలుగు వెలుగు ఉగాది పురస్కారం నంది అవార్డు అందుకోవడం జరిగిందని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో సభాధ్యక్షులు గూట్ల రాజ మల్లయ్య , సామాజికవేత్త సహాయ సలహాదారు తెలుగు వెలుగు సాహితీ వేదిక గారు మరియు ముఖ్య అతిథులు శాంతి కృష్ణ ప్రపంచ ప్రఖ్యాత ఆచార్య గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత గారు పాల్గొన్నారు . తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార అవార్డు అందుకున్నటువంటి సిహెచ్. వేణు గారిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట ప్రధానోపాధ్యాయులు, తస్మిన్ సజ్జీమ్ ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్, దార సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు కే. జయప్రకాష్, కే. సత్యం, ఎం. సమిరెడ్డి, జి. అన్నపూర్ణ, ఏ. సురేష్, రామకృష్ణ, కే. శంకర్, రాధిక రాణి, ఎం. ఐలయ్య, డి. ఉమాదేవి, యు. లక్ష్మణాచారి, డి. పరమేష్, వనిత, స్రవంతి అభినందించారు.

కరీంనగర్‌లో జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

త్వరిత న్యాయం అందించడంలో లోక్ అదాలత్ కీలకం. 3758 కేసుల పరిష్కారం

పోలీసు కమిషనర్ గౌష్ ఆలం

కరీంనగర్, (సింగిడి):: కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరిధిలో మార్చి 28న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా మొత్తం 3758 కేసులు విజయవంతంగా పరిష్కరించబడ్డాయి. ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించాలనే లక్ష్యంతో ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు పోలీసు కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. పరిష్కరించిన కేసుల్లో మోటార్ వాహన చట్టం మరియు డ్రైవింగ్ సంబంధిత కేసులు 2791, ఈ-చిన్న కేసులు 511, భారతీయ దండన చట్టం కేసులు 427, ప్రత్యేక, స్థానిక చట్టాల కేసులు 29 ఉన్నాయి.లోక్ అదాలత్ ద్వారా చిన్న కేసులను పరస్పర అవగాహనతో చట్టబద్ధంగా పరిష్కరించడం వల్ల కోర్టులపై భారం తగ్గడమే కాకుండా, ప్రజల సమయం మరియు ఖర్చు కూడా ఆదా అవుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు న్యాయ ప్రక్రియను సులభ తరం చేస్తాయని, భవిష్యత్తులో కూడా ప్రజలు చురుకుగా పాల్గొనాలని సూచించారు. పోలీసుశాఖ, న్యాయ విభాగం, న్యాయవాదులు ఇతర సంబంధితశాఖల సమన్వయంతో ఈస్థాయి ఫలితాలు సాధ్యమైనట్లు ఆయన వెల్లడించారు.



బాక్సింగ్ పోటీల్లో పారమిత

విద్యార్థికి కాంస్య పతకం

హైదరాబాద్‌లో జరిగిన జూనియర్ బాలుర ఛాంపియన్‌షిప్‌లో 80 కేజీల విభాగంలో ప్రతిభ ప్రదర్శన



కరీంనగర్, (సింగిడి): విజయవాడ నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె. విష్ణేష్ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర బాక్సింగ్ పోటీల్లో కాంస్య పతకం సాధించాడు. ఈ నెల 22 నుంచి 24 వరకు హైదరాబాద్‌లో రాష్ట్ర బాక్సింగ్ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో 80 కేజీల విభాగంలో అతను అద్భుత ప్రతిభ కనబరిచాడు. ఈ విజయంపై పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు విష్ణేష్‌ను అభినందించారు. అలాగే డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాదరావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ఉపాధ్యాయులు ప్రశాంత్, కవిత, సమన్వయకర్త శ్రీనాథ్, వ్యాయామ ఉపాధ్యాయుడు రామకృష్ణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

భగత్‌నగర్‌లో ఘనంగా

చిన్నారుల గజ్జె పూజ

మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు



కరీంనగర్, (సింగిడి): భగత్ నగర్ హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో చిన్నారుల గజ్జె పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు ఆధ్వర్యంలో, ప్రముఖ నృత్య కళాకారిణి సమక్షంలో ఈ వేడుక జరిగింది.ఈ కార్యక్రమానికి నగర మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్, రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారుల నృత్య ప్రదర్శనలను వీక్షించి అభినందించారు. చిన్నతనం నుంచే భారతీయ సంస్కృతి, కళలను అభ్యసించడం శ్లాఘనీయమని వారు పేర్కొన్నారు.ఈ వేడుకలో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి

ఘన నివాళులు అర్పించిన బిఎస్పి నేత ప్రభాకర్



జమ్మికుంట, (సింగిడి): జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల రంజిత్ (32) ఆదివారం ఉదయం గుండె పోటు తో మృతి చెందగా మృతునికి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ హుజూరాబాద్ అసెంబ్లీ ఇన్చార్జిగా డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ అతి చిన్న వయస్సులో నేరెళ్ల రంజిత్ మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటు అని, మృతిని ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే, ఎంపీ కాంటెస్టెడ్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, గంగారపు ప్రశాంత్, గంగారపు తిరుపతి, అంబాల చంద్రయ్య, అంబాల రామ్మూర్తి, గంగారపు వెంకటేష్ (అన్నమయ్య) ప్రవీణ్, సురేష్ , యం.డి.రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ ఏబూసి శ్రీనివాస్‌కు దక్కిన అరుదైన గౌరవం

తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ నంది అవార్డు అందజేత

జమ్మికుంట, (సింగిడి): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏ బూసి శ్రీనివాస్ తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ ప్రతిష్టాత్మకమైన నంది అవార్డును అందుకున్నారు. సామాజిక, పత్రిక సేవా రంగంలో చేసిన కృషికి తెలుగు వెలుగు సాహితీ వేదికజాతీయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలుగు వెలుగు జాతీయ ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు2026 భాగంగా తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ నంది అవార్డును ఆదివారం కరీంనగర్ ని ఫిలిం భవన్ లో సకల కళా రత్న , ఉగాది పురస్కారాల చైర్మన్ యాదగిరి గౌడ్, ముఖ్యఅతిథి శాంతి కృష్ణ ఆచార్య, ప్రముఖ హాస్య నటులు ఆర్ఏస్ నందం చేతుల మీదుగా అందుకున్నారు.జాతీయపురస్కారాల ప్రదానోత్సవంకరీంనగర్ పట్టణంలో ని ఫిల్మ్ భవన్లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు , సామాజికవేత్త ,సహాయ సలహాదారు గూట్ల రాజ మల్లయ్య,



తెలుగు వెలుగు సాహితీ వేదిక ముఖ్య అతిథులు, ప్రపంచ ప్రఖ్యాత ఆచార్య గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత శాంతి కృష్ణ సినీనటి గుంటుక రాధిక, కిరణ్ కుమార్ ,అద్దంకి నాగరాజు ,వంగల శాంతి కృష్ణ, ఆచార్య పోలోజు రాజ్ కుమార్, పొదిచెట్టి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థలో అంతర్గత చదరంగం పోటీలకు విశేష స్పందన

80 మంది విద్యార్థుల పాల్గొనడం మేధాశక్తి, ఏకాగ్రతకు చదరంగం ఉపయుక్తమని నిర్వాహకుల సూచన



కరీంనగర్, (సింగిడి): కరీంనగర్ నగరంలోని భగత్ నగర్ సిద్ధార్థ పాఠశాలలో నిర్వహించిన అంతర్గత చదరంగం పోటీలకు మంచి స్పందన లభించింది. ఆదివారం జరిగిన ఈ పోటీలలో 80 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా సిద్ధార్థ పాఠశాలల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, చదరంగం ఆట విద్యార్థుల మేధాశక్తి, ఏకాగ్రతను పెంపొందిస్తుందని తెలిపారు. పిల్లలు ఈ క్రీడను నేర్చుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు.కరీంనగర్‌కు చెందిన అనేక మంది విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా ఎదిగినట్లు పేర్కొంటూ, వారిని ప్రోత్సహిస్తున్న జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు కంకటి కనకయ్య, సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్ సేవలను అభినందించారు.పోటీల్లో విజేతలకు దాసరి శ్రీపాల్ రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రజాస్వామ్య చదరంగం సంఘం సంయుక్త కార్యదర్శి కంకటి అనూప్ కుమార్, కరీంనగర్ ప్రజాస్వామ్య చదరంగం సంఘం ప్రతినిధులు తాటి పెళ్లి సతీష్ బాబు, కంకటి సుజన్ కుమార్, ప్రధాన న్యాయనిర్ణేత మార్క అనిల్, కోచ్‌లు తరుణ్, అభిరామ్, రేవిక్, పృథ్వి, విశాల్, జీవిన్, నరేన్‌తో పాటు క్రీడాకారులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఖబడ్దార్ కౌశిక్ రెడ్డి.. భగ్గుమన్న హుజూరాబాద్

దళితులంటే ఎందుకు
నీకు చిన్న చూపు..
దళిత ఎమ్మెల్యేను అవమానించేలా
నీ ప్రవర్తన సిగ్గుచేటు..
ఎమ్మెల్యే పదవికి
అనర్హుడు కౌశిక్ రెడ్డి...
కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసిన
యూత్ కాంగ్రెస్ నాయకులు...



జమ్మికుంట, (సింగిడి):దళిత ఎమ్మెల్యేల పట్ల సభ్య సమాజం పట్ల కౌశిక్ రెడ్డి నోరుజారడం పరిపాటి అయ్యిందని, ఇంకోసారి ఇలాంటి చిల్లర చేష్టలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఆది వారం హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు చల్లూరి రాహుల్ ఆధ్వర్యంలో కౌశిక్‌రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ దళితుల పట్ల కౌశిక్ రెడ్డి మొదటి నుండి చిన్న చూపు చూస్తున్నాడని, పార్టీలతో సంబంధం లేకుండా అందరూ గౌరవించే నాయకుడు కడియం శ్రీహరి అని,కేసీఆర్ తో సమానమైన రాజకీయ అనుభవం కలిగిన శాసన సభ్యుని పట్ల వీధి రౌడీలాగా వ్యవహరించడం సిగ్గు చేటని వెంటనే అతని శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కౌశిక్ రెడ్డి బేషరుతుగా క్షమాపణ చెప్పాలని,లేని పక్షంలో క్యాంప్ ఆఫీస్ ముట్టడికి వెనకాడమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ సమ్మన్న,నియోజకవర్గ సీనియర్ నాయకులు సందమల్ల నరేష్,సందమల్ల బాబు, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ చిట్యాల రేవంత్, జనరల్ సెక్రెటరీ కందుల సందీప్, మండల వైస్ ప్రెసిడెంట్ సందీప్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ నాగమణి,కోయల్ కార్ సమన్ కె ఆర్ గౌడ్ రవితేజ,తిరుమల్, అజిత్, కొండ్ర అనిల్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాదాసి బాలయ్యకు సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

కరీంనగర్, (సింగిడి):
కొత్తపెల్లి మండలం కమాన్‌పూర్ గ్రామానికి చెందిన క్యాదాసి బాలయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఈ చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్ అందించారు. ఈ సందర్భంగా బాలయ్య కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.





ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన

కౌన్సిలర్ కరికే మీనాక్షి

చేవెళ్ళ (సింగిడి): చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి 3 వ వార్డులో చాకలి శంకరయ్య నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని స్థానిక కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, మాణిక్య రెడ్డి, మాజీ సర్పంచ్ కంకంటి శ్యామలయ్య, విట్టల్ రెడ్డి రాందాస్ సాలి శేఖర్ గోపాల్, చీర శ్రీనివాస్ కరికే రవి సుభాష్ రామకృష్ణారెడ్డి, ఎదిరే రాములు, రామకృష్ణ బీజేపీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఆగని నిరసన జ్వాలలు

హుజూరాబాద్, (సింగిడి):హుజూరాబాద్ సమీపంలోని సిర్సపల్లి గ్రామ సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేయబోయే డంప్ యార్డ్, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు వ్యతిరేకంగా ప్రజల నిరసనలు రోజురోజుకూ ఉధృతంగా మారుతున్నాయి. ఏడవ రోజు సామాజిక కార్యకర్త, 12వ వార్డు కౌన్సిలర్ వర్ధినేని రవీందర్ రావు ఆధ్వర్యంలో 12వ వార్డు ప్రజలు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. వర్ధినేని రవీందర్ రావు మాట్లాడుతూ, హుజూరాబాద్ మండలంలోని సుమారు 20 గ్రామపంచాయితీల సర్పంచులు ఇప్పటికే డంప్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా తీర్మానాలు చేసినట్లు తెలిపారు. మున్సిపాలిటీ పాలకవర్గం కూడా ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నదని చెప్పారు.రేపు జరగనున్న మున్సిపల్ సమావేశంలో చైర్మన్‌తో పాటు 30 మంది కౌన్సిలర్లు డంప్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా అధికారికంగా తీర్మానం చేయాలని ఆయన కోరారు. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం గౌరవించి వెంటనే ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని డిమాండ్ చేశారు.డంప్ యార్డ్ సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ పోరాటం ఆగదని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ప్రాంత ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు దృష్ట్యా ఈ ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలని ఏకగ్రీవంగా కోరుతున్నారు.ఈ నిరసన దీక్షలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు, రైతు సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు మహిళలు భారీగా పాల్గొని తమ ఐక్యతను చాటారు. డంప్ యార్డ్ ఏర్పాటు వల్ల పరిసర గ్రామాల్లో గాలి, నీటి కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే పంట పొలాలు నాశనం కావడం, భూగర్భ జలాలు కలుషితం కావడం వంటి సమస్యలు తలెత్తుతాయని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేశారు.



దళిత ఎమ్మెల్యే పట్ల కౌశిక్ రెడ్డికి వివక్ష తగదు..

అసెంబ్లీ సాక్షిగా దళిత ఎమ్మెల్యేకు బెదిరింపులు..

జమ్మికుంట, (సింగిడి): దళితుల పట్ల కౌశిక్ రెడ్డి వివక్ష చూపెట్టడం తగదని,నాలుగు దశాబ్దాల పాటు రాజకీయ ప్రస్థానంలో ఉన్న సీనియర్ నాయకుడు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల శాసనసభ వేదికగా కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు అసభ్యకరమని,దీనిపై వెంటనే కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పాడితల ప్రణవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డి దళితులపై దుర్భాషలాడడం ఇదేం కొత్త కాదని గతంలో కూడా ఇలాంటి రకమైన ప్రవర్తన కొనసాగించాడని తాజాగా ఆదివారం అసెంబ్లీ సాక్షిగా కౌశిక్ రెడ్డి సీనియర్ దళిత ఎమ్మెల్యే పట్ల ప్రవర్తించిన తీరు సిగ్గుచేటని,ఇలాంటివి రాజకీయాల్లో మంచివి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇన్ని రోజులు గల్లీలో పరువు తీస్తే తన పిచ్చి వల్ల హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల పరువు అసెంబ్లీ సాక్షిగా తీసాడని మండిపడ్డారు.వెంటనే క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో కౌశిక్ రెడ్డి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.

పేదలకు అండగా

సీఎం సహాయ నిధి

హుస్నాబాద్‌లో రూ. 11.32 లక్షల చెక్కుల పంపిణీ



హుస్నాబాద్, (సింగిడి)::పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నిరూపిస్తూ, హుస్నాబాద్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ళీ) చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న బాధితులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసింది.ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 17 గ్రామాలకు చెందిన 29 మంది లబ్ధిదారులకు రూ. 11,32,000 విలువైన చెక్కులను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,ఏఎంసి వైస్ చైర్మన్ బంక చందు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రతి పేదవాడిని ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది నిరుపేదలకు ఒక వరమని, వైద్య ఖర్చుల భారంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఇది ఎంతో ఊరటనిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. లబ్ధిదారులు తమకు అందిన ఆర్థిక సాయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

మృతుడి పాడే మోసిన సర్పంచ్



జమ్మికుంట, (సింగిడి): జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో ఆదివారం ఎదండ్ల రాయమల్లు అనే వృద్ధుడు అనారోగ్యం తో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న విలాసాగర్ గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ ఉప సర్పంచ్ భాస్కర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రాయమల్లు అంత్యక్రియలు పాల్గొని అతని పాడే మోశారు. ఇటీవల కాలంలో నూతన సర్పంచ్ గా ఎన్నికైన శ్రీకాంత్ గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా నేను ఉన్నాను అంటూ వారికి అండగా నిలబడుతూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్నారని గ్రామస్తుల పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రజా సేవ చేయడమే తన లక్ష్యమని గ్రామంలో ఎవరికీ ఏ కష్టం వచ్చినా తప్పకుండా అండగా నిలబడి తనకు చేతనైనంత సహాయం చేస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్ తెలిపారు.

మొహమ్మద్ కలిముద్దీన్‌కు

ఘన సన్మానం

సంఘటన్ శ్రీజన్ అభియాన్ అబ్జర్వర్‌గా నియామకానికి కృతజ్ఞతలు



కరీంనగర్, (సింగిడి): కరీంనగర్ జిల్లా సంఘటన్ శ్రీజన్ అభియాన్ అబ్జర్వర్‌గా మొహమ్మద్ కలిముద్దీన్ నియమితులైన సందర్భంగా, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ కోఆర్డినేటర్, తెలంగాణ మైనారిటీ విభాగం ఇన్‌చార్జ్ షేకిల్ నవాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.నగరంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజొద్దీన్, పెద్దపల్లి జిల్లా చైర్మన్ ఎస్‌కే అక్బర్ అలీ, అబ్దుల్ రహ్మాన్, లయాఖ్ ఖాద్రీ, జమీలోద్దీన్, ఎండీ మతీన్, ఎండీ కలిమ్, ఇమ్రాన్, కీర్తి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ
సింగిడి
SINGIDI తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం
11-7-2026

గ్రామ పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న కార్మికులకు
సర్పంచ్ మర్రి సంధ్య అభినందనలు



అశ్వాపురం (సింగిడి): ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మొండికుంట గ్రామపంచా యతీలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులను గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య సన్మానించారు. గ్రామంలో పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి వారికి శాలువాలు కప్పి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్యపనులు నిర్వహించే సమయంలో ఉప యోగపడే గ్లౌజులు, సబ్బులు, కొబ్బరి నూనె తదితర వస్తువులతో కూడిన పీపీఈ కిట్లను కూడా కార్మికులకు అందజేశారు. గ్రామ పరిశుభ్రతకు తమ వంతు కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు.గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని, ఇలాగే సహకరిస్తూ మొండికుంట గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని సర్పంచ్ మర్రి సంధ్య ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చలమల్ల శివకుమార్, పంచాయతీ కార్యదర్శి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన
ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి



పలిగొండ, (సింగిడి):: మండలంలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన బంధారపు లక్ష్మమ్మ వీరస్వామి కుమారుడు బంధారపు శ్రీకాంత్ వివాహం దోనూర్ ప్రతాప్ రెడ్డి గార్డెన్ లో నిర్వహించారు. ఈ వివాహానికి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

దేవుడి పేరుతో రాజకీయం చేస్తున్న బీజేపీ

కొండగట్టు యాత్రలో తెనెటీగల దాడిపై వ్యాఖ్యలు
లిక్కర్ కేసులో కవితను ఇరికించింది కేటీఆరేనని ఆరోపణ
యువతను డ్రగ్స్‌కు బానిసలుగా చేసిన బీఆర్ఎస్
పీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం



కరీంనగర్, (సింగిడి):కరీంనగర్‌లో ఆదివారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.దేశ ప్రధాని నుంచి కరీంనగర్ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వరకు బీజేపీ నాయకులు ప్రజల సమస్యలను పక్కనపెట్టి దేవుళ్ల పేరుతో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రజల సంక్షేమం కంటే మతపరమైన భావోద్వేగాలను ఉపయోగించి రాజకీయ లాభం పొందడానికే బీజేపీ ప్రయత్నిస్తోందని అన్నారు.నిన్న కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్రలో జరిగిన తెనెటీగల దాడిని ప్రస్తావిస్తూ, దేవుడి పేరును రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం వల్లే అంజన్న స్వామి ఆగ్రహించారని వ్యాఖ్యానించారు. కొండగట్టు అభివృద్ధి కోసం కాకుండా రాజకీయ లబ్ధి కోసమే ఈ యాత్ర నిర్వహించారని ఎద్దేవా చేశారు.బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఏర్పడకముందే ప్రజలు దేవుళ్లను భక్తితో పూజిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజల విరాళాలతో నిర్మించిన అయోధ్య రామాలయాన్ని కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించారని, అందుకే అక్కడ ప్రజలు ప్రధాని మోదీని తిరస్కరించారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కూడా గజ్జల కాంతం తీవ్ర ఆరోపణలు చేశారు. పదేళ్ల పాలనలో రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా విస్తరించిందని, యువతను డ్రగ్స్‌కు బానిసలుగా మార్చారని అన్నారు. ఈ అక్రమ దందాలో వేల కోట్ల రూపాయలు సంపాదించారని కేటీఆర్‌పై ఆరోపణలు చేశారు. రాష్ట్రంలోని యువతతో పాటు సినీ రంగంలో కూడా డ్రగ్స్ వ్యాప్తికి కారణమయ్యారని విమర్శించారు.
అదే సమయంలో కేటీఆర్ తన సొంత చెల్లెలు కవితను లిక్కర్ కేసులో ఇరికించారని సంచలన ఆరోపణలు చేశారు. ఆస్తిలో వాటా కోరిన కారణంగా ఆమెను ఇంటి నుంచి పంపించారని, ప్రస్తుతం సీబీఐ నోటీసులు రావడానికి కూడా కేటీఆరే కారణమని పేర్కొన్నారు.మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా ఆయన ఖండించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మెరుగుపరచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారికి ప్రత్యామ్నాయంగా మెరుగైన స్థలం, సౌకర్యాలు కల్పిస్తోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని తట్టుకోలేకనే కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారని గజ్జల కాంతం విమర్శించారు.ఈ విలేకరుల సమావేశం లో అజయ్, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్ లో కాన్సిరాం జయంతి వేడుకలు...



ఆర్మూర్,(సింగిడి): నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రం నేడు డివిఎస్ అధ్వర్యంలో బహుజన రాజ్యాధికార సిద్ధాంతకర్త బాబా సాహెబ్ కాన్సిరాం 93 వా. జయంతి సందర్భంగా డివిఎస్ ఘన నివాళులర్పించారు దేశంలో దళిత బహుజనులు ఏకం చేసి రాజ్యాధికారం వైపు నడిపించిన మహనీయుడు అన్నారు. జయంతి కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలెం రాజారాం ఉపాధ్యక్షులు కాన్సిరాం మా లజి గంగారెడ్డి,కార్యదర్శి కవి రాజా, సలదారులు ఎం.రాజు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ సర్కార్‌కు అంగన్‌వాడీల
ఆకలి కేకలు వినిపించవా..?

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట (సింగిడి):కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేస్తున్న పోరాటానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, వారి పక్షాన అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని మాజీ మంత్రి,ఎమ్మెల్యే బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు భరోసా ఇచ్చారు. ఆదివారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ తమకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు హరీశ్ రావు ని కోరారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరిపై మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్లకు రూ. 18,000 కనీస వేతనం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పింది. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావొస్తున్నా ఆ ఊసే ఎత్తడం లేదు. వారి కనీస వేతనం, ఉద్యోగ భద్రత ఏమైంది ముఖ్యమంత్రి ?అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అంగన్‌వాడీలకు దేశంలోనే అత్యధికంగా వేతనాలు పెంచామని గుర్తుచేశారు.అంగన్‌వాడీలు ప్రధానంగా ఎదుర్కొంటున్న పది సమస్యలను వెంటనే పరిష్కరించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్లను ప్రీ-ప్రైమరీ టీచర్లుగా గుర్తించి, ప్రీ-ప్రైమరీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారానే నిర్వహించేలా చూడాలన్నారు. , రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతూ టీచర్లకు రూ. 2 లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు ప్రభుత్వం జారీ చేసిన +.ా. మీ. చూ.8 అసలు అమలులో ఉందా లేదా అని హరీశ్ రావు ప్రశ్నించారు. ఉంటే ఇప్పటివరకు ఎంతమందికి ఆ బెనిఫిట్స్ అందజేశారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.ఆన్‌లైన్ రిపోర్టింగ్ కోసం అంగన్‌వాడీలకు వెంటనే కొత్త మొబైల్స్ ఇవ్వాలని, యాప్‌లలో ఉన్న సాంకేతిక సమస్యలను చీఎూ, పోషణ్ ట్రాకర్ పరిష్కరించి ఒకే యాప్‌గా తీసుకురావాలని సూచించారు. అంగన్‌వాడీల ఈ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తామని వారికి హరీశ్ రావు ఈ సందర్భంగా పూర్తి భరోసా కల్పించారు.

నిరుపేదలకు ఉచిత వస్త్రాలు పంపిణీ



మధిర, (సింగిడి): మధిర మున్సిపాలిటీ ఆదివారం ఉదయం స్థానిక ఆజాద్ రోడ్డులో ప్రముఖ సంఘ సేవకులు లంక కొండయ్య నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ ఉచిత పాత బట్టల కేంద్రం ద్వారా వివిధ ప్రాంతాల పేద ప్రజలకు, వికలాంగులకు మధిర పట్టణం చుట్టుప్రక్కల ప్రాంతాల దయార్ద్ర హృదయాలు ద్వారా సేకరించిన వస్త్రాలను ఏ కుటుంబం అయితే పేదరికంలో ఉందో తెలుసుకొని లంక కొండయ్య వారి గృహానికి వెళ్లి ఉచితంగా ఇచ్చి రావటం, మరియు కొండయ్య గృహం వద్దకు వచ్చిన వివిధ వర్గాల ప్రజలకు వారికి నచ్చిన వస్త్రాలు ఉచితంగా ప్రతి ఆదివారం పంచ్ పెట్టడం ఆనవాయితీగా పెట్టుకొని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమమునకు కొండయ్య చేస్తున్న కృషిని గుర్తించి నీ సేవ-మా సహాయం అంటూ కొంతమంది దాతలు వారే కొండయ్య గృహానికి వెళ్లి స్వచ్ఛందంగా వస్త్రాలు ,వారి ఇంటిలో అదనపు దుస్తులు కొండయ్య గృహానికి పంపిస్తున్నారు. కొంతమంది దాతలు కొండయ్యకు ఫోన్ చేసి వారి గృహంలో పాత వస్తువులు, బట్టలు, వంట పాత్రలు దానం చేయటం అభినందనీయం. ఇలా ప్రతి ఒక్కరూ ఎదుటి మనిషికి తమ వంతుగా సహాయపడటం మానవ ధర్మంగా భావించి ఇలాంటి సమాజ హిత కార్యక్రమంలో పాల్గొని ఆ భగవంతుని కృపకు పాత్రులు అవ్వాలని కొండయ్య సమాజ ప్రజలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నది



సిద్దిపేట, (సింగిడి): మైనార్టీల సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నరు అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో నిపించి ఆడిటోరియంలో రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫాలను సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జ్ హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైనార్టీ ల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం రియాజుద్దీన్. పూజల గోపి మీసం మహేందర్ షాబుద్దీన్ వహాబ్ గయాజుద్దీన్ రషద్. హర్షద్ విజయ్ డానియల్ అజ్మత్ మున్న సలీం చెంది శ్రీనివాస్ బాబా. మైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

నాలో శక్తి ఉన్నంత వరకు సిద్దిపేట ప్రజల సేవలోనే ఉంటా

మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట (సింగిడి):సిద్దిపేట పట్టణంలోని మిలన్ గార్డెన్ లో ఆదివారం సిద్దిపేట ఫౌండేషన్ అధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ నాలో శక్తి ఉన్నంత వరకు సిద్దిపేట ప్రజల సేవలోనే ఉంటానన్నారు . సిద్దిపేట ఫౌండేషన్ అధినేత సాదాత్ నజీర్ ఫౌండేషన్ను స్థాపించి నిరుపేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్నారు. కుల మతాలకతీతంగా పండుగలు వచ్చినప్పుడు నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ అండగా నిలుస్తున్నారు. అన్నారు . కెసిఆర్ సీఎంగా ఉన్నప్పుడు షాదీ ముబారక్ పథకాన్ని తీసుకువచ్చి లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.ఇమామ్,మోజోన్లకు జీతాలు ఇచ్చింది మొట్టమొదటి సీఎం కేసీఆరే అని అన్నారు. 4000 కోట్లు ముస్లిం మైనార్టీల కోసం బడ్జెట్లో పెడుతున్నామని చెప్పారు తప్ప అమలు చేయడం లేదన్నారు. నిరుద్యోలకు ఉపాధి కల్పిస్తామని చెప్పి అది కూడా కల్పించలేదన్నారు..ప్రజల ఆశీర్వాదంతో ఇలా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకున్నామన్నారు ఇంకా చేసేది కూడా చాలా ఉందన్నారు.

నేడు అమరచింతలో కాంగ్రెస్
కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

అమరచింత, (సింగిడి):: అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడుకాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల,పట్టణ అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, ఎస్ఎం అరుణ్ కుమార్ తెలిపారు.మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు, పశుసంవర్ధక శాఖ,మత్స్య శాఖ,పాడి పరిశ్రమఅభివృద్ధి, క్రీడలు మరియు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరివనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి అధ్యక్షతనటీపీసీసీ కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మెన్ కేశం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలోనూతన మండల కమిటీ, గ్రామ కమిటీల ఏర్పాటుకై విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటునిర్వహిస్తున్నామన్నారు. మండల, గ్రామ కమిటీలో పనిచేయుటకు ఆసక్తిగలకార్యకర్తలు తమ పేర్లను ఆ సమావేశంలో ఇవ్వాల్సిందిగా కోరారు. వివిధగ్రామాల నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు,సింగిల్ విండో డైరెక్టర్లు, వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మండల వివిధవిభాగాల అధ్యక్షులు,మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇందిరమ్మ కాలనీలో
అక్రమ నిర్మాణాలపై కలెక్టర్కు ఫిర్యాదు

అనంతగిరి, (సింగిడి): మండలంలోని వెంకట్రామపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ఖాళీ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని పర్వతం శ్రీను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. అధికారులు సర్వే నిర్వహించి ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..



కోదాడ,మార్చి (సింగిడి):అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సేవలు అభినం దనీయమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రామకోటయ్య,వార్డు మెంబర్ లు పాల్గొన్నారు.

పాపారావు కుటుంబ సభ్యులను
ఓదార్చిన బిఆర్ఎస్ నాయకులు



ఖమ్మం,(సింగిడి):
ఖమ్మం మాజీ కార్పొరేటర్ పాలడుగు పాపారావు గారి తండ్రి పాలడుగు సత్యం గారు అనారోగ్యంతో మరణించారు.వారి స్వగ్రామం గువ్వలగూడెం నందు వారి నివాసంలో పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్..వారి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలోదడాలరఘు,ఖయ్యుమ్,మస్తాన్,మల్లేష్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి గ్రామ అధ్యక్షులు నియామకం



సిద్దిపేట (సింగిడి): సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ భారతీయ జనతా పార్టీ దుద్దెడ గ్రామ శాఖ అధ్యక్షునిగా జక్కుల సాయిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నీల సత్యం ముదిరాజ్ మరియు సీనియర్ నాయకులు గడ్డమీది రామస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు

అజారామరాలు...ఉషశ్రీ పురాణ వ్యాఖ్యానాలు



తెలుగు వారికి పరిచయం అక్కర్లేని పేరు ఉషశ్రీ. తెలుగునాట ప్రఖ్యాతి గాంచిన రేడియో వ్యాఖ్యాతగా, సాహిత్య రచయితగా, తమ రామాయణ భారత ప్రవచనాల ద్వారా తెలుగుసీమలో ఉషశ్రీ అందరికీ సుపరిచితులు. ఆప్పట్లో ఆయన గొంతుని, మాట సరళిని గుర్తు పట్టలేని తెలుగు శ్రోతలు లేరంటే అది అతిశయోక్తి కానేకాదు. ధర్మ సందేహాలు అనే పదబంధం వినబడితే ఉషశ్రీ, గుర్తుకు రాక మానరు. ఆకాశవాణి ద్వారా ఆ కార్యక్ర మాన్ని అంతగా ప్రాచుర్యం గావించారు ఉషశ్రీ.పురాణ ప్రవచనంలోనే కాక ప్రత్యక్ష వ్యాఖ్యానాల లోనూ తెలుగు శ్రోతలపై చెరగని ముద్ర వేసిన 'గళగంధర్వుడు' ఉషశ్రీ. తెలుగు దేశంలో రేడియో స్వర్ణయుగ వైభవాన్ని శిఖరస్థాయికి చేర్చిన దిగ్దంతులలో అగ్ర తాంబూలం ఆయనదే అనడం అతిశయోక్తికాదు.ఉషశ్రీ (మార్చి 16, 1928 – సెప్టెంబరు 7, 1990) అసలు పేరు పురాణ పండ సూర్యప్రకాశ దీక్షితులు. ఈయన పశ్చిమ గోదావరి జిల్లా కాకరపర్రు అగ్రహారంలో 1928 (ప్రభవ తెలుగు సంవత్సరం) సంవత్సరం మార్చి 16 (ఫాల్గుణ బహుళ త్రయోదశి) న జన్మించారు. తండ్రి ఆయుర్వేద వైద్యులు పురాణపండ రామూర్తి, తల్లి కాశీ అన్నపూర్ణ. వారికి నలుగురు సంతానం. డాక్టర్ గాయత్రి, పద్మావతి, వైజయంతి, కళ్యాణి. జాతీయోద్యమ సమయంలో కాకినాడలో కాంగ్రెస్ పార్టీకి ప్రతినిధిగా పని చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో అనేక వేదికల ద్వారా రామాయణం, మహాభారతం మహాభాగవతం ప్రవచనం చేశారు. ఆకాశవాణిలో పని చేస్తున్నప్పుడు భారత, రామాయణ, భాగవతాలను ప్రతి వారం సీరియల్‌గా చెపుతూ, అశేష తెలుగు శ్రోతలను ఉర్రూత లూగించారు. పురాణాలను పుక్కిట పట్టిన సాహితీ ద్రష్ట. రామాయణ భారతాలు పనికిమాలిన గ్రంథాలు అని నిరసించే హేతు వాదులనూ, అవి పరమ పవిత్రమయిన మత గ్రంథాలు అని గుడ్డిగా ఆరాధించే చాందసులను ఇద్దరినీ సమానంగా నిందించి, ఈ రామాయణ భారతాలు మానవజాతి సర్వకాలాల లోనూ సుఖశాంతులతో మనుగడ సాధించడానికి అవసరమయిన విశేషాలను అందించే గ్రంథాలు మాత్రమే అనీ, అందుచేతనే ఇవి ఇన్నివేల సంవత్సరాలు జీవించ గలిగాయనీ ఉషశ్రీ స్పష్టం చేశారు. రేడియోలో ఉషశ్రీగా పేరొందక ముందు కవిత్వం, గేయాలు, యక్షగానాలు, ఎన్నో కథలు, నవలికలు రాసారు. ఎమెస్కో వారు కూడా ఎన్నో ప్రచురించారు. రేడియోలో వార్తలు కూడా చెప్పేవారు. రేడియో నాటకాలు రాసేవారు. రేడియో నాటకాల్లో పాల్గొనేవారు. 1973 లో రేడియోలో భారత ప్రవచనం ప్రారంభించాడు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. అప్పట్లో, దూరదర్శన్ లేదు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. ఆయన ఉచ్చారణ ఎంత గంభీరమో, రచనా శైలి కూడా అంతటి నారికేళపాకంగా ఉండేది.శ్రోతలు రేడియోల ముందు నుండి కదలక ఉండేవారు. భగవద్గీతను, సుందరాకాండను పండిత పామరులను అలరించేలా, అందరికీ అర్థమయ్యేలా చేశారాయన. ధర్మసందేహాల కార్యక్రమం రేడియోలో వస్తూంటే పండిత పామరులనే బేధాల్లేకుండా రేడియోకి అతుక్కుని పోయేవారు. ఆయన కార్యక్రమం ప్రారంభం అయినంటే, రిక్షా కార్మికులు మొదలుకొని, రోడ్లపై నడిచేవారు కూడా ఆగి, రేడియో ఉన్న షాపు వద్ద విని వెళ్ళేవారు. ఉషశ్రీ వాణి, ప్రత్యేకమైన బాణీ శ్రోతల్ని యెంతగా ఉర్రూత లూగించేవంటే వ్యాసపీఠం ప్రసారాల్ని నిలిపి వేసినప్పుడు రెడియో స్టేషన్ యెదుట ధర్నాలు కూడా జరిగేవి. ఉషశ్రీ స్వరానికి వున్న పాపులారిటీకి అది మచ్చుతునక. వీరకాకాని అంతిమ యాత్ర, భారత మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రారంభించిన రాజమండ్రి – కొవ్వూరు మధ్యగోదావరి నదిపై నిర్మించిన రోడ్ – కమ్ రైలు వంతెన ప్రారం భోత్సవం, భద్రాద్రిరామయ్య కల్యాణం, కృష్ణాపుష్కరాల సందర్భంగా తొలి ప్రత్యక్షవ్యాఖ్యానంలాల్ బహదూర్ శాస్త్రి హైదరాబాద్ పర్యటన సంద ర్భంగా చేసిన ప్రత్యక్షవ్యాఖ్యానం,తదితరాలు ఆయన వాగ్ధాటి, సమయ స్ఫూర్తి, విషయ పరిజ్ఞానం, సమయోచిత సందర్భానుసార పద ప్రయోగ ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి. రాజాజీ ప్రసంగాలను అనువదించారు.

–రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్.,9440595494

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

Singidi శనివారం 11-7-2026

ఆయిల్ పామ్ పంట సాగు వైపు రైతులు దృష్టి సారించాలి

వ్యవసాయ యాంత్రీకరణ సబ్సిడీ సొమ్ము రైతుల ఖాతాలో జమ చేసేలా కార్యాచరణ.

వెలుగుమట్ల భూదాన్ భూములలో అర్హులైన పేదలకు సంపూర్ణ న్యాయం.

రఘునాథపాలెం రైతువేదిక వద్ద రైతులకు వ్యవసాయ పనిముట్లు, సాగు యంత్రాలను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల





ఖమ్మం, (సింగిడి): ఆయిల్ పామ్ పంట సాగు వైపు రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆదివారం రఘునాథపాలెం రైతు వేదిక వద్ద లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ సాగు యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు పాలన పరిధిలో పట్టు సాధించాలని, వ్యవసాయం, పారిశుద్ధ్యం, కరెంట్ వంటి అన్ని రంగాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలని సూచించారు. ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ పంట ఆయిల్‌పామ్ సాగు చేయాలని అన్నారు. ఈ నెల 22న సిద్దిపేట జిల్లాలో నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించడం జరుగుతుందని, రాబోయే నెలాఖరు నాటికి కొణిజర్ల మండలంలో గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రైతులకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ తోటలో అంతర్ పంటగా వరి కూడా సాగు చేసుకోవచ్చని మంత్రి అన్నారు. రాబోయే బడ్జెట్ నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతు తనకు నచ్చిన పనిముట్లు నచ్చిన కంపెనీ నుంచి కొనుగోలు చేస్తే సబ్సిడీ నేరుగా రైతుల ఖాతాలో జమ చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రితెలిపారు. రఘునాథపాలెం మండలంలోని చెరువులను నింపుతామని, భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని అన్నారు. కృష్ణ, గోదావరి జలాలు మండలానికి వస్తున్నందున రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని అన్నారు. రఘు నాథపాలెం మండలం ఏర్పాటు, స్వామి నారాయణ పాఠశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్, ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటులో తాను కీలక పాత్ర పోషించానని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో ఇంకా ఎవరైనా బాధితులు ఉన్నా, వైద్య కళాశాల, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఇతర ప్రభుత్వ పనులలో ఇండ్లు కోల్పోయిన నిరుపేదలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి అందిస్తామని అన్నారు. అభివృద్ధి పనులలో భాగంగా నిరుపేదలు ఇండ్లు కోల్పోతే వెంటనే ప్రత్యామ్నాయ ఇంటి స్థలం అందించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని లేని పక్షంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలనిమంత్రి అన్నారు. 2019 నుంచి ఖమ్మంలో భూ ఆక్రమణలు పెరిగిపోయాయని అన్నారు. వెలుగుమట్ల లో పేదల ముసుగులో ఉన్న మాఫియా పేదలను ముందు పెట్టి అధికారులను రానివ్వకుండా దౌర్జన్యాలు చేశారని తెలిపారు. వెలుగుమట్ల ఘటనలో విచారణ చేయించి అర్హులైన పేదలకు అక్కడే స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, మరి కొంతమంది పేదలకు వారి ఊర్లలో స్థలం ఉంటే అక్కడ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

వెలుగుమట్ల వద్ద విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా వంటి మౌళిక వసతుల కల్పన పనులు కూడా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన కాలనీగా వెలుగుమట్ల కాలనీని తీర్చిదిద్దుతామని, రాబోయే డిసెంబర్ 9న సీఎం రేవంత్ చేతుల మీదుగా కాలనీ ప్రారంభిస్తామని అన్నారు. ఫేక్ డాక్యుమెంట్ సృష్టించి భూదాన్ భూములు ఆక్రమణ చేశారని వాటిని స్వాధీనం చేసుకోవాలని కోర్టు, సిసిఎల్ఏ ఇచ్చిన ఆదేశాల మేరకు అక్కడ కూల్చివేతలు చేపట్టామని అన్నారు. పేదలకు ఎక్కడా అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. అభివృద్ధి పనులు చేసే సమయంలో కొంత మంది భూములు కోల్పోవాల్సి వస్తుందని, రైతులకు మెరుగైన పరిహారం అందిస్తామని అన్నారు. అభివృద్ధి పనులు పూర్తి చేస్తే మనకు ఉన్న భూముల విలువ కొన్ని రెట్లు పెరుగుతుందని అన్నారు.

అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నెముక అని చెబుతున్నప్పటికీ పిల్లలు ఎవరు భవిష్యత్తులో రైతులు కావాలని ఆకాంక్షించడం లేదని, వ్యవసాయాన్ని లాభసాటి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. యాంత్రీకరణ చేయడం ద్వారా ఆధునిక సాగు పద్ధతుల్లో వ్యవసాయం చేస్తే మంచి లాభాలు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌లు హన్మంత రావు, మత్తేపల్లి వెంకటేశ్వరరావు,జిల్లావ్య వసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, కొనిజర్ల తహసీల్దార్ అరుణ, స్థానిక సర్పంచ్ గాజుల కృష్ణరావు,అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ



నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి): రంజాన్ పండగను పురస్కరించుకొని నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం ముస్లిం జర్నలిస్టులకు ఇఫ్తార్ విందును ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి డా. వాగ్మారే సుభాష్ లు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ లో ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తామని, మత సమరస్యానికి ప్రతీకగా పండగను జరుపుకుంటామన్నారు. ప్రతి సంవత్సరం జర్నలిస్టు మిత్రులకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. పవిత్ర రంజాన్ రోజుల్లో ఉపవాస దీక్షతో ఉండే జర్నలిస్టు సోదరులు ఆయురారోగ్యాలతో ఉండి అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం సామూహికంగా ప్రార్థనలు చేశారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్లో జరిగిన ఇఫ్తార్ విందుకు సహాయ సహకారాలు అందించిన వెల్నెస్ ఆస్పత్రి డైరెక్టర్లు అసత్ ఖాన్, సుమన్ గౌడ్, వివేకానంద రెడ్డి,మేనేజర్ వినోద్ కుమార్ లకు ప్రెస్ క్లబ్ పక్షాన నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రాజు కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొత్క రాజు, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గోవిందరాజ్, బైస సంగీత, ఈసి సభ్యులు రవి చరణ్ రెడ్డి, పబ్బ భూమేష్, పాపాఖాన్, హైమద్ అలీ ఖాన్,ఎండి గౌస్, మాజీత్, అసద్, అజ్జత్ ఖాన్, జమాల్యూర్ గణేష్, రామ్ దయానంద్, అరవింద్ బాలాజీ, శ్రీధర్,రాజేష్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

బ్రైట్ స్టార్ హైస్కూల్లో తైక్వాండో బెల్ట్ ఎగ్జామినేషన్

ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర తైక్వాండో జనరల్ సెక్రెటరీ మాస్టర్ కె.శ్రీహరి



గద్వాల ప్రతినిధి (సింగిడి):: జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో బ్రైట్ స్టార్ హై స్కూల్ నందు తైక్వాండో ప్రెసిడెంట్ మాస్టర్ షేక్షావలిచారి ఆధ్వర్యంలో సుధీర్ మాస్టర్ నవదీప్ సాగర్ లు విద్యార్థినీ విద్యార్థులకు బెల్ట్ ఎగ్జామినేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ శ్రీహరి, మాస్టర్ శెక్షావలి ఆచారిలు మాట్లాడుతూ తైక్వాండో విద్యార్థి విద్యార్థినిలకు బెల్ట్ టెస్టే తీసుకోవడం వల్ల ఉన్నత స్థాయికి వెలతారని విద్యలో నైపుణ్యాన్ని బట్టి బెల్టు ప్రమోషన్స్ ఉంటాయి విద్యార్థినీ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో తైక్వాండో మీద శ్రద్ధతో సాధన చేస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడమే కాకుండా స్పోర్ట్స్ కోటలో జాబ్స్ వస్తాయని అన్నారు.. అలాగే సెల్ఫ్ డిఫెన్స్ మాస్టర్ గా తమ కాళ్లపై తామే నిలబడే అవకాశం ఉందనితెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్ శ్రీనివాసులు శెట్టి రామాంజనేయులు,రవి, బ్రైట్ స్టార్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ పాఠశాలలో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాజరు కావాలి: మండల విద్యాధికారి కురుమయ్య

నాగర్ కర్నూల్ (సింగిడి):: 2026-27 విద్యా సంవత్సరం గాను స్పోర్ట్స్ పాఠశాలలో 4వ తరగతిలో అడ్మిషన్స్ కొరకు ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులు 17న ఉదయం 8 గంటలకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్ కు అన్ని సర్టిఫికెట్లతో హాజరుకావాలని నాగర్ కర్నూల్ మండల విద్యాధికారి ణ. కురుమయ్య తెలిపారు.

వేపకుంటలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు



ఖమ్మం, (సింగిడి): వేపకుంట్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ రమాదేవి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఆదివారం రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామపంచాయతీలో 99 రోజుల్లో భాగంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా ఈరోజు వేపకుంట్ల గ్రామపంచాయతీలో హెల్త్ క్యాంపు మరియు గ్రామ పంచాయతీ సిబ్బందికి యానిఫామ్ మరియు వాళ్లకు సన్మానించడం జరిగింది. గ్రామసర్పంచ్ పొట్లపల్లి రమాదేవి, ఉప సర్పంచ్ నేలాల అశ్విని, గ్రామ కార్యదర్శి వార్డు సభ్యుడు మేక నవీన్ గ్రామ పెద్దలు గ్రామ నాయకులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా కీలక పాత్ర పారిశుద్ధ్య కార్మికులదే...



ఆర్మూర్, (సింగిడి):: గ్రామాలలోని ప్రజలు అనారోగ్యానికి గురికాకుండ, ఆరోగ్య వంతులుగా ఉండేందుకు నిరంతరం కృషి చేసేది గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, స్థానిక మోర్తాడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భోగ నిత్యానందు, ఉపసర్పంచ్ సామి శ్రీనివాస్ లు అన్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులను, స్థానిక ప్రజాప్రతినిధులు భోగ ఆనంద్, సామ శ్రీనివాస్, కార్యదర్శి సైఫుద్దీన్ లు ఆదివారం రోజున పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు, గ్రామం అభివృద్ధి ఉండే విధంగా, పారిశుద్ధ కార్మికులు ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరం డ్రైనేజీలలో మురుగును తొలగించి, చెత్త చేదారాన్ని తొలగించి, త్రాగునీరు అందిస్తూ, ఎండకక, వానకక, చలి అనక నిరంతరం ప్రజల అభివృద్ధి, గ్రామఅభివృద్ధి, ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా కృషి చేసే, శ్రమిస్తూకృషి చేసేది పారిశుద్ధ్య కార్మికులేనని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు, జి పి సిబ్బంది, జి పి అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

అమ్మానగర్ అభివృద్ధికి కృషి చేస్తా నగర మేయర్ ఉమారాణి



నిజామాబాద్(సింగిడి): : అమ్మానగర్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, అమ్మ నగర్ అభివృద్ధి కోసం కృషి చేస్తా అని నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్ అన్నారు. ఆదివారం అమ్మ నగర్ కమిటీ ఆధ్వర్యంలో అమ్మా నగర్ ఆఫీస్‌లో నూతన మేయర్ ఉమారాణి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువస్తూ వినతి పత్రం అందజేశారు. అనంతరం నూతన కార్పొరేటర్ ప్రమోద్, పులగం వైష్ణవి సుధా, బొబ్బిలి సువర్ణ వేణు గోపాల్, పంచ రెడ్డి లలిత చరణ్, న్యాలం మధు లను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో అమ్మ నగర్ హౌస్ హోల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షు లు యెండల కిషన్, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి కిషన్, అధ్యక్షులు రెంజర్ల నరేష్, ఉపాధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, కోశాధికారి మహేందర్, ఎర్రన్న, శంకర్, మధుసూదన్, ప్రవీణ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వారంలో రోజుల్లో 230 డ్రంకన్ డ్రైవ్ కేసులు

పోలీస్ కమిషనర్ సాయిచైతన్య వెల్లడి



నిజామాబాద్ (సింగిడి): ఈ నెల 9 నుండి 14వ తేదీ వరకు వాహన తనిఖీలలో భాగంగా 230 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ సరిహద్దులలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ వాహన తనిఖీలలో 230 కేసుల నమోదు చేయగా వారిని సంబంధిత కోర్టులలో హాజరుపరచగా రూ. 21,60,000 జరిమానా విధించడం జరిగిందని సీపీ తెలిపారు. వీరిలో 14 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు సీపీ తెలిపారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాదా రులు వాహన పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలన్నారు.

మద్యానికి డబ్బులు లేక ఆటో చోరి ఆటో స్వాధీనం



నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి): : మద్యానికి బానిసై దొంగతనాలు చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం ఈ నెల 13న జిన్నా నర్సింలు అనే వ్యక్తి తన ఆటో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని నగరంలోని 5వ?పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దొంగతనం చేసిన వ్యక్తిని గుర్తించారు. ఈ క్రమంలో షేక్ నయీమ్ అనే వ్యక్తి మద్యానికి అలవాటు పడి ఎటువంటి పని చేయకుండా చిల్లర దొంగతనాలకు అలవాటు పడి జీవితం కొనసాగిస్తూ ఉండేవాడని తెలిపారు. తాగడానికి డబ్బులు లేకపోవడంతో నిజామాబాద్ ఆర్. ఆర్ చౌరస్తా వద్ద గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద పార్క్ చేసిన ఆటోను దొంగతనం చేసి నాందేడ్ లో విక్రయించడానికి వెళ్తుండగా పక్కా సమాచారంతో పోలీసులు అర్సపల్లి బైపాస్ వద్ద నయీమ్ ని ఆటో తో సహా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. నేరం చేసిన నయీమ్ ని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించారు. కేసు చేదించిన ఎస్ ఐ శ్రీనివాస్, ఐడి పార్టీ సిబ్బంది, 5వ టౌన్ పోలీసు సిబ్బందిని సిఐ అభినందించారు.

ఫీజు పోరు దీక్ష కు తరలిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి): ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలనే డిమాండ్ తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుతో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్ లో నిర్వహిస్తున్న "ఫీజు పోరు దీక్షకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్ మెంట్ , స్కాలర్ షిప్ డబ్బులు విడుదల కాకపోవడంతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేసి నిరుపేద విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్ తో పాటు దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, బగ్గలి అజయ్, చంద్రకాంత్, సాయి బసవ, దయానంద్, సందేశ్, సందీప్, నరేష్, శివ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



మధిరలో ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసిన మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

మధిర,(సింగిడి): ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, బి .ఆర్. ఎస్ పార్టీ మాజీ లోక్ సభా పక్ష నేత నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను మధిరలో బి .ఆర్ .ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ పట్టణ, రూరల్ కమిటీ నాయకులు మధిర మెయిన్ రోడ్డు నందు ఉన్న వినాయకుడి గుడిలో నామా నాగేశ్వరరావు పేరున ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపించారు. కార్యక్రమాల్లో మధిర పట్టణ పార్టీ అధ్యక్షులు పల్లబోతు వెంకటేశ్వర రావు, మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, మాజీ సహకార సంఘం అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్, మధిర మున్సిపాలిటీ 19వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ వై వెంకట అప్పారావు, మండల పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, మధిర శివాలయం మాజీ అధ్యక్షులు వంకాయల పాటి నాగేశ్వరరావు, కొట్టారు రాఘవరావు, ధీరావత్ మాధవి, బొగ్గుల వీరారెడ్డి, ముత్తవరపు ప్యారి, ఆళ్ల నాగబాబు, పరిశ శ్రీనివాసరావు, చిదిరాల రాంబాబు, అబ్బుల్ కురేషి, పెద్దపూడి సుధాకర్, కోటిరెడ్డి, కుర్ర రంజిత్ కుమార్, లంకి మల్లనాగేశ్వరరావు, దోర్నాల కొండలరావు, చెరుకూరి కృష్ణారావు, ఆర్ఎంపి మల్లికార్జున రావు, దిల్,ఎరువ నాగరాజు, మల్లెల లింగయ్య, శీలం శివ, గొల్లప్రోలు కిరణ్, కర్నాటి శశి, కర్నాటి నాగేశ్వరరావు, తిరుపతి సతీష్, పులి గోపి తదితర నాయకులు పాల్గొన్నారు.



రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలి...

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు ఐక్యత చాటాలి

ఆర్మూర్, వ(సింగిడి): దేశవ్యాప్తంగా 83% శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ వర్గాల ప్రజలు చైతన్యం చెంది, ఐక్యతతో రాజ్యాధికారం చేపట్టినప్పుడే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని,ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ సంఘం కమ్మర్‌పల్లి మండల కన్వీనర్ పాలెపు రాజేశ్వర్, ఆదర్శ సంఘం అధ్యక్షులు పెండ శంకర్, కార్యదర్శి చంద్రకంటి దామోదర్, ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ న్యాయవాది పోడేటి శేఖర్, షెడ్యూల్ కులాల సంఘం అధ్యక్షులు మందే ముత్తన్న, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కమిటీ సభ్యులు పడాల మల్లేష్, మైనార్టీ అధ్యక్షులు మసూద్, బిసి వడ్డెర సంఘం నాయకులు ఇరగ దిండ్ల సాయన్న, బీసీ నాయ కులు తోపారం మోహన్ లు పిలుపునిచ్చారు. ఆదివారం బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండలంలోని ఆశ కొత్తూరు గ్రామంలో బి.సి, ఎస్. సి, ఎస్.టి సంఘం మండల కన్వీనర్ ఆధ్వర్యంలో ఆదివారం మహనీయులైన మాన్య వర్ కాన్షీరామ్ 98వ జయంతి వేడుకలను గ్రామ అభివృద్ధి కమిటీ భవనంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల నాయకుల ఆధ్వర్యంలో మాన్యవార్ కాన్సిరాం జయంతి వేడుకలను పురస్కరించుకొని జ్యోతిని వెలిగించి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు ఫూలే, కొమురం భీమ్, బాబు జగ్జీవన్ రామ్, మాన్యవార్ కాన్సిరాం లు అట్టడుగు వర్గాల ప్రజలైన, అధిక శాతం కలిగి ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, వర్గాల ప్రజల కోసం ముందు చూపుగా రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా, రాజ్యాంగంలో సైతం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు ఐక్యతతో ముందుకు సాగి రాజాధికారం చేపట్టుకున్నప్పుడే, అట్టడుగు అణగారిన ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన మహనీయులని వారు కొనియాడారు. యూపీలో ఉన్న అగ్రవర్ణాల ప్రజలను కాదని, తక్కువ శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను ప్రజలను చైతన్యం చేసి రాజ్యాధికారం చేపట్టడం జరిగిందన్నారు. వారి బాటలోనే ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ విశ రాధాన్ తెలంగాణాలో అన్ని గ్రామాలలో పర్యటిస్తూ, 15% ఉన్న అగ్రవర్ణాలు రాజ్యాధికారం చేపట్టి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు తూతూ మంత్రంగా ఉచిత పథకాల పేరుతో అణగారిన అట్టడుగు వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మోసం చేసి బీసీ వర్గాల ప్రజలను మోసం చేస్తూ, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల అభివృద్ధికి మరింత మోసం చేస్తుందన్నారు. బీసీ సంఘాలు సైతం బీసీల రిజర్వేషన్లకు పోరాడుతుందని, రిజర్వేషన్ అమలు అయ్యేవరకు ఎస్సీ,ఎస్టి,బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు సైతం మద్దతు తెలుపుతున్నారని, బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని వారు పేర్కొన్నారు.



రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



జమ్మికుంట, (సింగిడి): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన వడ్లకొండ విజయకృష్ణ (40) అనే వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం అరటి పండ్ల అమ్ముతూ జీవనం కొనసాగించే విజయ్ కృష్ణ గత కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతూ సైక్రియాటిస్ట్ కు చూపించిన వ్యాధి నయం కాకపోవడంతో తీవ్ర మనస్థాపం చెందాడు. ఈ తరుణంలో ఆదివారం సాయంత్రం గూడ్స్ రైలు కింద తలపెట్టి ఆత్మహత్యకు పాల్పడినట్టు పేర్కొన్నాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

ప్రజావాణి కార్యక్రమం రద్దు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



గద్వాలబ్యూరో,(సింగిడి): ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 16న రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకట నలో తెలిపారు.ఈనెల 16 నుంచి 18 వరకు ఐడిఓసి లో జనాభా గణనపై అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. తదు పరి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం గురించి ప్రజలకు మళ్ళీ తెలియజేయడం జరుగుతుందని, ఇట్టి విషయం గుర్తించి ప్రజలు అసౌకర్యానికి గురి కాకూడని తెలిపారు.

చిన్నారుల ప్రాణ భద్రతపై పోలీసుల అప్రమత్తత

బావుల వద్ద ప్రమాదాలు నివారించేందుకు అవగాహన కార్యక్రమం

గద్వాల బ్యూరో (సింగిడి):
జోగులాంబ గద్వాల్ జిల్లాలో మల్దకల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న బావుల వద్ద ఇటీవల చిన్నారులు ఎక్కువ సంఖ్యలో ఈత కొట్టడానికి వస్తుండటంతో వారి భద్రతను దృష్టిలో పెట్టుకొని మల్దకల్ పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, మల్దకల్ ఎస్ఐ శ్రీహరి సూచనలతో పోలీసు కానిస్టేబుల్స్ బీమరాయుడు, సుధాకర్ లు మండలంలోని పలు గ్రామాల్లోని బావుల వద్దకు వెళ్లి అక్కడ ఈతకు వచ్చిన చిన్నారులకు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పోలీసులు చిన్నారులకు పలు జాగ్రత్తలు సూచించారు. పిల్లలు ఎప్పుడైనా బావులకు ఈత కొట్టడానికి వెళ్లాలనుకుంటే ముందుగా ఇంట్లో తల్లిదండ

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

Singidi శనివారం 11-7-2026???

విద్యార్థుల మానసిక శారీరక అభివృద్ధికి క్రీడలు అవసరం

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో హ్యాపీ సండే కార్యక్రమం.

చిత్రలేఖన పోటీల విజేతలకు బహుమతులు

నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,



కరీంనగర్, (సింగిడి): నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆదివారం మల్టీ పర్పస్ మైదానంలో హ్యాపీ సండే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ప్రాంతీయ మున్సిపల్ పరిపాలన అధికారి షాహిద్ మసూద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.పారిశుధ్య విభాగం నిర్వహణలో పాఠశాల విద్యార్థుల కోసం యోగాభ్యాసం, నృత్య కార్యక్రమాలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. స్వచ్ఛ భారత్ భావనపై ఏర్పాటు చేసిన చిత్రలేఖన పోటీలలో సుమారు వంద మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ బహుమతులు అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ, విద్యార్థులు మానసికంగా, శారీరకంగా సమతుల్యంగా అభివృద్ధి చెందాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా అన్ని రంగాలలో ప్రతిభ కనబరచాలని పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ దిలీప్ కుమార్, ఆరోగ్యాధికారి సుమన్, పర్యావరణ ఇంజనీర్ స్వామి, రమేష్ తదితరులు, పారిశుధ్య విభాగం అధికారులు పాల్గొన్నారు.

వాకర్స్‌కు అన్ని వసతులు కల్పిస్తాం





హుజూరాబాద్, (సింగిడి):హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు ఆదివారం ఉదయం హై స్కూల్ గ్రౌండ్ లో పర్యటించారు.వాకర్స్ అసోసియేషన్ తో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.రోజు ఉదయం ,సాయంత్రం వందల మంది హై స్కూల్ గ్రౌండ్ లో వాకింగ్ చేస్తూ ఉంటారని సౌకర్యాలు ఇంకా మెరుగుపరచాలని ,వాకింగ్ కు వచ్చే వారికి ఎదురవుతున్న సమస్యలను వాకర్స్ అసోసియేషన్ సభ్యులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వాటిని త్వరలో పరిష్కరిస్తామని , వాకర్స్ కు అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వాకర్స్ కి జిమ్ పరికరాలు ఏర్పాటు చేసి గ్రౌండ్లో పచ్చదనాన్ని పెంచి ,పారిశుద్ధ్య సమ స్యలు రాకుండా చేస్తానన్నారు. అనంతరం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు చైర్మన్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాళ్లపల్లి రమేష్, ఇల్లందుల సమ్మయ్య, బోరగాల మొగిలి, కొయల్కర్ భారతి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సామెల్ వ్యాఖ్యలను సమర్థించడం సిగ్గుచేటు

వేద పండితులపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్

కాంగ్రెస్ కులాలు, మతాల మధ్య విభేదాలు పెంచుతోంది

బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ వేణు ప్రసాద్



కరీంనగర్,(సింగిడి): కరీంనగర్: వేద పండితులు ఆశీర్వచనం అందించిన సందర్భంలో ఎమ్మెల్యే సామెల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను సమర్థించడం సిగ్గుచేటని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ విమర్శించారు. ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కవ్వంపల్లి సత్యనారాయణ నియామకాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సభలో వేద బ్రాహ్మణులు ఆశీర్వచనం ఇస్తుండగా ఎమ్మెల్యే సామెల్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయన ఆరోపించారు. ఆ వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాల్సిన బదులు, వాటిని సమర్థించే ప్రయత్నం చేయడం తగదన్నారు. అలాగే బీజేపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌పై అనవసర ఆరోపణలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఎమ్మెల్యే సామెల్ వ్యాఖ్యలను ఖండించాల్సిన కవ్వంపల్లి సత్యనారాయణ వాటిని సమర్థిస్తూ, వ్యవహరించడం బాధాకరమన్నారు. బీజేపీని బ్రాహ్మణుల పార్టీగా, దళిత వ్యతిరేక పార్టీగా పేర్కొనడం అవాస్తవమని మండిపడ్డారు. దళితులకు గౌరవ స్థానం కల్పించిన చరిత్ర బీజేపీకే ఉందని, అంబేద్కర్‌ను గౌరవించిన పార్టీ కూడా బీజేపీయేనని పేర్కొన్నారు. దళితుడిని దేశ రాష్ట్రపతిగా చేసిన ఘనత కూడా బీజేపీదేనని అన్నారు.బీజేపీ అన్ని కులాలు, మతాలకు సముచిత ప్రాధాన్యత ఇవ్వడంతోనే దేశ ప్రజల విశ్వాసం పొందిందని, అదే కారణంగా మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ మాత్రం కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టిస్తూ రాజకీయ లాభాలు పొందాలని చూస్తోందని ఆరోపించారు.హిందూ సనాతన ధర్మం, వేద పండితులను కించపరచే హక్కు కాంగ్రెస్‌కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సామెల్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు సమర్థిస్తున్నారా లేదా ఖండిస్తున్నారా అనే విషయంపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు పొన్నం మొండన్నా, మాసం గణేష్, మ్యాకల వెంకటేష్, జాడి బాలరెడ్డి, కేపిపి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఈద్గా స్థల పరిశీలన



ధర్మపురి (సింగిడి): రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని సామూహికసమాజ్ కోసం అవసరమైన ఏర్పాట్లు, స్థల పరిశుభ్రత, తాగునీరు మరియు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి రాజు మున్సిపల్ అధికారులకు సూచించారు.ధర్మపురి పట్టణంలో ముస్లింలు నమాజ్ నిర్వహించుకునే ఈద్గా స్థలాన్ని మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. జగిత్యాల రోడ్ హెలిప్యాడ్ సమీపంలో ఉన్న ఈద్గా స్థలం,నర్సయ్యపల్లె రోడ్ వద్ద ఉన్న మసీదు ప్రాంగణాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి రాజు మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ రావు కలిసి పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్యాల గంగాధర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాడు మాట ఇచ్చిండు

నేడు నెరవేరుస్తుండు...

ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కౌన్సిలర్ పొనగంటి రాము



జమ్మికుంట, (సింగిడి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గెలిచిన తర్వాత మరిచిపోతున్న నాయకులను ఈ రోజుల్లో మనం చూస్తున్నాం. కానీ గెలిచిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల హృదయాలను గెలుచుకుంటున్న యువ నాయకుడు కౌన్సిలర్ పొనగంటి రాము.జమ్మికుంట పట్టణంలోని 9వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ పొనగంటి రాము ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చిన ప్రకారం వార్డులో ఆడపిల్ల పెండ్లి కి పదివేల రూపాయలు. ఆడపిల్ల పుడితే 5000 రూపాయలు ఫిక్స్ చేసి బాండ్ ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. నాడు ఇచ్చిన మాట ప్రకారం నేడు 9వ వార్డులో కంది స్వరూప మల్లయ్య కుమార్తె వివాహానికి. వార్డ్ కౌన్సిలర్ పొనగంటి రాము ఆయన సతీమణి పొనగంటి స్వప్న సతీ సమేతంగా పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పదివేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాము మాట్లాడుతూ మాట ఇచ్చిన ప్రకారము కట్టుబడి ఉంటానని తన వార్డు ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ఇకముందు ఏ ఆడబిడ్డ పెళ్లి అయినా అమ్మాయి జన్మించిన వార్డులోని ప్రజలకు ఏ ఆపద వచ్చిన వారి వెంటే ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వార్డు యువకులు మిత్రులు పాల్గొన్నారు.

ఈద్గాలో అభివృద్ధి పనులు ప్రారంభించిన

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్

ఎన్నికల హామీని నెరవేర్చిన కౌన్సిలర్‌ను అభినందించిన చైర్మన్..



జమ్మికుంట, (సింగిడి): మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట లో గత మున్సిపల్ ఎన్నికల సమయంలో ముస్లిం లకు ఇచ్చిన హామీని నెరవేర్చిన కౌన్సిలర్ ఎగిత సుజాత అశోక్. ఆదివారం మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మున్సిపల్ పరిధిలోని 13 వ వార్డులో రంజాన్ పర్వదినం పురస్కరించుకొని నమాజ్ చేసుకోవడం కోసం ఈద్గా లో ఎన్నికల సమయంలో స్థానిక కౌన్సిలర్ ఎగిత సుజాత అశోక్ ఈద్గా లో నమాజ్ చేసుకోవడం కోసం స్థలంలో మరమ్మతులు చేస్తానని ఇచ్చిన హామీని గెలిచిన నెల రోజుల వ్యవధిలోనే పనులు ప్రారంభించి తన మాటను నిలబెట్టుకున్నాడు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చిన కౌన్సిలర్ సుజాత అశోక్ ని అభినందించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ,ఎవరైనా ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇస్తారు కానీ ఇచ్చిన హామీలను కొంతమంది మాత్రమే నెరవేరుస్తారని అలాంటి వారిలో ఎగిత సుజాత అశోక్ హామీలు అమలు చేయడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. మిగతా కౌన్సిలర్లు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని మన పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆబాది జమ్మికుంట ప్రజలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ కౌన్సిలర్లతో కలిసి వార్డు ల సందర్శన





జమ్మికుంట, (సింగిడి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 13, 14, 29 వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ కౌన్సిలర్లు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్ష మేరకు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను మీ కౌన్సిలర్ల దృష్టికి తీసుకొని వస్తే వారి ద్వారా సమస్యలను పరిష్కరిస్తామని పట్టణ ప్రజల సంక్షేమమే మాకు ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. 13, 14, 29వ వార్డు ప్రజలు తమ సమస్యలను తెలిపారని కచ్చితంగా వాటిని అమలు చేస్తామని ఈ సందర్భంగా చైర్మన్ పేర్కొన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ సిసి రోడ్ల నిర్మాణం వీధి దీపాల సమస్య ఎక్కువగా ఉందని కొన్నిచోట్ల మిషన్ భగీరథ నీరు రావడంలేదని ప్రజల నుండి ఫిర్యాదులు అందాయని మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కౌన్సిలర్లు ముందుండాలని వారి సమస్యలను తెలుసుకొని పాలకవర్గం దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో చర్చించి ఆ సమస్యలను పరిష్కరిద్దామని తెలిపారు. మనల్ని గెలిపించిన ప్రజలకు వారి సమస్యలను పరిష్కరించి మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఏ సుజాత అశోక్ వైఎస్ఆర్ శిరీష రవి మాచర్ల రాజు తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

బహుజన సంకల్ప సభకు బయలుదేరిన బీఎస్పీ నాయకులు..



జమ్మికుంట,(సింగిడి):: బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరాం 92వ జయంతి సందర్భంగా ఆదివారం అదిలాబాద్ జోన్ సిరిసిల్లలో నిర్వహించనున్న బహుజన రాజ్యాధికార సంకల్ప సభకు జమ్మికుంట ప్రాంతం నుండి బీఎస్పీ నాయకులు భారీగా బయలుదేరారు.ఈ సందర్భంగా బీఎస్పీ సీనియర్ నాయకులు మారపల్లి మొగిలయ్య మాట్లాడుతూ, మాన్యవర్ కాన్షిరాం తన ఉన్నత ఉద్యోగాన్ని త్యాగం చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు మరియు అగ్రవర్ణ పేదలకు రాజ్యాధికారం సాధించాలనే లక్ష్యంతో బహుజన సమాజ్ పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. ఆయన దూరదృష్టితో ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్న కుమారి మాయావతిని రాజకీయాల్లోకి తీసుకువచ్చి, ఆమెను నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేయించిన ఘనత కాన్షిరాంకే దక్కుతుందని తెలిపారు.బహుజనుల ఐక్యతతోనే సమాజంలో సమానత్వం సాధ్యమని, రాజ్యాంగ పరిరక్షణతో పాటు సామాజిక న్యాయం కోసం బహుజన సమాజం ఒక్కటై ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. కాన్షిరాం జయంతి సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు పెద్ద సంఖ్యలో బహుజన రాజ్యాధికార సంకల్ప సభకు హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు డాక్టర్ అంబాల ప్రభాకర్ ((ప్రభు), వీణవంక మండలం దేశాయిపల్లి మాజీ సర్పంచ్ కొయ్యడ లావణ్య లక్ష్మణ్, మామిండ్ల మల్లయ్య, దాసారపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ ఈటెక్నో పాఠశాలలో తెలంగాణ అంతర్రాష్ట్ర కరాటే పోటీలు

క్రీడలు విద్యార్థుల ఆత్మరక్షణ, వ్యక్తిత్వ వికాసానికి అవసరమని ప్రముఖుల అభిప్రాయం



కరీంనగర్, (సింగిడి): కొత్తపల్లి ప్రాంతంలోని అల్ఫోర్స్ ఈ--టెక్నో పాఠశాలలో తెలంగాణ అంతర్రాష్ట్ర కరాటే పోటీల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ బాబు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, కరాటే ఇన్‌స్పెక్టర్ వసంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కరాటే క్రీడ ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగకరమని, ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన క్రీడగా నిలిచిందని తెలిపారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, వాటిలో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని సూచించారు. ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీ సేందుకు క్రీడలు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.జపాన్, చైనా వంటి దేశాల్లో కరాటేకు విశేష ప్రాధాన్యం ఉందని, ఈ క్రీడ ద్వారా నైపుణ్యాలు పెంపొందించుకోవడంతో పాటు భవిష్యత్‌లో మంచి అవకాశాలు కూడా లభిస్తాయని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభ ప్రశంసనీయం అని అభినందించారు.డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక లతో క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు ఈ పోటీలకు హాజరై పోరాట స్ఫూర్తిని ప్రదర్శించడం అభినందనీయమని అన్నారు.ఈ పోటీలలో సుమారు 450 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పాల్గొని బంగారు, రజత, కాంస్య పతకాలను సాధించారు. పాల్గొన్న క్రీడాకారులకు అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో భోజన, వసతి సదుపాయాలు కల్పించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన శిక్షకులు, నిర్వాహకులు, న్యాయనిర్ణేతలు పాల్గొన్నారు.

భారీ సైబర్ మోసాల ముఠా బట్టబయలు

ఆపరేషన్ క్రాక్‌డౌన్ లో భాగంగా మ్యూల్ బ్యాంకు ఖాతాలు సృష్టించి సైబర్ మోసాలకు సహకరించిన ముఠా పట్టివేత 12 మంది అరెస్ట్



కరీంనగర్, (సింగిడి):: జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కరీంనగర్ పోలీసులు చేపట్టిన "ఆపరేషన్ క్రాక్‌డౌన్"లో భాగంగా పెద్ద సైబర్ మోసాల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. సైబర్ మోసాలకు ఉపయోగించే మ్యూల్ బ్యాంకు ఖాతాలను సృష్టించి సరఫరా చేస్తున్న ప్రధాన సూత్రధారితో పాటు మొత్తం 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు దర్యాప్తులో ఈ ముఠా కార్యకలాపాలు బయటపడ్డాయి. నిందితులు అమాయకుల పేర్లతో లేదా తమ పేర్లతో వివిధ బ్యాంకుల్లో సేవింగ్స్, కరెంట్ ఖాతాలు తెరిచి వాటికి సంబంధించిన పాస్‌బుక్‌లు, ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులను ఇతర సైబర్ నేరగాళ్లకు విక్రయించేవారు. ఆ ఖాతాల ద్వారా మోసాలకు గురైన బాధితుల డబ్బును మారుస్తూ ఉపసంహరించుకునే విధంగా వ్యవస్థీకృతంగా పనిచేసినట్లు పోలీసులు తెలిపారు.సుదీర్ఘ దర్యాప్తు అనంతరం ప్రధాన నిర్వాహకుడు ముదుగంటి రాజేశ్వర్ రెడ్డి (22)తో పాటు కరీంనగర్‌కు చెందిన మరో 11 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో సందగిరి సాయి వర్ధన్, కాలిదాస్ కౌశిక్, ములంకుల రాజ్‌కుమార్, బండి సాయి కృష్ణ, అడవెల్లి సాయి కార్తిక్, మీర్ జామీ ఉద్దీన్, మహమ్మద్ జవాద్ ఖాన్, సర్దార్ దల్జీత్ సింగ్, పల్లెర్ల అజయ్, నిర్మల్ల శివ, దిద్దే సాయి చరణ్ ఉన్నారు.ఈ ముఠా సభ్యులు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని టూ టౌన్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్లలో నమోదైన మొత్తం తొమ్మిది సైబర్ మోసాల కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల వద్ద నుండి బ్యాంకు ఖాతాలకు సంబంధించిన పత్రాలు, బ్యాంకు కిట్లు తదితర కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో మరింత దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసును ఛేదించిన టౌన్ ఏసీపీ వెంకటస్వామి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.ఇతరుల కోసం బ్యాంకు ఖాతాలు తెరవడం, ఏటీఎం కార్డులు లేదా సిమ్ కార్డులను తెలియని వ్యక్తులకు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలు సైబర్ నేరాలకు దారితీస్తాయని పోలీసులు ప్రజలను హెచ్చరించారు.

కరీంనగర్‌లో ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ

సనాతన ధర్మంలో ఉగాది నుంచే నూతన సంవత్సర ప్రారంభమని పేర్కొన్న ఇప్ప లచ్చన్న



కరీంనగర్, (సింగిడి): కరీంనగర్‌లో ఆదివారం తెలుగు నూతన సంవత్సరం 2026 ఉగాది క్యాలెండర్‌ను మేయర్ కోలగాని శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కరీంనగర్ విభాగ్ ప్రముఖ్ ఇప్ప లచ్చన్న మాట్లాడుతూ, సనాతన ధర్మంలో ఉగాది క్యాలెండర్‌కు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉందన్నారు. ఆంగ్ల సంవత్సరంలా జనవరి నుండి కాకుండా ఉగాది నుంచే నూతన సంవత్సర వ్యవహారాలు ప్రారంభమవుతాయని వివరించారు.ఈ క్యాలెండర్‌ను కరీంనగర్ మేయర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం ఆనందకరంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బండ రమణారెడ్డి, జిల్లా ధర్మవరం నిధి ప్రముఖ్ లంబు సుధాకర్ రెడ్డి, అడ్వకేట్ కే. ప్రభాకర్, ఫుల్ టైమర్ శంకర్, నరసయ్య, లక్ష్మీరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



హుస్నాబాద్, (సింగిడి):-అక్కన్నపేట మండలం పోతారం (జె) గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



మహోత్సవ కార్యక్రమంలో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు వొడితల సతీష్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోతారం(జే) గ్రామస్తులు స్థానిక ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

శివాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన విలాసాగర్ గ్రామస్తులు..

వేద మంత్రోచ్ఛరణల మధ్య పనుల ప్రారంభం..

దాతల సహకారంతో త్వరగా ఆలయ నిర్మాణం పూర్తి చేస్తాం

ప్రత్యేక పూజలు పాల్గొన్న ఆలయ కమిటీ..





జమ్మికుంట, (సింగిడి): జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. విలాసాగర్ గ్రామ అర్చకులు సముద్రాల కిషోరాచార్య హర్ష శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించారు. నూతన నిర్మాణ ఆలయ కమిటీ అధ్యక్షులు తిప్పారపు బాబురావు గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీధర్ లు మాట్లాడుతూ, విలాసాగర్ గ్రామ ప్రజల చిరకాల స్వప్నమైనటువంటి నూతన శివాలయ నిర్మాణానికి నేడు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఆలయ నిర్మాణానికి గ్రామ వాస్తవ్యులు స్థలదాత రేగేళ్ల శివశంకర వరప్రసాద్ ప్రవంతి దంపతుల తోపాటు దాతల సహకారంతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో ఎలాంటి ఆటంకం లేకుండా అనుకున్న సమయానికి ఆలయ నిర్మాణ పూర్తి చేస్తామని వారు తెలిపారు. ఆలయ నిర్మాణం పూర్తి అయ్యేవరకు అందరి సహకారం అందించాలని ఇప్పటికే ఎంతోమంది భక్తులు తమకు తోచిన విధంగా ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తున్నారని వారు తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం కుల మతాలకు అతీతంగా కలిసికట్టుగా శ్రమించి ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామని ఇందుకోసం అందరిని కలుస్తామని వారు పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి అందరి సహకారం అవసరమని ఎవరైనా తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అర్థిక చేయూతను అందించాలని దీనికోసం కమిటీ ఆధ్వర్యంలో చందాలు జమ చేస్తున్నామని దాతలు ఎవరైనా సరే నేరుగా మమ్మల్ని సంప్రదించి ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం తో పాటు ఆలయ నిర్మాణ కమిటీ దాతలు పాల్గొన్నారు.

రజక కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు కేటాయించాలి

రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం, వృద్ధ కార్మికులకు నెలకు రూ.5,000 పెన్షన్ ఇవ్వాలి

తెలంగాణ రజక సంఘం అధ్యక్షుడు పూసాల సంపత్



కరీంనగర్, (సింగిడి):రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో రజక కార్పొరేషన్ పునర్నిర్మాణానికి రూ. 500 కోట్లు కేటాయించాలని తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో అగ్రవర్ణ ఆధిపత్య పాలన కొనసాగుతోందని ఆయన విమర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొమ్మెరలో అగ్రవర్ణాల దాడిలో రెండు నెలల పసిపాప మృతి చెందడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో ఎనిమిది మంది పాల్గొన్నప్పటికీ కేవలం ఐదుగురినే అరెస్టు చేయడం సరైన చర్య కాదన్నార


singidinews@gmail.com



రోషన్ కనకాల కొత్త మూవీ ప్రారంభం

టాలీవుడ్ యువ నటుడు రోషన్ కనకాల కథానాయకుడిగా ఓ వినూత్నమైన భారీ ప్రాజెక్ట్ అధికారికంగా పట్టాలెక్కింది. గత చిత్రాలకు పూర్తి భిన్నంగా, సరికొత్త సైన్స్ ఫిక్షన్ రొమాంటిక్ కామెడీ కథాంశంతో తెరకెక్కనున్న ఈ చిత్రం హైదరాబాద్‌లో అత్యంత ఘనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. వైవిధ్యభరితమైన కథలను వెండితెరపై ఆవిష్కరించడంలో దిట్ట అయిన ప్రముఖ దర్శకుడు వి.ఐ. ఆనంద్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి కథ, స్క్రీన్‌ప్లే అందించడమే కాకుండా, స్వయంగా సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం విశేషం. ఈ చిత్రంతో విజయ్ కె. కమిశెట్టి దర్శకుడిగా టాలీవుడ్‌కి పరిచయం అవుతున్నారు. సైన్స్ ఫిక్షన్, ఫాంటసీ, ప్రేమ, వినోదం వంటి అన్ని రకాల వాణిజ్య అంశాలను కలగలిపి ప్రేక్షకులను ఒక సరికొత్త ఊహాజనిత ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఈ కథను సిద్ధం చేశారు. ఈ చిత్రంలో రోషన్ కనకాల సరసన గహోజీ కథానాయికగా నటిస్తోంది. ఇక అత్యంత వైభవంగా జరిగిన ఈ ముహూర్పు వేడుకకు టాలీవుడ్ ప్రముఖులు హాజరై చిత్ర యూనిట్‌కు బెస్ట్ విషెస్ తెలియజేశారు. యువ హీరో నిఖిల్ సిద్ధార్థ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టగా, టాలీవుడ్ టాప్ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేసి చిత్ర బృందాన్ని ఆశీర్వదించారు. విజువల్ వండర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమా టైటిల్‌ను మేకర్స్ ప్రస్తుతం సస్పెన్స్‌గా ఉంచారు, త్వరలోనే టైటిల్ పూర్తి నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు. అన్ని హంగులు అద్దుకుని త్వరలోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్‌ను జరుపుకోనుంది.

యూరప్ టూర్‌కు ప్రభాస్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్', హను రాఘవపూడి డైరెక్షన్‌లో వస్తున్న 'ఫౌజీ' చిత్రాలతో పాటు బ్లాక్‌బస్టర్ హిట్స్ 'సలార్', 'కల్కి 2898' సీక్వెల్స్ కూడా ఆయన చేతిలో ఉన్నాయి. అయితే.. బ్యాక్ టు బ్యాక్ షూటింగ్‌లతో తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్, త్వరలోనే కాస్త బ్రేక్ తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ హైదరాబాద్‌లో 'స్పిరిట్' సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. హీరో ప్రభాస్ మరియు హీరోయిన్ త్రిప్తి డిమ్రి పై కొన్ని కీలక సన్నివేశాలతో పాటు యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్నారు. ఇక స్పిరిట్ లేటెస్ట్ షెడ్యూల్ పూర్తయిన వెంటనే ప్రభాస్ ఒక చిన్న విరామం తీసుకోనున్నారు. సుమారు పదిరోజుల పాటు వెకేషన్ కోసం ఆయన యూరప్ వెళ్లనున్నట్లు సమాచారం. యూరప్ టూర్ ముగించుకుని తిరిగొచ్చిన తర్వాత, ప్రభాస్ తన పూర్తి ఫోకస్‌ను 'ఫౌజీ' సినిమా పై పెట్టనున్నట్లుగా తెలుస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడిక్ లవ్ స్టోరీగా రాబోతున్న ఈ చిత్రంతో ఇమాన్వి హీరోయిన్‌గా పరిచయమవుతోంది. ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకోగా.. బ్యాలెన్స్ షూటింగ్‌ను కంప్లీట్ చేసే ఎ÷-లానింగ్‌లో ఉన్నాడు డార్లింగ్. ఆ తర్వాత స్పిరిట్ పూర్తి చేసి.. కల్కి 2 సెట్స్‌లో జాయిన్ అవనున్నాడు. ఇక ఆ తర్వాత సలార్ 2 సెట్స్ పైకి వెళ్లనుంది. ప్రస్తుతానికి ప్రభాస్ ఈ భారీ లైనప్‌తో బిజీగా ఉన్నాడు. అందుకే.. ఒక స్మాల్ బ్రేక్ తీసుకుంటున్నాడని చెప్పొచ్చు.



సినిమా సింగిడి
Cinma Singidi
శనివారం
11-7-2026

విజయ్ జన నాయగన్‌కు ఎ సర్టిఫికెట్

పలు మార్పులు సూచించిన సెన్సార్ బోర్డు

తమిళనాడు సీఎం, నటుడు విజయ్

కథానాయకుడిగా, హెచ్.వినోద్ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన 'జన నాయగన్' చిత్రం ఎట్టకేలకు సెన్సార్ పనులు పూర్తి చేసుకుంది. దాదాపు ఏడు నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత సెన్సార్ బోర్డు ఈ సినిమాకు 'ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. అయితే మొత్తం మూడు గంటల నిడివితో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాలో దాదాపు 12 కీలక మార్పులు చేయాలని బోర్డు సూచించింది. ఇందులో భాగంగా విజయ్ నేతృత్వంలోని రాజకీయ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' ప్రస్తావన ఉన్న డైలాగ్‌లను పూర్తిగా తొలగించాల్సి ఉంటుందని. అలాగే 'అంబేద్కర్ చట్టం' అనే డైలాగ్‌ను మార్చాలని, ఓ పుస్తకం కవర్‌పై అంబేద్కర్ ఉన్న విజువల్స్‌ను సవరించాలని బోర్డు స్పష్టం చేసింది. ఇక దేశభక్తికి సంబంధించిన అంశాల్లో భాగంగా భారత జాతీయ జెండా కింద పడుతున్నట్లు ఉన్న ఒక కీలకమైన షాట్‌ను పూర్తిగా తొలగించాలని ఆదేశించింది. వీటితో పాటు సినిమాలో 'రంగనాథర్', 'ఓం' అనే పదాలతో పాటు 'ఆపరేషన్ మేలుహా' వివరణలో వచ్చే 'న్యూ ఇండియా' అనే పదాన్ని మ్యూట్ చేయాల్సిందిగా పేర్కొంది. సమాజంలో సున్నితమైన అంశాలకు సంబంధించి ఒక చిన్నారిని తగలబెడుతున్నట్లు ఉన్న విజువల్స్‌ను పూర్తిగా తొలగించి, వాటి స్థానంలో వేరే విజువల్స్ రీప్లేస్ చేయాలని బోర్డు వెల్లడించింది. అలాగే సినిమాలో 'షీలా రాణి' అనే పేరు ఎక్కడ వచ్చినా మార్చాలని, అంతర్జాతీయ అంశాలకు సంబంధించిన సద్దాం హుస్సేన్ ఉరితీత డైలాగ్‌ను కూడా మ్యూట్ లేదా రీప్లేస్ చేయాలని సూచించింది. వీటితో పాటు మరికొన్ని సన్నివేశాల్లో వచ్చే వివాదాస్పద పదాలను కూడా మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డు ఆదేశాల జాబితాలో పేర్కొంది. ఈ సినిమాలో విజయ్‌కు జోడీగా పూజా హెగ్డే నటించగా, మమితా బైజు కీలక పాత్ర పోషించిన ఈ చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ భారీ మార్పులన్నింటినీ పూర్తి చేసుకుని జులై 24న 'జన నాయగన్' థియేటర్‌లలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది.





కొత్త కథనంతో లెనిన్

అఖిల్ నటనా తీరు అద్భుతం

ట్రైటిల్ ప్రకటించిన నాటి నుంచీ అఖిల్ 'లెనిన్' సినిమాపై అంచనాలు మొదలయ్యాయి. అఖిల్ రగ్గడ్ గెటప్, కథా నేపథ్యం, ప్రచార చిత్రాలు, విడుదలైన పాటలు.. ఇవన్నీ సినిమా పై ఆసక్తిని పెంచాయి. అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మాతలు కావడంతో కచ్చితంగా సినిమా బావుంటుందని ఆడియన్స్ ఫిక్సయిపోయారు. అఖిల్ కెరీర్ లో 'లెనిన్'కి వచ్చినంత హైప్ మరే సినిమాకూ రాలేదన్నది నిజం. ఎట్టకేలకు ఈ శుక్రవారం 'లెనిన్'గా అఖిల్ థియేటర్లలోకి అడుగపెట్టాడు. ఇది రాయలసీమలోని రామాపురం అనే గ్రామం పగలకు, ప్రతీకారాలకు దూరంగా ఉంటుంది. రక్తం ఆ నేలను అప్పటివరకూ తాకలేదు. ఆ ఊరిలో సంప్రదాయ జాతర జరుగుతుండగా, ఓ పదేళ్ల పిల్లాడు ఆ ప్రాంతంలోకి అడుపెట్టాడు. అ పిల్లాడి పేరు 'లెనిన్'. అమ్మా నాన్న లేని అనాథ అయిన లెనిన్‌ని ఆ ఊరి పెద్దావిడ (ఈశ్వరీరావు) అక్కున చేర్చుకుంది. ఆమె కొడుకైన వసంత్ (ప్రమోద్ పంజు)తో లెనిన్‌కి బలమైన స్నేహబంధం ఏర్ప డింది. వసంత్‌తో పాటు లెనిన్ కూడా ఆ ఇంట్లోనే పెరిగి పెద్దయ్యాడు.. కట్ చేస్తే.. కొన్నేళ్ల తర్వాత లెనిన్ జైలు నుంచి విడుదలయ్యాడు. ఆ ఊరిలోకి అడుగుపెట్టి ఆ ఊరి జనాలైన వందమందిని నరికి చంపాడు. చివరకు తన ప్రాణ స్నేహి తుడైన వసంత్‌ని కూడా అతి దారుణంగా పొడిచి చంపాడు. అసలు లెనిన్ జైలుకి ఎందుకెళ్లాడు? రక్తం రుచే తెలియని ఆ నేలపై రక్తపాతం ఎందుకు సృష్టించాడు? ప్రాణ స్నేహితుడైన వసంత్ ప్రాణాన్ని ఎందుకు బలి తీసుకున్నాడు? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ.

పరువు, ప్రేమ, స్నేహం, నమ్మకద్రోహం నేపథ్యంలో సాగే కథ ఇది. కథకుడు, దర్శకుడు మురళీకిశోర్ అబ్బూరి ఈ కథను నడిపించిన తీరు బావుంది. ఇదొక విభిన్నమైన స్క్రీన్‌ప్లే. ప్రథమార్థం ఇదేదో పరువు కోసం ప్రాణాలు తీసే వ్యక్తుల చుట్టూ తిరిగే కథగానే అంతా భావిస్తారు. కానీ సెకండాఫ్‌లో ఈర్ష్య, ద్వేషం, నమ్మకద్రోహం కోణాలు కథలో బహిర్గత మవుతాయి. ఈర్ష్య, ద్వేషం అనేవి పవిత్రమైన స్నేహాన్ని సైతం నిర్వీర్యం చేస్తాయని ఈ కథ ద్వారా మురళీకిశోర్ అబ్బూరి తెలిపారు. అనాథగా ఆ ఊరు వచ్చిన లెనిన్ 'నా' అనుకున్న వారందర్నీ సంపాదించుకున్నానని భ్రమ పడ తాడు. తాను ఎప్పటికీ అనాథనేనని తెలుసుకుకోవడంతో కథ ముగుస్తుంది. స్నేహానికీ, ప్రేమకీ లొంగిపోయే లెనిన్ నమ్మకద్రోహానికి బలైపోయాడు. అదే ఈ సినిమా కథ. చాలా సీరియస్ స్టబ్జెక్ట్ ఇది. క్షణక్షణానికి మారుతున్న వ్యక్తులు మనస్తత్వాలను ఈ సినిమాలో చూడొచ్చు. మంచి వాళ్లుగా కనిపిస్తున్న మేకవన్నె పులుల మధ్య జీవితాన్ని సాగించి, సర్వం కోల్పోయిన లెనిన్‌ని ఈ సినిమాలో చూడొచ్చు. ప్రథమార్థం చివరి ఇరవై నిమిషాల్లో సినిమాలోని అసలు కథ మొదలైంది. కథలోకి వెళ్లడం ఆలస్యం కావడం వల్ల కథనం నిదానించినట్టు అనిపిస్తుంది. ద్వితీయార్ధం ఆద్యంతం ఊహించని మలుపులతో ఆసక్తికరంగా సినిమా సాగింది. మొత్తంగా దర్శకుడు మురళీకిశోర్ వైవిధ్యమైన కథనంతో ఈ కథను నడిపించి సినిమాను నిలబెట్టారు. ఇక 'లెనిన్'గా కొత్త అఖిల్‌ని ఈ సినిమాలో చూస్తారు. ఇప్పటివరకూ ఆయన చేసిన సినిమాలన్నీ ఒకెత్తూ, 'లెనిన్' ఒకెత్తు. అమాయకత్వం, మంచి తనం, మూర్ఖత్వం కలగలిసిన ఈ పాత్రలో అఖిల్ జీవించాడనే చెప్పాలి. అతనిలోని పరిపూర్ణమైన నటుడ్ని 'లెనిన్'లో చూడొచ్చు. ముఖ్యంగా ద్వితీయార్ధంలో అఖిల్ అద్భుతంగా నటించాడు. అతని కెరీర్‌లో బెస్ట్ పెర్ఫార్మెన్స్‌గా 'లెనిన్'ని చెప్పొచ్చు. ఇక భాగ్యశ్రీ బోర్సే తనదైన అందచందాలతోపాటు చక్కటి అభినయంతో కూడా ఆకట్టుకున్నది. ఈ సినిమాలో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన వసంత్‌గా నటించిన ప్రమోద్ పంజు గురించి. తనది ఇందులో మేకవన్నె పులి లాంటిపాత్ర. మంచివాడిగా కనిపిస్తూ ఉన్నట్టుండి దుర్మార్గుడిగా ఎస్టాబ్లిష్ అయ్యే పాత్ర అది. ఆ పాత్రలో తన నిజంగా అదరహో అనిపించాడు. ఈ సినిమాతో అతనికి మంచి పేరు రావడం ఖాయం. ఇక శివాజీ, ఈశ్వరీరావు, రాంకీ.. ఇలా అంతా పరిధిమేర పాత్రలకు న్యాయంచేశారు.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737